ప్రభాతనవ

సింగిడి

SINGIDI
తెలుగు దినపత్రిక

ప్రతి రంగూ ఓ నిజం

site.singidinews.com

శుక్రవారం 13 నవంబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 147 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

రసాయనాల వినియోగంతో భూమాతను

నాశనం చేయొద్దు!

ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మళ్లాలి

ఎరువుల సబ్సిడీ కోసం 12 ఏళ్లలో రూ.16 లక్షల కోట్లు ఖర్చు చేశాం

కిసాన్ తక్ అగ్రికల్చర్ కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ పిలుపు



2



యూపీలో కొత్త రాజకీయ కూటమి

2

సీఎం అభ్యర్థిగా చంద్రశేఖర్ ఆజాద్!

ఒవైసీ, చంద్రశేఖర్ ఆజాద్‌తో 'సామాజిక పరివర్తన మోర్చా' ఏర్పాటు



ప్రజల సొమ్ముతో

పార్టీ కార్యక్రమం

భారత్ సమ్మిట్ కాదు భారత్ వ్యతిరేక సమ్మిట్

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

భారత్ సమ్మిట్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. గురువారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ 'ప్రభుత్వసొమ్ముతో పార్టీ కార్యక్రమం ఎలా నిర్వహిస్తారు. దేశంపై విషం చిమ్మే శక్తుల కోసం సదస్సు. భారత్ సమ్మిట్ కాదు భారత వ్యతిరేక సమ్మిట్. దేశ అభివృద్ధి, రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేసే కుట్ర. మోదీపై తప్పుడు ఆరోపణలకు భారత్ సమ్మిట్ వేదికగా మారింది. భారత్ వ్యతిరేక శక్తుల కోసమే రాహుల్ పనిచేస్తున్నారు. రాహుల్ విజన్ ఏంటో చెప్పాలి. రేవంత్ అసమర్థత, విజన్ లేని రాహుల్ డైరెక్షన్' అని మండిపడ్డారు.

-న్యూఢిల్లీ, నవంబర్ 12 (సింగిడి)



భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీ

హైదరాబాద్ నూతన సీపీగా మహేష్ భగవత్ నియామకం

ఫైర్ సర్వీసెస్ డీజీగా వీసీ సజ్జనార్ బదిలీ

లా అండ్ ఆర్డర్ అదనపు డీజీపీగా అకున్ సబర్వాల్

పోలీస్ శాఖలో సమూల మార్పులు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు

తెలంగాణ పోలీస్ శాఖలో భారీ స్థాయిలో ఐపీఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా 21 మంది సీనియర్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. లా అండ్ ఆర్డర్, ఏసీబీ, సీఐడీ, మహిళా భద్రత, ట్రాఫిక్ విభాగాల్లో సమూల మార్పులు చేస్తూ పోస్టింగ్‌లు కేటాయించారు. ఈ బదిలీల్లో హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు కొత్త సారథి వచ్చారు.

హైదరాబాద్, నవంబర్ 12 (సింగిడి)

జూన్ 2 నాటికి పూర్తి స్థాయిలో

టిమ్స్ సేవలు!

ప్రభుత్వ ఆసుపత్రులపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి

మూడు టిమ్స్‌లకు ఉమ్మడి నియామక విధానం.. బదిలీలకూ ఒకే పరిధి

డిసెంబర్‌లోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలి



రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పన, వైద్యుల నియామకాలు, సిబ్బంది నిర్వహణ, కొత్త ఆసుపత్రుల నిర్మాణంపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పలు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు.

-హైదరాబాద్, నవంబర్ 12 (సింగిడి)

2



హైదరాబాద్ వాసులకు అందుబాటులోకి పీఆర్‌టీఎస్

ఏడాదిలోగా పీఆర్‌టీఎస్ లైన్ పూర్తి చేయాలి: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 12 (సింగిడి)

సరికొత్త రవాణా వ్యవస్థ పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టం (పీఆర్‌టీఎస్) హైదరాబాద్ వాసులకు అందుబాటులోకి రానుంది. దీనిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి.. పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎల్బీ స్టేడియం నుంచి రాణిగంజ్ బస్టాండ్ వరకు పీఆర్‌టీఎస్ లైన్ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. అసెంబ్లీ మెట్రో నుంచి బేగంపేటను కలుపుతూ మరోలైన్ వేయాలన్నారు. "నెక్లెస్ రోడ్డులో మల్టీ లెవల్ పార్కింగ్‌తో పాటు, పీఆర్‌టీఎస్ డిపో ఏర్పాటు చేయాలి. కేపీహెచ్‌బీ మెట్రో నుంచి బయో డైవర్సిటీ మెట్రో వరకు పీఆర్‌టీఎస్ లైన్ వేయాలి. గచ్చిబౌలి ఐకియా సమీపంలో మల్టీలెవల్ పార్కింగ్, పీఆర్‌టీఎస్ డిపో ఏర్పాటు చేయాలి. డిసెంబర్ నాటికి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి.. ఏడాదిలోగా నిర్మాణం పూర్తయ్యేలా చూడాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు.



2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలి!

వికసిత్ భారత్ లక్ష్య సాధనకు మీడియా భాగస్వామ్యం కావాలి

దేశ విజయాలు, ప్రతిభావంతుల స్ఫూర్తిదాయక కథనాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

దీపావళి మిలన్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు

స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో మీడియా కీలక భాగస్వామిగా నిలవాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన దీపావళి మిలన్ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా తదితరులు హాజరయ్యారు.

-న్యూఢిల్లీ, నవంబర్ 12 (సింగిడి)

2

22-ఎ భూ సమస్యలకు యుద్ధప్రాతిపదికన పరిష్కారం!

పెండింగ్‌లో ఒక్క దరఖాస్తు కూడా ఉండకూడదు

కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాలు

ప్రతి వారం జిల్లా స్థాయిలో సమీక్ష.. యూఎల్‌సీ సమస్యలపై వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ

2

22-ఎ నిషేధిత భూముల జాబితాలో ఉన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. ఈ మేరకు సచివాలయంలో హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నిషేధిత భూముల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. 22-ఎ నిషేధిత భూములకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆయన సచివాలయంలో హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లతో సమావేశమయ్యారు.



హైదరాబాద్, నవంబర్ 12 (సింగిడి)

దీపావళి నాటికి ఇందిరమ్మ టవర్లు పూర్తి

క్యూర్ పరిధిలోని 23 నియోజక వర్గాల్లో భారీ ప్రాజెక్టు

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేస్తాం: మంత్రి పొంగులేటి



హైదరాబాద్: పేదల సొంతింటి కలను సాకారం చేసి, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మైలార్‌దేవ్‌పల్లిలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో కలిసి ఇందిరమ్మ టవర్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల లక్కీ డ్రా, ఇళ్ల కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

హైదరాబాద్, నవంబర్ 12 (సింగిడి)

2

నాంపల్లి కోర్టుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. 2021లో నాగార్జున సాగర్ ఉప ఎన్నికల ప్రచార సమయంలో కరోనా నిబంధనలు ఉల్లంఘించారనే ఆరోపణలతో ఆయనపై నల్గొండ జిల్లా పెద్దవూర మండలం చలకుర్తిలో కేసు నమోదైంది. సీఆర్‌పీసీ సెక్షన్ 313 కింద నిందితుల వాంగ్మూలం నమోదు ప్రక్రియ కోసం ఆయన స్వయంగా కోర్టుకు వచ్చి విచారణకు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. 2021 ఏప్రిల్ 11న నాగార్జున సాగర్ ఉప ఎన్నికల ప్రచారంలో అప్పుడు పీసీసీ చీఫ్ హోదాలో ప్రచారంలో పాల్గొన్నారు.

హైదరాబాద్ (సింగిడి)

2



విశాఖలో ఘనంగా ప్రారంభమైన

31వ సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్

ఎంఎస్ఎంఈ పెవిలియన్లను ప్రారంభించిన పీయూష్ గోయల్, చంద్రబాబు, పవన్

తిరుపతి, విశాఖ, అమరావతి ఎకనమిక్ రీజియన్ల ప్రగతిపై అధికారుల ప్రజెంటేషన్

విశాఖపట్నం వేదికగా 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సులో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ పెవిలియన్, ఎంఎస్ఎంఈ పెవిలియన్‌లను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ సంయుక్తంగా ప్రారంభించారు.

వరంగల్, నవంబర్ 12 (సింగిడి)

2

పెట్టుబడుల రక్షణకు...

ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ యాక్ట్

రాజకీయ వైరుధ్యాలతో పెట్టుబడిదారులు నష్ట పోకుండా నూతన చట్టాలు

నిరుద్యోగుల పక్షాన పోరు

యువత ఆశయాల సాధనకు కృషి.. ఒక్క అవకాశం ఇవ్వండి

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నలమాస శ్రీకాంత్ గౌడ్

వరంగల్, నవంబర్ 12 (సింగిడి)

నిరుద్యోగ యువత ఆశయాల సాధనకు, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతానని తెలంగాణ రక్షణ సేన వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నలమాస శ్రీకాంత్ గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా పనిచేసిన తనకు నిరుద్యోగులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి అవగాహన ఉందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, బహుజన వర్గాల అభ్యున్నతి కోసం తనకు ఒక్క అవకాశం కల్పించాలని పట్టభద్రులను కోరారు.కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించి పీహెచ్‌డీ సాధించిన తాను పేదరికం నుంచి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటూ ఈ స్థాయికి వచ్చానని, సామాన్యులు, విద్యార్థులు, నిరుద్యోగుల కష్టాలు తనకు తెలుసని తెలిపారు. గతంలో హామీలతో గెలిచి పాలకపక్షాలకు అనుకూలంగా మారిన ప్రజాప్రతినిధులకు భిన్నంగా, తాను ప్రజల పక్షాన నిలబడి పోరాడతానని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన ఎన్నికల ఇన్‌చార్జి ఇస్మాయిల్ మాట్లాడుతూ.. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బహుజన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ, మహబూబాబాద్ ప్రాంతానికి చెందిన బీసీ బిడ్డ శ్రీకాంత్ గౌడ్‌కు ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించారని తెలిపారు. పట్టభద్రులు ఆయనకు మద్దతుగా నిలిచి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో ఉద్యమకారులను విస్మరించి, ఆర్థిక, అంగబలం ఉన్నవారికే రాజకీయ ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలులో విఫలమైందని, కేంద్రంలోని బీజేపీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీని నిలబెట్టుకోలేదని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణతో ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత కష్టాలు తనకు తెలుసని, వారి సమస్యల పరిష్కారానికి అండగా ఉంటానని శ్రీకాంత్ గౌడ్ భరోసా ఇచ్చారు. కవిత ఆశీర్వాదంతో లభించిన ఈ అవకాశాన్ని ప్రజాసేవకు అంకితం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి వీర బిక్షపతి, జిల్లా అధ్యక్షుడు మాడిపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి మాడుల రాజిరెడ్డి, నాయకులు శ్రీశైలం, సుమన్, సుతేజ్ రవి, రాధాకృష్ణ, రమాదేవి, రవికుమార్, సోల్తి కిషోర్, నిశాంత్ రావు, చిలుక ప్రవీణ్, విద్యార్థి నాయకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.





ఏపీపీఎస్సీ గ్రూప్-2 నోటిఫికేషన్

720 పోస్టులతో విడుదల

డిసెంబర్ 11 వరకు దరఖాస్తు గడువు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2026 గ్రూప్-2 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీని ద్వారా 720 ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ మొదలైంది. డిసెంబర్ 11తో ముగుస్తుంది. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది.

అమరావతి, నవంబర్ 12 (సింగిడి)

2

పెట్టుబడుల రక్షణకు ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ యాక్ట్

విశాఖపట్నం, నవంబర్ 12 (సింగిడి)

అట్టహాసంగా ప్రారంభమైన విశాఖ సీఐఐ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రితో కలిసి డ్రమ్స్ వాయించి తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. సాగర తీరాన గురువారం ప్రారంభమైన సదస్సులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఇవాళ ఒక్కరోజే వివిధ దేశాల ప్రతినిధులు పారిశ్రామిక దిగ్గజాలతో 88 ఒప్పందాలు కుదుర్చుకున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగా ఐదు లక్షల 84 వేల 355 కోట్ల పెట్టుబడులు రానున్నాయని ఆయన పేర్కొన్నారు. దీనితో లక్షా,7 వేల 693 మందికి ఉపాధి లభించే అవకాశం ఉందని సంతోషం వ్యక్తపరిచారు. ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రాన్ని నమ్మి ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు పెడుతున్న యజమానుల పెట్టుబడుల భద్రత కోసం,రాజకీయ వైరుధ్యాలతో పెట్టుబడిదారులు నష్ట పోకుండా నూతన చట్టాలను తీసుకురానున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. దేశంలో లేదా రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారినప్పుడు లేదా కక్షసాధింపు రాజకీ యాల కారణంగా పెట్టుబడిదారులు ఎన్నో ఇబ్బందు లను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక 'ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ యాక్ట్' తీసుకువస్తాం. ఆ బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపుతాం. కేంద్రం కూడా దీనిని దేశవ్యాప్తంగా ఒక చట్టంగా తీసుకొస్తే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న గ్లోబల్ ఇన్వెస్టర్లంతా భారత్‌కు క్యూ కడతారు అని చంద్రబాబు ఆశాభావం వ్యక్తపరిచారు.
అదేవిధంగా 18 వేల కోట్లతో సత్యసాయి జిల్లాలో



కియా రెండవ ప్లాంట్ ఏర్పాటుకు ఒప్పందం కుదిరిం దని, 465 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేయనున్న ప్లాంట్ లో 12 వేల మందికి ఉపాధి అవకాశం లభిం చనున్నట్లు తెలిపారు. కొత్త యూనిట్లో ఏటా రెండు లక్షల వాహనాలు తయారీ కానున్నాయని, ఈ ప్లాంట్ ను 20 29 జూలై నెలలోగా పూర్తి చేయాలని కియా యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా టెక్ పార్క్ ఏర్పాటు చేస్తాం. ఉచితంగా భూమితో పాటు అవసర మైన సబ్సిడీలు, ప్రోత్సాహకాలు కూడా అందిస్తామని వివరించారు. 2029 సంవత్సరంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు తాము సాధించిన ప్రోగ్రెస్ రిపోర్టుతో ఎన్నికలకు వెళ్తామని, ఇప్పటివరకు కుదు ర్చుకున్న ఒప్పందాలు ఆలోగా కార్యరూపం దాల్చిన ట్లయితే సమగ్రమైన ప్రోగ్రెస్ రిపోర్టుతో ప్రజలకు ప్రజల ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఎందుకోసం యజమానులు సైతం పెట్టుబడి దారుల సైతం తమ కార్యకలాపాలను వేగవంతం చేయాలని ఎందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన విజ్ఞప్తి చేశారు. విశాఖలో గూగుల్ ఏర్పాటు చేస్తున్న డేటా సెంటర్ పూర్తిగా ఎయిర్ కూల్డ్ ప్రాజెక్ట్. దీనికి పునరుత్పాదక ఇంధనాన్ని ఉపయోగిస్తున్నాం. థర్మల్ పవర్ ప్లాంట్‌తో పోలిస్తే డేటా సెంటర్లు చాలా తక్కువ నీటిని వినియోగిస్తాయి. సోషల్ మీడియా వాడే యువత ఈ వాస్తవాలను గ్రహించాలని కోరారు.ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్తులో క్లీన్ ఎనర్జీ రంగంలో సౌదీ అరేబియాలా మార్చాలన్నదే మా లక్ష్యం. గాలి శక్తి, సౌర శక్తి, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఇంధనాన్ని ఉత్పత్తి చేయడమే కాకుండా, వాటిని గ్రీన్ మాలిక్యూల్స్‌గా మార్చి దేశ అవసరాలను తీర్చడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి చేయొచ్చు. ఇంధన భద్రత కోసం ఇతర దేశాలపై ఆధా రపడకుండా స్వయంసమృద్ధి సాధించడం అత్యంత ముఖ్యం. ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయంస మృద్ధి సాధించడం అత్యంత ముఖ్యం అని చంద్రబాబు పేర్కొన్నారు. గతంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సూచన మేరకు పారిశ్రామిక రాయితీలకు సంబంధించి ఎస్క్రో ఖాతాను తెరుస్తున్నాం. భారతదే శంలోనే ఎస్క్రో అకౌంట్ తెచ్చిన మొదటి రాష్ట్రం ఏపీ. ఇకపై ఏ పరిశ్రమ ఇన్‌సెంటివ్‌ల కోసం ఎవ్వరినీ అడ గాల్సిన పనిలేదు. రాయితీలు, చెల్లింపులు నిర్దిష్ట తేదీన నేరుగా వారి ఖాతాలో జమ అవుతాయని ప్రకటిం చారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ "ఆర్ఆర్ఆర్" సినిమాలో రామ్, భీమ్ పాత్రల స్వభావాలు వేరైనప్పటికీ ఒకే లక్ష్యంతో ఎలా పనిచే శారో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు అలానే పనిచే స్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ వాణిజ్య ఒప్పందాల ద్వారా ప్రపంచ మార్కెట్లను తెరుస్తుంటే, సన్‌రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్ ఆ అవకాశాలను అందిపుచ్చుకుని ఫ్యాక్టరీలు, డేటా సెంటర్లు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగాలు కల్పిస్తోంది అని అభినందించారు.

నారా లోకేష్ రాక్ మినిస్టర్ : ఉపాసన

నారా లోకేష్ 'రాక్‌స్టార్ మినిస్టర్'. రాష్ట్రం, దేశం కోసం ఆయన చేస్తున్న సేవలు చాలా గొప్పవి అనే ఉపాసన ప్రశంసించారు. యువతకు నిజమైన ప్రతినిధి, ఆయన డైనమిజం రాష్ట్రమంతా కనిపిస్తోంది. కేవలం 16 నెలల్లోనే రాష్ట్రానికి 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు తీసుకురావడం అద్భుతం అని ఆమె అభి వర్ణించారు.

జూన్ 2 నాటికి పూర్తి స్థాయిలో
టిమ్స్ సేవలు!



రాష్ట్రంలోని మూడు టిమ్స్ కు ఒకే రిక్రూట్‌మెంట్ చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉద్యోగుల బదిలీలు ఈ మూడు టిమ్స్ మధ్య జరిగేలా ఉండాలని సూచించారు. గురువారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో వైద్య ఆరోగ్య శాఖపై సీఎం రేవంత రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హౌస్ కీపింగ్ పూర్తిగా అవుట్ సోర్సింగ్‌కు ఇవ్వాలని స్పష్టం చేశారు. డాక్టర్స్ పూర్తిగా వైద్యంపైనే దృష్టి సారించేలా చూడాలని పేర్కొన్నారు. హాస్పిటల్ నిర్వహణ అత్యంత కీలకమని గుర్తు చేశారు. నిమ్స్‌లో బెడ్స్ ఖాళీ లేకుంటే.. రోగులను సనత్ నగర్ టిమ్స్‌కు తరలించాలని ఆదేశించారు. ఈ క్రమంలో నిమ్స్, టిమ్స్ మధ్య సమన్వయం ఉండాలని స్పష్టం చేశారు. సనత్ నగర్ టిమ్స్‌లో డాక్టర్స్ నియామకం పూర్తయ్యే వరకు బయట నుంచి డాక్టర్స్‌ను నియమించుకోవాలని సూచించారు. టిమ్స్, ప్రభుత్వ వైద్య కళాశాలలకి అదనంగా కావాల్సిన నిధులని మంజూరు చేయడా నికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. జూన్ 2వ తేదీన నాటికి అన్ని టిమ్స్ అందుబాటులోకి రావాల్సిందేని అధికారులకు ఆదేశించారు. డిసెంబర్ నాటికి ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణం పూర్తి కావాలని పేర్కొన్నారు. వైద్యులు, సిబ్బంది హాజరు విషయంలో సాంకేతికతను వినియోగించాల్సి ఉందని అధికారులకు సూచించా రు. ఈ సమీక్షా సమావేశానికి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, వైద్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్. చోంగ్తు, సీఎంవో కార్యదర్శి మాణిక్ రాజ్ తదిత రులు హాజరయ్యారు.

విశాఖలో ఘనంగా ప్రారంభమైన
31వ సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్

అనంతరం ప్రాంగణంలోని వివిధ స్టాళ్లను నేతలు ఆసక్తిగా పరిశీలించారు. సదస్సు వేదిక వద్ద ప్రముఖులకు ధింసా, తప్పెటగుళ్లు వంటి రాష్ట్ర సంప్రదాయ నృత్యాలతో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా చంద్రబాబు, పీయూష్ గోయల్, పవన్ కళ్యాణ్ స్వయంగా డోలు వాయించి కళాకారులను ఉత్సాహపరి చారు. అనంతరం పెవిలియన్‌లో తిరుపతి, విశాఖపట్నం, అమరావతి ఎకనమిక్ రీజియన్లతో పాటు సీఆర్‌డీఏ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికా రులు ఇచ్చిన డిజిటల్ ప్రజెంటేషన్‌ను కేంద్ర మంత్రికి వివరించారు. ఈ ప్రదర్శ నలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమరావతి టవర్ మోడల్ అందరినీ ఆక ట్టుకుంది. రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించే తోలుబొమ్మలాట, పెన్ కలంకారీ, గిరిజన కళాకృతుల స్టాళ్లను నేతలు సందర్శించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కళాకారుల ప్రతిభను కేంద్రమంత్రికి సీఎం వివరించారు. అనంతరం అరకు కాఫీ స్టాల్ వద్ద నేతలు కాఫీని రుచి చూశారు. సదస్సు ప్రాంగణంలో నేతలు కాసేపు బ్యాటరీ కారులో ప్రయాణించి పరిశ్రమల పురోగతిని సమీక్షించారు. నవంబర్ 12, 13 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

22-ఎ భూ సమస్యలకు యుద్ధప్రాతిపదికన పరిష్కారం!

కాగా.. నిషేధిత భూముల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. '22-ఎ నిషేధిత జాబితాలోని భూములకు సంబంధిం చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి. 22-ఎ దరఖాస్తులన్నీ యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి. ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో ఉండటానికి వీల్లేదు. పరిష్కారంలో జాప్యం చేస్తే సహించేది లేదు. ఈ మేరకు కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్లు ప్రత్యేక చొరవ చూపాలి. ప్రతి వారం 22-ఎ భూ సమస్యలపై జిల్లా స్థాయిలో సమీక్ష నిర్వహించాలి. పరిష్కారం కాని సమస్యలను ఉన్నతస్థాయి కమిటీకి పంపాలి. యూఎల్‌సీ సమస్యలపై వారం రోజుల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలి. జీవో 59, 76, 118 అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. దాంతోపాటు.. 22-ఎ జాబితాలో ఉన్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు చర్యలు చేపట్టండి. వాటికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్ వివరాలను క్షుణ్ణంగా పరి శీలించండి. అర్హులైన భూ యజమానులకు త్వరితగతిన న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలి. అయితే.. ప్రభుత్వ భూముల విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించండి' అని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

నాంపల్లి కోర్టుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

ఆ సమయంలో కరోనా ప్రోటోకాల్ ఉల్లంఘించారని కేసు నమోదు అయింది. పార్టీ నేతలతో కలిసి మాస్కులు లేకుండా ప్రచారం చేయటం పైనా అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేసు నమోదు చేసారు. అందులో భాగంగా సీఆర్పీసీ సెక్షన్ 313 కింద నోటీసు ఇచ్చారు. దీంతో.. స్వయంగా హాజరై తన స్టేట్ మెంట్ ఇచ్చారు. దీంతో.. రేవంత్ కోర్టుకు హాజరైన సమయంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. ఇక.. రేవంత్ అటు రాజకీయంగా.. ఇటు పాలనా పరంగా వేగం పెంచారు. కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు.



హైదరాబాద్‌లో మార్స్ జీసీసీ కేంద్రం ప్రారంభం
మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం
జెన్‌పాక్ట్ భాగస్వామ్యంతో సరికొత్త కేంద్రం ఏర్పాటు

హైదరాబాద్, నవంబర్ 12 (సింగిడి)

హైదరాబాద్ నగరం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు (జీసీసీ) ప్రధాన కేంద్రంగా ఎదుగుతున్న క్రమంలో మరో ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఇక్కడ తన కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ప్రఖ్యాత సంస్థ 'మార్స్' , ఐటీ సేవల సంస్థ 'జెన్‌పాక్ట్' భాగ స్వామ్యంతో ఏర్పాటు చేసిన సరికొత్త గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను గురువారం తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు అధికారికంగా ప్రారం భించారు. ఈ సరికొత్త కేంద్రం ప్రస్తుతం 60,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యకలాపాలు మొదలుపెట్టింది. ప్రారంభ దశలో భాగంగా 400 నుంచి 525 మంది జెన్‌పాక్ట్ ఉద్యోగులతో కార్యకలాపాలు సాగనున్నాయి. భవిష్యత్తులో ఈ కేంద్రాన్ని మరింత విస్తరించేందుకు సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. రాబోయే కాలంలో మరో 70,000 చదరపు అడుగుల స్థలాన్ని జోడించి, ఉద్యోగుల సంఖ్యను దాదాపు 1,000 మంది మార్స్ అసోసియేట్స్ స్థాయికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కేంద్రం ప్రధానంగా అత్యాధునిక సాంకేతిక సేవలపై దృష్టి సారించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), సాఫ్ట్‌వేర్ అండ్ క్లౌడ్ ఇంజనీరింగ్, ఆటోమేషన్, డేటా అండ్ అనలిటిక్స్ వంటి కీలక టెక్నాలజీ విభాగాల్లో హైదరాబాద్ కేంద్రం నుంచి గ్లోబల్ సేవలు అందను న్నాయి. అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక పరిష్కా రాలను అందించడంలో ఈ విభాగం కీలక పాత్ర పోషించనుంది.

యూపీలో కొత్త రాజకీయ కూటమి

లఖ్‌నవూ, నవంబర్ 12 (సింగిడి)

ఉత్తర్‌ప్రదేశ్ రాజకీయాల్లో కొత్త కూటమి తెరపైకి వచ్చింది. 2027 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బీజేపీకి వ్యతిరేకంగా ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీరామ్) అధ్యక్షుడు చంద్రశే ఖర్ ఆజాద్ చేతులు కలిపారు.
వీరిద్దరూ కలిసి 'సామాజిక పరివర్తన మోర్చా' పేరుతో కొత్త రాజకీయ కూటమిని ప్రకటించారు. ఈ కూటమి తరపున ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చంద్రశేఖర్ ఆజాద్ పేరును ఒవైసీ ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ మరోసారి అధికారంలోకి రాకుండా అడ్డుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. లఖ్‌నవూలో నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావే శంలో ఈ వివరాలు వెల్లడించారు. ఈ నెల 26న భారీ బహిరంగ సభ నిర్వ హించనున్నట్లు ప్రకటించి, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

'మూడో ఫ్రంట్ కాదు.. మొదటి కూటమి'

ఈ కూటమిని మూడో ఫ్రంట్‌గా అభివ ర్ణించడాన్ని చంద్రశేఖర్ ఆజాద్ తప్పు పట్టారు. అణగారిన, వెనుకబడిన, దోపిడీకి గురవుతున్న వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే బలమైన వేదికగా ఇది నిలుస్తుందని పేర్కొన్నారు. బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలనుకునే సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ వంటి ఇతర పార్టీలు కూడా తమకు మద్దతుగా ఎన్నికల్లో పోటీ చేయవ చ్చని ఆహ్వానించారు.
రాష్ట్రంలోని మొత్తం 403 అసెంబ్లీ స్థానాల్లో తమ కూటమి కలిసి పోటీ చేస్తుందని వెల్లడించారు. సీట్ల పంపకాల విషయంలో భాగస్వామ్య పార్టీల మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. గతంలో అధికా రంలో ఉన్న ప్రభుత్వాలు అట్టడుగు వర్గాల అభ్యున్నతికి తగిన చర్యలు తీసుకోలేకపోయాయని ఆరోపించారు. పీడితులు, అణగారినవారు, వెనుకబ డినవారు, దోపిడీకి గురవుతున్న వర్గాలు ఈ వేదికలో భాగస్వాములైతే సామాజిక పరివర్తన సాధ్యమవుతుం దని ఆజాద్ పేర్కొన్నారు. బాధితులు, నిస్సహాయులకు ఈ కూటమి అండగా నిలుస్తుందని చెప్పారు. అందుకే దీన్ని మూడో కూటమిగా కాకుండా మొదటి కూటమిగా చూడాలని వ్యాఖ్యానించారు.

భారీగా ఐపీఎస్
అధికారుల బదిలీ

ఇప్పటివరకు డీజీపీ (లా అండ్ ఆర్డర్)గా ఉన్న మహేశ్ మురళీధర్ భగవత్‌ను హైదరాబాద్ సీపీగా ప్రభుత్వం నియమించింది. ఇప్పటివరకు హైదరాబాద్ సీపీగా ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్‌ను తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ విభాగం డైరెక్టర్ జనరల్‌గా (డీజీ) బదిలీ చేశారు. ఆయనకు అదనంగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పీఎఫ్) డీజీ బాధ్యతలను కూడా అప్ప గించారు. అలాగే రాష్ట్ర శాంతిభద్రతల అదనపు డీజీపీగా అకున్ సబర్వాల్ నియమితులయ్యారు. ఆయనకు కోఆర్డినేషన్, టెక్నికల్ సర్వీసెస్ విభాగాల బాధ్యతలను కూడా ప్రభుత్వం కేటా యించింది.

బదిలీ అయిన 21 మంది ఐపీఎస్ అధికారులు - వారి కొత్త బాధ్యతలు:

1. మహేశ్ మురళీధర్ భగవత్ (1995 బ్యాచ్): హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్
2. వీసీ సజ్జనార్: డీజీ (తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ & సివిల్ డిఫెన్స్), ఎస్‌పీఎఫ్ డీజీగా అదనపు బాధ్యతలు
3. డా. సౌమ్య మిశ్రా (1994 బ్యాచ్): డీజీపీ (మహిళా భద్రత, షీ టీమ్స్, భరోసా), ఏడీజీపీ (ఆర్గనైజేషన్ & లీగల్)గా అదనపు బాధ్యతలు
4. స్వాతి లక్రా (1995 బ్యాచ్): జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్, హోంగార్డ్స్ డీజీపీగా అదనపు బాధ్యతలు
5. చారు సిన్హా (1996 బ్యాచ్): ఏసీబీ డైరెక్టర్ జనరల్, సీఐడీ డీజీపీగా అదనపు బాధ్యతలు
6. డా. అనిల్ కుమార్ (1996 బ్యాచ్): టీజీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
7. వై. నాగిరెడ్డి (1997 బ్యాచ్): పౌరసరఫరాల శాఖ కమిషనర్ & ఎక్స్-అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీ (+ లీగల్ మెట్రాలజీ)
8. విక్రమ్ సింగ్ మాన్ (1998 బ్యాచ్): గ్రేహౌండ్స్ & ఆక్టోపస్ డీజీపీ (ఆపరేషన్స్), పోలీస్ హౌసింగ్ విభాగం
9. ఎం. స్టీఫెన్ రవీంద్ర (1999 బ్యాచ్): టీజీ-టీఎంఏఆర్ఎస్ డైరెక్టర్
10. అకున్ సబర్వాల్ (2001 బ్యాచ్): అదనపు డీజీపీ (లా అండ్ ఆర్డర్), కోఆర్డినేషన్ & టెక్నికల్ సర్వీసెస్
11. సంజయ్ కుమార్ జైన్: అదనపు డీజీపీ (ట్రైనింగ్) - అదనపు బాధ్యతలు
12. ఎస్. చంద్రశేఖర్ రెడ్డి (2004 బ్యాచ్): డైరెక్టర్, అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)
13. కార్తికేయ (2006 బ్యాచ్): ఐజీ (మల్టీ జోన్-1), ఐసీసీసీ డైరెక్టర్
14. కె. రమేష్ నాయుడు (2006 బ్యాచ్): రైల్వేస్ ఐజీ
15. డి. జోయల్ డేవిస్ (2010 బ్యాచ్): టీజీ-టీఎంఏఆర్ఎస్ రోడ్ సేఫ్టీ & ట్రాఫిక్ జాయింట్ డైరెక్టర్, హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీగా అదనపు బాధ్యతలు
16. జి. చందన దీప్తి (2012 బ్యాచ్): జోన్-7 (జోగుళాంబ/గద్వాల) డీఐజీగా అదనపు
17. ఆర్. భాస్కరన్ (2012 బ్యాచ్): డీఐజీ (ఇంటెలిజెన్స్)
18. కె. నారాయణ నాయక్ (2009 బ్యాచ్): జోన్-2 (బాసర) డీఐజీగా అదనపు బాధ్యతలు
19. ఎల్.ఎస్. చౌహాన్ (2009 బ్యాచ్): డీఐజీ (కోఆర్డినేషన్), జోన్-6 డీఐజీగా అదనపు బాధ్యతలు
20. శ్రీబాలా దేవి: టీజీ-టీఎంఏఆర్ఎస్ డిప్యూటీ డైరెక్టర్ (అడ్మిన్)
21. వి. అరవింద బాబు: హైదరాబాద్ సిటీ డీసీపీ (ఎస్ఎం & ఐటీ)

ఏపీపీఎస్సీ గ్రూప్-2 నోటిఫికేషన్

అర్హతలు

జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ పోస్టులకు ఏదైనా డిగ్రీ, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ పోస్టులకు మ్యాథమెటిక్స్, ఎకనామిక్స్, కామర్స్ సబ్జెక్టులతో డిగ్రీ, లా డిపార్ట్‌మెంట్ పోస్టులకు లా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
అకౌంట్స్, జూనియర్ అకౌంట్స్ పోస్టులకు ఆఫీస్ ఆటోమేషన్, పీసీ మెయింటెనెన్స్ అండ్ ట్రబులషూటింగ్, వెబ్ డిజైనింగ్ సర్టిఫికెట్ ఉండాలి. లేదా బీసీఏ, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, బీకామ్ కంప్యూటర్స్, బీఈ/బీటెక్‌లో కంప్యూటర్ సైన్స్, ఐటీ చదివిన వారు కూడా అర్హులు.

వయసు

అభ్యర్థుల వయసు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు 18 నుంచి 30 ఏండ్లలోపు ఉండాలి. మిగతా పోస్టులకు 21 నుంచి 44 ఏండ్లలోపు ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూ ఎస్‌లకు 5, (కొన్ని పోస్టులకు ఎస్సీ, ఎస్టీలకు 10), దివ్యాంగులకు 10 ఏండ్ల వయోపరిమితిలో



సడలింపు ఉంది.

ఫీజు

ప్రాసెసింగ్ ఫీజు రూ. 250, ఎగ్జామినేషన్ ఫీజు రూ. 80 మొత్తం రూ. 330 ఉంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎక్స్ సర్వీస్‌మెన్, దివ్యాంగులు, తెల్ల రేషన్ కార్డుదారులు, నిరుద్యోగులకు రూ. 250 ఉంది.

ఎంపిక

స్క్రీనింగ్ టెస్ట్, మెయిన్ ఎగ్జామినేషన్, కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్, సర్టిఫికేషన్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక చేస్తారు.

జీతం

ఎంపికైనవారికి నెలకు మున్సిపల్ కమిషన్, డిప్యూటీ ఎంపీడీవో, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పోస్టులకు రూ. 45,830-1,30,580, డిప్యూటీ తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్, గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ ఆఫీసర్ పోస్టులకు రూ. 44,570-1,27,480, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు రూ. 40,970-1,24,380, సీనియర్ అకౌంటెంట్‌కు రూ. 34,580-1,07,210, జూనియర్ అకౌంటెంట్, జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్‌లకు రూ. 25,220-80,910 వరకు ఉంటుంది.

చివరితేదీ

ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియ డిసెంబర్ 11తో ముగుస్తుంది. దరఖాస్తు, ఇతర వివరాలకు వెబ్‌సైట్ psc.ap.gov.in సందర్శించండి.

రసాయనాల వినియోగంతో
భూమాతను నాశనం చేయొద్దు!

న్యూఢిల్లీ, నవంబర్ 12 (సింగిడి)

వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగుమం దుల వినియోగం విపరీతంగా పెరగడం వల్ల భూమి సారాన్ని కోల్పోతోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ భూమిని రసా యనాల బారి నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. రైతులు రసాయన రహిత సాగు విధానాల వైపు మళ్లాలని పిలుపు ని చ్చారు. గురువారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఇండియా టుడే గ్రూప్ నిర్వహించిన 'కిసాన్ తక్ భారత్ అగ్రికల్చర్ కాన్‌క్లేవ్'లో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. తాను ప్రోత్సహిస్తున్నది ఆర్గానిక్ ఫార్మింగ్ కాదని, నేచురల్ ఫార్మింగ్ అని స్పష్టం చేశారు. రసాయనాల వినియోగం వల్ల భూమాతకు తీవ్ర నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మనమంతా భూమాత బిడ్డలమని, మన కళ్ల ముందే మన తల్లిని మనమే నాశనం చేసుకుంటున్నామని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా వ్యవసాయ



భూములను రసాయనాల ప్రభావం నుంచి కాపాడు కోకపోతే భవిష్యత్ తరాలు తీవ్ర పరిణామాలు ఎదు ర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఎరువుల సబ్సిడీకి భారీ వ్యయం

అంతర్జాతీయ పరిణామాల కారణంగా ఎరువుల సరఫరా వ్యవస్థలో ఇబ్బందులు ఎదురైనా భారత రైతులపై ఆ భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని మోదీ తెలిపారు. గత 12 ఏళ్లలో రైతులకు తక్కువ ధరకు ఎరువులు అందిం చేందుకు ప్రభుత్వం రూ.16 లక్షల కోట్లను సబ్సిడీ రూపంలో ఖర్చు చేసిందని వెల్లడించారు.

సాంకేతికతతో ఎరువుల వినియోగానికి కళ్లెం

రైతులు తమ పొలంలోని నేల స్వభావాన్ని, దానికి అవసరమైన పోషకాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా తెలుసుకోవాలని ప్రధాని సూచించారు. అవసరానికి మించి ఎరువులు విని యోగించకుండా శాస్త్రీయ పద్ధతులను అనుసరించా లని కోరారు. ఎరువుల వాడకాన్ని తగ్గించడంతో పాటు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు. తద్వారా వ్యవసాయ ఉత్పాదకతతో పాటు రైతుల ఆదాయాన్ని కూడా మెరుగుపరుచుకోవచ్చని మోదీ పేర్కొన్నారు.

2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలి!

స్వతంత్రం వచ్చి వందేళ్లు పూర్తి అయ్యే సమయానికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. నగరంలోని బీజేపీ హెడ్ క్వార్టర్స్‌లో మీడియా ప్రతినిధులతో నరేంద్ర మోదీ దీపావళి మిలన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆరోగ్యశ



కామారెడ్డిలో మూడు టన్నుల పీడీఎస్ బియ్యం పట్టివేత

డీసీఎం వాహనంతో సహా వ్యక్తి అరెస్ట్
మహారాష్ట్రకు అక్రమ రవాణా చేస్తున్నట్లు గుర్తింపు

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 12 సింగిడి

కామారెడ్డి జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యం అక్రమ రవాణా మరోసారి వెలుగులోకి వచ్చింది. మాచారెడ్డి మండలం భవానీపేట్ నుంచి మహారాష్ట్రలోని ధర్మాబాద్‌కు సుమారు మూడు టన్నుల పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని కామారెడ్డి రూరల్ పోలీసులు అడ్డుకున్నారు.సమాచారం మేరకు, పోలీసుల సాంకేతిక నిఘా ఆధారంగా జాతీయ రహదారిపై వాహనాన్ని తనిఖీ చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. వాహనంలో ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు వార్తా కథనం పేర్కొంటోంది.పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై పోలీసుల నిఘా ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించడంపై అధికారులు మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా నిరంతర తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.గమనిక: అందుబాటులో ఉన్న స్క్రీన్‌షాట్ ఆధారంగా కథనం రూపొందించాను. పూర్తి వివరాలు, నిందితుడి పేరు, స్వాధీనం చేసుకున్న వాహనం వివరాలు అందితే మరింత సమగ్రంగా ప్రచురణకు సిద్ధం చేయవచ్చు.

జిల్లాలో 8,209 మందికి నూతనంగా పెన్షన్లు మంజూరు
ఈ నెల 19వ తేదీ నుంచి లబ్ధిదారుల ఖాతాల్లో పెన్షన్ నగదు జమ
విప్ ఆది శ్రీనివాస్
వేములవాడలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి మంజూరు పత్రాలు పంపిణీ

వేములవాడ, నవంబర్ -12సింగిడి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నదని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ నియోజకవర్గ స్థాయి చేయూత నూతన పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జయ జయహే తెలంగాణ గీతంతో ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి రోజూ సుమారు 18 గంటలు శ్రమిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19వ తేదీ నుంచి కొత్తగా మంజూరైన పెన్షన్ల నగదు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. జిల్లాలో కొత్తగా 8,209 పెన్షన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ఇప్పటికే జిల్లాలో 1,13,264 మందికి పెన్షన్లు అందుతున్నాయని, కొత్తగా మంజూరైన పెన్షన్లతో కలిపి మొత్తం 1,21,473 మందికి ప్రతి నెలా పెన్షన్లు అందనున్నాయని వివరించారు. ఇందుకోసం ప్రతి నెలా సుమారు రూ.25.97 కోట్ల నిధులను ప్రభుత్వం వెచ్చించనుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ లాంటి పథకాలను కొనసాగిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఒకవైపు సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అండగా నిలుస్తూ, మరోవైపు మౌలిక సదుపాయాల కల్పనతో రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు (తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా)గీత కార్మికులు, నేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ బాధితులు నుంచి ఇప్పటికే దరఖాస్తు దారులు స్వీకరించామని తెలిపారు. అర్హుల ఎంపిక కోసం అధికారులతో విచారణ చేయించామని పేర్కొన్నారు. ఆగస్టు 01 వ తేదీ నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించామని, ఆయా దరఖాస్తులను అధికారులు విచారణ చేయించామని తెలిపారు. ఈ నెల 18 వ తేదీ వరకు మంజూరు పత్రాలు అందిస్తామని పేర్కొన్నారు. 19వ తేదీన తర్వాత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమ అవుతాయని వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వారి పేరిట ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పించే పనులు చేయిస్తున్నామని పేర్కొన్నారు. మహిళా సంఘాల ద్వారా స్కూల్ విద్యార్థులకు యూనిఫాంలు కుట్టించే బాధ్యత అప్పగించామని తెలిపారు. వయోవృద్ధుల సంరక్షణ కోసం ప్రభుత్వ చట్టం చేసిందని, త్వరలో అమలు కానున్నదని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలుకల తిరుపతి, కచ్చకాయల ఎల్లయ్య, ఫ్యాక్స్ చైర్మన్లు వకులాభరణం శ్రీనివాస్, బొమ్మెన భాస్కర్, ఏగోలపు శ్రీనివాస్, గసికంటి ప్రభాకర్, పిల్లి కనకయ్య, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.





అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ 12 (సింగిడి)

జిల్లాలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టేందుకు పీసీపీఎన్‌డీటీ. చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ అధికారులకు సూచించారు.జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి పీసీపీ ఎన్‌డీటీ సలహా కమిటీ సమావేశం డీఎంహెచ్ఓ డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో పీసీపీఎన్‌డీటీ చట్టం అమలు తీరు, స్కానింగ్ కేంద్రాల నిర్వహణ, నిబంధనల పాటింపు తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కమిటీ ఒక నూతన స్కానింగ్ కేంద్రం రిజిస్ట్రేషన్‌కు ఆమోదం తెలిపింది. అలాగే పీసీపీఎన్‌డీటీ విభాగం పనుల నిర్వహణను మరింత సులభతరం చేసేందుకు కంప్యూటర్‌తో పాటు ప్రింటర్‌ను కొనుగోలు చేయాలని కమిటీ నిర్ణయించింది.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని, ఈ నేరానికి పాల్పడిన వారికి జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని ఆదేశించారు.స్కానింగ్ కేంద్రాల్లో తప్పనిసరిగా పీసీపీఎన్‌డీటీ చట్టానికి సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లు, ఫారాలు సక్రమంగా నిర్వహించాలి చట్టానికి సంబంధించిన యాక్ట్ బుక్ అందుబాటులో ఉంచాలి.పీసీపీఎన్‌డీటీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలి.స్కానింగ్ పరీక్షల ధరల వివరాలను ప్రదర్శించాలి సంబంధిత వైద్యుల పేర్లు, అర్హతల వివరాలను ఆసుపత్రి ప్రాంగణంలో స్పష్టంగా ప్రదర్శించాలి.నిబంధనలు ఉల్లంఘించే స్కానింగ్ కేంద్రాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మాతృ మరణాలపై సమీక్షఅనంతరం డీఎంహెచ్ఓ డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ అధ్యక్షతన మాతృ మరణాల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదైన ఒక మాతృ మరణ కేసును కమిటీ సమగ్రంగా సమీక్షించింది.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గర్భిణీలను గర్భధారణ ప్రారంభ దశలోనే గుర్తించి నమోదు చేయాలని, హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి ప్రత్యేక వైద్య పర్యవేక్షణలో ఉంచాలని సూచించారు. గర్భిణీలు వైద్యుల సూచనల మేరకు ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ ఐఎఫ్ఏ మాత్రలను క్రమం తప్పకుండా వినియోగించేలా అవగాహన కల్పించాలని తెలిపారు.గర్భిణీలకు సకాలంలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం, రక్తహీనత నివారణకు చర్యలు తీసుకోవడం, ప్రమాదకర గర్భధారణ లక్షణాలను ముందుగానే గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించడం ద్వారా మాతృ మరణాలను నివారించవచ్చని కమిటీ సూచించింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రోగ్రాం ఆఫీసర్ నాగేంద్రబాబు, డాక్టర్ ఎం సుగుణ గైనకాలజీ ప్రొఫెసర్ జి జి హెచ్ సిరిసిల్ల, డాక్టర్ సంగీతారెడ్డి సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ ఏరియా హాస్పిటల్ వేములవాడ, డాక్టర్ పరమేష్ పీడియాట్రిషన్, రజినీకాంత్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, డాక్టర్ సిహెచ్ సంతోష్ ఐఎంఏ సిరిసిల్ల ప్రతినిధులు,సిహెచ్ భాస్కర్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, వైద్యాధికారి చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా..ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

అధికారులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాలు

కామారెడ్డి, నవంబర్ 12: సింగిడి

జిల్లాలో ప్రజలకు నిరంతరాయంగా తాగునీటి సరఫరా అందించడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వి.బి.జి. రామ్ జి పథకం పనుల పురోగతి, తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి సమస్యలు తలెత్తే గ్రామాలను ముందుగానే గుర్తించి, అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలిప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, అర్హులైన లబ్ధిదారులు త్వరితగతిన తమ ఇళ్లను పూర్తి చేసుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నిర్మాణాల దశలవారీ పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనులు లక్ష్యాలకు అనుగుణంగా చేపట్టాలి. వి.బి.జి. రామ్ జి పథకం కింద చేపడుతున్న పనులను నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. కూలీలకు ఉపాధి కల్పించేలా పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు అర్హులైన ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా కృషి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ విజయపాల్ రెడ్డి, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారి మురళి, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



నేరాల నియంత్రణలో నిర్లక్ష్యం వద్దు

తక్షణమే స్పందించండి...
రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులపై నిరంతర నిఘా ఉంచాలి...రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 12 (సింగిడి):



నేరాల నియంత్రణకు పోలీస్ అధికారులు తమ సమాచార వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోవాలని, తమ పరిధిలో జరిగే ప్రతి ముఖ్యమైన ఘటనపై తక్షణమే స్పందిస్తూ నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు. కమిషనరేట్ కార్యాలయంలో గురువారం మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల పోలీస్ అధికారులతో నేరాల నియంత్రణ, శాంతిభద్రతలు, పెండింగ్ కేసుల పరిష్కారం తదితర అంశాలపై ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా పోలీస్ స్టేషన్ల వారీగా కేసుల స్థితిగతులు దర్యాప్తు పురోగతి నిందితుల అరెస్టు చార్జిషీట్‌ల దాఖలు కోర్టు కేసుల వివరాలను ఎస్‌హెచ్ఓలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అధికారి ప్రజలకు అందుబాటులో ఉంటూ నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సమస్య పెద్దదిగా మారిన తర్వాత వివరణ ఇచ్చే పరిస్థితి రాకుండా ముందస్తు అంచనా సమన్వయంతో వెంటనే స్పందించాలని పేర్కొన్నారు. సమాచారం అందినా నిర్లక్ష్యం వహిస్తే అధికారుల పనితీరుపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. రాజకీయ ఇతర అనుబంధాలతో సంబంధం లేకుండా రౌడీషీటర్లు అసాంఘిక శక్తుల కదలికలను నిశితంగా పరిశీలించాలన్నారు. ప్రాపర్టీ నేరాలు దాడులు బెదిరింపులకు పాల్పడే వారిపై ప్రత్యేక పర్యవేక్షణ జాబితా నిర్వహించి ఆకస్మిక తనిఖీలు కౌన్సెలింగ్ చేపట్టాలని ఆదేశించారు.పర్యవేక్షణ అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా పగలు రాత్రి వేళల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవ పరిస్థితులను అంచనా వేయాలని కేవలం తిరగడమే కాకుండా సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు.

పెండింగ్ కేసుల పరిష్కారం

దర్యాప్తులో నాణ్యత పెంచి సాంకేతిక ఆధారాల సేకరణ చార్జిషీట్‌ల దాఖలులో జాప్యం లేకుండా పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని కోర్టులో నేరం రుజువయ్యేలా పటిష్టమైన ఆధారాలు సేకరించాలని తెలిపారు. చిన్నపాటి ఉల్లంఘనలను కూడా ఉపేక్షించకుండా ఈ-పెట్టీ కేసులు నమోదు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిరంతరం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు.

గంజాయి, అక్రమ రవాణాపై ఉక్కుపాదం

ఎన్‌డీపీఎస్ కేసుల్లో తక్కువ పరిమాణంలో మాదకద్రవ్యాలు దొరికినా వాటి వెనుక ఉన్న ప్రధాన సరఫరాదారులు అంతర్రాష్ట్ర నెట్‌వర్క్ మూలాలను ఛేదించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఇసుక రేషన్ బియ్యం పశువుల అక్రమ రవాణా పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, వివిధ డివిజన్ల ఏసీపీలు ఎం. రమేష్, జి. కృష్ణ, ఆర్. ప్రకాశ్, వెంకటేశ్వర్లు, కిరణ్ కుమార్, నాగేంద్ర గౌడ్, సి.హెచ్. శ్రీనివాస్, శ్రీనివాస్‌రావు, సైబర్ క్రైమ్ డీఎస్పీ రంగారెడ్డి, ఏఆర్ ఏసీపీ రమేష్‌తో పాటు పలువురు సీఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

కొత్తచెరువు నాళాలు సర్వే చేసి గుర్తించాలి

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ 12 (సింగిడి)

కొత్తచెరువు నాలాలు సర్వే చేసి గుర్తించాలి సిరిసిల్ల ఎమ్మార్వో కార్యాలయం ముట్టడించి ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చినటువంటి ఏఐఎఫ్ టి యున్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సోమిశెట్టి దశరథం మాట్లాడుతూ. సిరిసిల్ల పట్టణంలోని కొత్తచెరువు నాళాలు కబ్జా గురి అవుతున్నవని అనేక సంవత్సరాలుగా ఫిర్యాదు చేస్తున్న అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా కబ్జా చేసినారు అని కబ్జా చేసిన వారు ఎంతటి పెద్దవారు అయినా కఠిన చర్యలు తీసుకొని కొత్తచెరువు పూర్వపు సహజ నాళాలను గుర్తించి వెంటనే పూడికతీత పనులు చేపట్టాలని అలాగే శ్రీనగర్ కాలనీ నుంచి తీసిన తాత్కాలిక కచ్చా వరద కాలువను వెంటనే మూసివేయాలని పూర్వపు నాళాలు పునరుద్ధరించాలని శ్రీనగర్ కాలనీ వాసులు శాంతినగర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడినారు. అధికారుల రాజకీయ నాయకుల అనాలోచిత నిర్ణయాల వల్ల సర్వేనెంబర్ 39 నాలా నుంచి పోయే మత్తడి నీరు నేడు ఆ రోడ్డం మూసివేయడం వల్ల అస్తవ్యస్తంగా పారుతూ శాంతినగర్ ప్రజలను శ్రీనగర్ కాలనీ వాసులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్న అధికారులు గానీ రాజకీయపక్ష నాయకులు గానీ తమకు ఏమి పట్టనట్టుగా డబ్బు ఉన్న కబ్జాదారులకే కొమ్ముకాస్తూ పేద ప్రజలు కేవలం ఎన్నికల వచ్చినప్పుడు ప్రలోభాలతో ఓట్లు వేస్తారు మనకు ప్రజల కష్టసుఖాలతో పని ఏమిటి రాజకీయ పబ్బం ముఖ్యం అనే కుటిల నీతితో కేవలం అధికారమే పరమావధిగా అధికార ప్రతిపక్ష రాజకీయ పార్టీలు మెదులుతున్నవి నిన్నటి రోజు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాదులోని తూముకుంట చెరువును పునర్ధరించి చెరువులను చెరువు నాళాలను అలుముకుంటే అవి ప్రజల జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తాయని తెలిపినారు అదేవిధంగా అవే మాటలు రాష్ట్రంలోని ప్రతి పల్లెకు పట్టణాలకు వర్తిస్తాయని మాట అధికారులు గానీ రాజకీయపక్ష నాయకులు గానీ గుర్తించాలని శ్రీనగర్ కాలనీ 60 పిట్ల రోడ్డును పూర్తి చేసి చంద్రం పేట ఎక్స్ రోడ్డు నుంచి మొదటి బైపాస్ ను కలిపే రోడ్డును పూర్తి చేయాలని శ్రీనగర్ కాలనీ కాలువను రద్దు చేయాలని సర్వేనెంబర్ 70, 71 లలో విధించినటువంటి జీవో 22a ఎత్తివేయాలని పేద ప్రజల ఇండ్ల ప్లాట్లపై ఈ జీవో వలన ప్రభావం చూపుతోందని వెంటనే పేదలకు లబ్ధి చేకూరెలా జీవో ను రద్దుచేసి చంద్రంపేట ఎక్స్ రోడ్ ను సుందరీకరించి శ్రీనగర్ కాలనీవాసులకు శాంతినగర్ కాలనీవాసులకు రవాణా సౌకర్యం మెరుగుపరచాలని డిమాండ్ చేస్తూ ఉన్నాం . లేనిపక్షంలో ఇంకా ప్రజలందరి సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని చెప్పి హెచ్చరించినారు ఇంకా ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ టి యు న్యూ నాయకులు కామ్రేడ్ కొండ శ్యామ్, గుజ్జ దేవదాస్, అకేనా సత్తయ్య,రాచకొండ నారాయణ, పంతం సుజాత, కొనమే ని భారత, సునీత, గడ్డం రేణుక, కొమిరే రిబిక,తడిగొప్పుల వజ్రప్ప, గాజుల కళావతి సుమారు150 మంది బాధిత ప్రజలు పాల్గొన్నారు



సీఎం సభకు పకడ్బందీ ఏర్పాట్లు

అధికారులకు కలెక్టర్ హైమావతి ఆదేశం

సిద్దిపేట ప్రతినిధి, నవంబరు 12, (సింగిడి): ఈనెల 19న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్న భారీ బహిరంగ సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం సిద్దిపేటలోని నాగదేవత గుడి నుంచి సిరిసిల్లకు వెళ్లే బైపాస్ రహదారి సమీపంలో సుమారు 15 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న సభా ప్రాంగణాన్ని ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సభా వేదిక, వీఐపీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. వాహనాల పార్కింగ్, పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రత్యేక గ్యాలరీలు, బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సదానందం, తహసీల్దార్ కిరణ్, సిఐ మహేందర్ రెడ్డి, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రాల సేవలు వినియోగించుకోవాలి

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ 12: (సింగిడి)

జిల్లాలో తంగళ్ళపల్లి మండలంఅంగన్వాడీ కేంద్రాల సేవలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ అంగన్వాడీ కేంద్ర నిర్మాణ పనులు పూర్తికాగా, గురువారం జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై భవనాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. ప్రతి రోజూ తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా పంపాలని సూచించారు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఇప్పటి నుంచే సరైన పోషకాహారం అందించాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు నిత్యం పంపించడంతో పిల్లలకు పోషకాహారం అందుతుందని, ఆట, పాటలు బొమ్మల ద్వారా విద్య బుద్దులు చెపుతారని వివరించారు. అంగన్వాడి కేంద్రాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారని కొనియాడారు..సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. తీవ్రమైన పోషకాహార లోపం, మధ్యస్థ తీవ్ర పోషకాహార లోపం, తీవ్రమైన తక్కువ బరువు, మధ్యస్థ తక్కువ బరువు ఉన్న పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి.. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం అందిస్తారని వివరించారు. వారికి బాలామృతం ప్లస్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ప్రతి మంగళవారం పది నిమిషాలు కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్రాల సేవలు, వసతులు మెరుగు పరచడం, పోషకాహారం పంపిణీ, బాలల హక్కుల రక్షణ, వసతుల పెంపు తదితర అంశాలపై కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ రమేష్, సర్పంచ్ మోర నిర్మల తదితరులు పాల్గొన్నారు.



జూలపల్లి కి 108 అంబులెన్స్ ఇవ్వండి

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 12 (సింగిడి):



జూలపల్లి మండలానికి మండల ప్రజల అత్యవసర వైద్య సేవల కోసం 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతూ నాయకులు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు కు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే జూలపల్లి మండలాన్ని ఒక మారుమూల ప్రాంతంగా భావిస్తూ అభివృద్ధి విషయంలో చిన్నచూపు చూశారని వారు ఆరోపించారు. అయితే, ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే విజయరమణారావు కోట్లాది రూపాయల నిధులతో జూలపల్లిని ఒక మోడల్ సిటీ తరహాలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. మండల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు అందజేసిన 108

ఎడిటోరియల్

Editorial

సర్ప పూజకు ఉద్దిష్ట మైనది నాగుల చవితి

కార్తీక శుక్ల పక్ష చవితిని "నాగుల చవితి" అని పిలుస్తారు. ఇది సర్పపూజకు ఉద్దిష్టమైన దినం. కార్తీక శుద్ధ చవితి నాడు నాగవ్రతం చేయాలని చతుర్వర్గ చింతామణి చెపుతున్నది. శ్రీనాధుని శివరాత్రి మహాత్మ్యంలో ఇలా వర్ణింప బడినది. "చలి ప్రవేశించు నాగుల చవితి నాడు, మెరయు వేసవి రథసప్తమీ దివసమున, అచ్చ సీతు ప్రవేశించి బెచ్చు పెరిగి, మార్గశిర పౌష మాసాల మధ్యవేళ". పై గీతాన్ని బట్టి నాగుల చవితి కార్తీక మాసంలో వస్తుందని అర్థమవు తున్నది. నాగులు, గరుడులు, వానరులు, రాక్షసులు, అసురులు వీరంతా వేరువేరు జాతుల వారంటారు మానవ శాస్త్రజ్ఞులు. అస్సాం దక్షిణ భాగంలో ఉన్న నాగాయ్ కొండలలో ఇప్పటికీ నాగజాతి వారున్నారు. నాగులకు, ఆంధ్రులకు ప్రాచీన కాలమునుండి విశేష సంబంధముంది. భారతావనిలో అనేక ప్రదేశాలలో నాగజాతి వారున్నట్లు చరిత్ర చెపుతున్నది. కాశ్మీర రాజులు తాము కర్కోటక నాగ రాజు సంతతి వారమని చెప్పుకునే వారు. నాగపూరు రాజన్యులు తాము పుండరీక నాగరాజు సంతతికి చెందిన వారమని ప్రకటించు కునే వారు. ఆంధ్రులూ నాగజాతి వారనే వాదన కూడా లేకపోలేదు. బౌద్ధ ధర్మమంటే నాగులకు ఆనురక్తి ఉన్నట్లు, బుద్ధునికి పరమ భక్తులై నాగులు బౌద్ధాన్ని ఆదరించి, అవలంబించారని బౌద్ధ వాఙ్మ యంలో అనేక గాథలు తెలుపు తున్నాయి.

ఏలాపత్ర నాగుడు, ముచిలింద నాగుడు మొదలైన వారు బౌద్ధ గాథలలో ప్రసిద్ధులు. దిక్కులను పాలించే లోకపాలకులకు, నాగులకు సంబంధమున్నట్లు బౌద్ధుల విశ్వాసం. అమరావతి, నాగార్జున కొండతో పాటు అవిభక్త కరీంనగర్ జిల్లాలోని ప్రాచీనమైన ధూళికట్ట తదితర ప్రాంతాలలో బౌద్ధ శిల్పాలలో నాగరాజుల, నాగి మల చిత్రాలున్నాయి. ప్రాచీనాంధ్రులు నాగులను కటి ప్రదేశం నుండి పైభాగమంతా మనిషి రూపంలో, క్రింది భాగమంతా సర్ప రూపాలలో చెక్కారు. నాగరాజు చిత్రాలకు తలపైన ఐదు పడగలుంటాయి. నాగినికి ఒక్కటే పడగ. భారతావనిలో నాగపూజ ఆదినుండీ ఆచరణలో ఉంది. గౌతముడు తన గృహ్య సూత్రాలలో పేర్కొనగా యజ్ఞ మంత్రాలలో నాగుల స్తుతి పేర్కొనబడింది. నాగశిలలు, నాగ కల్లులూ, ప్రతిమలు ప్రతి చోట దర్శన మిస్తాయి. పుట్టిన బిడ్డలు చని పోతుంటే సంతానం నిలవడానికి నాగ ప్రతిష్ఠలు చేయడం ఆరాధిం చడం ఆచారంగా ఉంది. పాములు భూమి అంతర్భాగమందు నివసిస్తూ భూసారాన్ని కాపాడే ప్రాణులుగా సమస్త జీవకోటికి " నీటిని" ప్రసాదించే దేవతలుగా తలచేవారు. ఇవి పంటలను నాశనంచేసే క్రిమికీటకాదులను తింటూ, పరోక్షంగా "రైతు" కు పంటనష్టం కలగకుండా చేస్తాయి. అలా ప్రకృతి పరంగా అవి మనకు ఎంతో సహాయ పడుతూ ఉంటాయి. ఆదినుండీ ఆంధ్రులు, నాగారాధకులుగా ఉన్నారు. "నన్నేలు నాగన్న నాకులమునేలు, నాకన్న వారల, నాయింటి వారల, అప్తుల మిత్రుల, నందరను నేలు, పడగ దొక్కిన, పగ వాడనుకోకూ, నడుము దొక్కిన నావాడను కొనుమూ తోక తొక్కిన తొలగుచు పొమ్ము, ఇదిగో! నూక నిచ్చెదను మూకను నాకిమ్ము, పిల్లల మూకను నాకిమ్ము" అని నాగేశ్వరుని ప్రార్థించడం అనవాయితీగా ఉంది. ఐదు తలల పాములను వెండితో గాని, మట్టి తోనైనా చేసి పూజించడం ఆచారం. చెవిలో చీము పట్టినా, వినపడక పోయినా, చెవులను బంగారు, వెండితో చేయించి శివాలయాలకు సమర్పించడం పరిపాటిగా ఉంది. అనంత, వాసుకి, శేష, పద్మనాభ కంబల, కర్కోటక, అశ్వతర, ధృతరాష్ట్ర, శంఖపాల, కాళీయ, తక్షక, పింగళి అని 12రకాల సర్పాలను ఒక్కొక్క నెలలో పూజించడం ప్రాచీన సాంప్రదాయంగా ఉండేది. ప్రపంచంలో శాస్త్రవేత్తలకు తెలిసిన దాదాపు అన్ని రకాల పాములున్న దేశం భారత దేశమే. మానవుని మానసిక శక్తికి హిందూదేశంలో పాము చిహ్నంగా ఉంది. మానసిక శక్తికి వేదాంత పరిభాషలో కుండలినీ శక్తి అని పేరు. నిస్సంగుల తపస్సు అంతా ఈ కుండలినీ శక్తిని లేపుటకే. కుండలినీ శక్తిని గ్రీకు భాషలో "స్పీరిమా" అంటారు. స్పీరిమా అంటే సర్ప వలయం. కుండలినిని సర్పంటైన్ గా పిలుస్తారు. శరీరమనే పుట్టకు తొమ్మిది రంధ్రాలు ఉంటాయి. వాటినే నవరంధ్రాలు అంటారు. మానవ శరీరంలో నాడులతో నిండివున్న వెన్నెముకను 'వెన్నుబాము' అని అంటారు. మూలాధారం నుండి సహస్రారము వరకు వెన్నెముక మధ్యనుండి సర్పాకారముగ కుండలినీ శక్తి అనబడు సుషుమ్నా నాడిని లేవ జూపడమే నాగపూజ ప్రధాన ఉద్దేశమని విజ్ఞుల భావన. కుండలినీ శక్తి మూలాధార చక్రంలో "పాము" ఆకారమువలెనే వుంటుందని "యోగశాస్త్రం" చెబుతోంది. ఇది మానవ శరీరంలో నిదురిస్తున్నట్లు నటిస్తూ... కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే విషాల్ని గ్రక్కుతూ, మానవునిలో 'సత్వగుణ' సంపత్తిని హరించి వేస్తూ ఉంటుందని అందుకు నాగుల చవితి రోజున ప్రత్యక్షంగా విష సర్పపుట్టలను ఆరాధించి పుట్టలో పాలు పోస్తే మానవునిలో ఉన్న విషసర్పం కూడా శ్వేతత్వం పొంది, అందరి హృదయాలలో నివసించే 'శ్రీమహావిష్ణువు నకు తెల్లని ఆదిశేషువుగా మారి శేషపాన్పుగా మారాలని కోరికతో చేసే సత్కర్మనే నాగుపాము పుట్టలో పాలు పోయుటలోగల అంతర్యమని భావన.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

దయతో నిండిన హృదయం శాంతిమయ ప్రపంచానికి మార్గం



ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం నవంబర్ 13న "ప్రపంచ దయ దినోత్సవం"ను జరుపుకుంటారు. ఈ రోజు మానవజాతి మధ్య ప్రేమ, సానుభూతి, కరుణ, పరస్పర గౌరవం వంటి విలువలను గుర్తు చేస్తూ, మానవతా స్ఫూర్తిని మరలా నూరిపోసే పుణ్యదినం. వేగంగా మారుతున్న ప్రపంచంలో మనిషి స్వార్థం, అసహనం, హింస వంటి ప్రవృత్తులకు లోనవుతున్న నేపథ్యంలో, ఈ దయ దినోత్సవం మానవ మనస్సును పునరుద్ధరించే స్మరణ దినంగా నిలుస్తుంది.

దయ దినోత్సవ ఆవిర్భావానికి చరిత్రాత్మక నేపథ్యం ఉంది. 1997లో జపాన్ రాజధాని టోక్యోలో జరిగిన ప్రపంచ మానవతా సంస్థల సమావేశంలో "వరల్డ్ కైండ్నెస్ మూవ్‌మెంట్" అనే అంతర్జాతీయ సంఘం స్థాపించ బడింది. ఈ సంస్థలో అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, భారతదేశం, సింగపూర్, యుకె, ఫ్రాన్స్ వంటి 30కిపైగా దేశాల సామాజిక సంస్థలు సభ్యులయ్యాయి. 1998లో ఈ సంఘం ప్రతిపాదన మేరకు నవంబర్ 13ను "వరల్డ్ కైండ్నెస్ డే"గా జరుపు కోవాలని నిర్ణయించింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా ఈ దినాన్ని గుర్తుగా సేవా కార్యక్రమాలు, సాంఘిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

దయ అంటే కేవలం సహాయం చేయడం మాత్రమే కాదు. ఇతరుల బాధను మన హృదయంలో అనుభూతి చెందడం, త్యాగానికి సిద్ధపడటం, మాటలతో ధైర్యం చెప్పడం కూడా దయలో భాగమే. చిన్న చిన్న దయా చర్యలు పెద్ద సామాజిక మార్పులకు కారణమవుతాయి. ఉదాహరణకు రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి చేర్చడం, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం, వృద్ధాశ్రమాల్లో సేవ చేయడం, పాఠశాలలలో పేద పిల్లలకు పుస్తకాలు ఇవ్వడం --- ఇవన్నీ మనిషి మనసులో దయా విత్తనాలను నాటుతాయి.

ప్రపంచ వ్యాప్తంగా జరిపిన సర్వేలు చెబుతున్నాయి --- దయా చర్యలు ఎక్కువగా ఉన్న సమాజాల్లో నేరాల శాతం తక్కువగా ఉంటుందని. 2023లో "వరల్డ్ హ్యాపినెస్ ఇండెక్స్"లో ఫిన్లాండ్, డెన్మార్క్, ఐస్లాండ్ వంటి దేశాలు ముందంజలో ఉండటానికి కారణం అక్కడ ప్రజల మధ్య పరస్పర దయా భావం అధికంగా ఉండటమేనని నిపుణులు అభిప్రాయ పడ్డారు. మరోవైపు, యుద్ధాలు, ద్వేష రాజకీయాలు, సామాజిక అసమానతలు పెరుగుతున్న దేశాల్లో దయా సంస్కారం క్షీణిస్తున్నదని ఐక్యరాజ్య సమితి 2024లో విడుదల చేసిన "గ్లోబల్ హ్యూమానిటీ రిపోర్ట్"లో స్పష్టం చేసింది.

భారతీయ సంస్కృతిలో దయను అత్యున్నతమైన మానవ ధర్మంగా పరిగణించారు. వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు దయను మానవతకు మూల సూత్రంగా ప్రతిపాదించాయి. మహా భారతంలో "అహింసా పరమో ధర్మః" అని వాక్యం, దయను సర్వోన్నత ధర్మంగా స్థాపించింది. బౌద్ధ ధర్మం "కరుణ" అనే సిద్ధాంతాన్ని ఆచరణలోకి తెచ్చింది. గౌతమ బుద్ధుడు "సర్వభూతేషు కరుణా" అని బోధించిన మాటలు నేటికీ ప్రామాణ్యాన్ని కోల్పోలేదు. జైనమతం "అనుకంప" అనే భావనను ప్రతిపాదించి, ప్రాణికి హాని చేయరాదని బోధించింది. సాహిత్యకారులు, తత్త్వవేత్తలు కూడా దయను మానవ జీవితానికి మూల స్తంభమని ప్రతిపాదించారు. తులసీదాసు "దయా ధర్మ కా మూల హై" అని చెప్పగా, మన తెలుగు సాహిత్యంలో వేమన, పోతులూరి వీరబ్రహ్మం, త్యాగరాజు కీర్తనల్లోనూ దయా సూత్రాలు ప్రతిధ్వనించాయి.

భారత దేశంలో ప్రతి రాష్ట్రంలోనూ ఈ దినోత్సవం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. పాఠశాలల్లో విద్యార్థులలో సానుభూతి, సహానుభూతి విలువలను బోధించేందుకు ప్రత్యేక తరగతులు, చిత్ర ప్రదర్శనలు, సేవా శిబిరాలు జరుగు తున్నాయి. "రాండమ్ యాక్ట్ ఆఫ్ కైండ్నెస్" పేరుతో యువతలో యాదృచ్ఛిక దయా చర్యల ప్రాధాన్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఉదాహరణకు హైదరాబాద్ లోని కొన్ని విద్యా సంస్థలు ప్రతి సంవత్సరం ఈ రోజున నిరాశ్రయులకు ఆహారం అందించే కార్యక్రమాలు చేపడుతున్నాయి. కొన్నిచోట్ల రక్తదాన శిబిరాలు, వృక్షారోపణలు కూడా నిర్వహిస్తారు.

ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్‌లు విస్తృతంగా ప్రచారం పొందుతున్నాయి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది ఈ రోజు తమ దయా చర్యలను పంచుకుంటూ ప్రపంచ మానవతకు స్ఫూర్తి నింపుతున్నారు. అమెరికాలోని "ఖఅఅఎఅవంం ఖీశీబఅఎఖ్అశీఅ" 2024లో విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా 120 దేశాల్లో ఈ దినోత్సవం గుర్తింపుతో కనీసం 25 మిలియన్ల మంది సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఇటీవలి కాలంలో యుద్ధాలు, జాత్యహంకారం, సాంకేతిక ఒంటరితనం పెరుగుతున్న నేపథ్యంలో దయ అనే మానవతా విలువ అత్యంత అవసరమైంది. మనిషి రోబోట్‌లా మారుతున్న ఈ యుగంలో మనసులో దయ అనే శక్తి ఉన్నంతకాలం మానవత్వం నిలుస్తుంది. కుటుంబంలో పెద్దవారిని గౌరవించడం, పిల్లలకు ప్రేమతో పాఠం చెప్పడం, పశువులను కాపాడడం, ప్రకృతిని సంరక్షించడం --- ఇవన్నీ దయ యొక్క వివిధ రూపాలు.

ఈ దినోత్సవం మనకు గుర్తు చేసే ప్రధాన పాఠం --- మనలో దయ ఉంటేనే సమాజం శాంతియుతంగా ఉంటుంది. మనసులో ప్రేమ, చేతిలో దయ, చూపులో కరుణ ఉంటే ప్రపంచం స్వర్గంలా మారుతుంది. దయ కేవలం ఒక సద్గుణం కాదు, అది మానవజాతి ఉనికికి ఆధారం. ప్రతి మనిషి తన దైన జీవితంలో చిన్న దయా చర్యను ఆచరిస్తే సమాజం సుశీలంగా, సహనంతో, శాంతితో నిండిపోతుంది.

అందుకే నవంబర్ 13 కేవలం ఒక తేదీ కాదు --- అది మనిషి మనసును మానవత్వం వైపు మలిచే సంస్కార దినం. దయతో నిండిన మనసే నిజమైన భక్తి, సేవే నిజమైన పూజ. మనం ఇతరుల కోసం ఒక క్షణం ఆగితే, ఒక హృదయం సంతోషిస్తే, అదే ప్రపంచ దయ దినోత్సవానికి సార్థకత.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్టు,
కాలమిస్టు...9440595494

చిన్న చిన్న సత్కార్యాలతో గొప్ప ప్రభావం

మానవీయ గుణాల్లో దయ, కరుణ, క్షమాగుణం లాంటివి అతి ప్రధానమైనవి. దయ చూపడం ఓ సుగుణం అని అర్థం చేసుకోవాలి. దయను పంచడం ఓ అలవాటు కాలాలి. దయకలిగిన వారిలో దైవత్వం ఉట్టిపడు తుంది. దయాగుణం కలిగిన మానవ సమాజం ప్రశాంత వాతావరణంలో సుఖశాంతులతో వర్ధిల్లుతుంది. దయ పంచని వారు కఠినాత్ములుగా పరిగణించబడతారు. ఇలాంటి అతి ముఖ్యమైన మానవీయ దయాగుణం ప్రాధాన్యాన్ని ప్రపంచ మానవాళికి గుర్తు చేయడానికి, దాని శక్తిని అవగాహన పర్చడానికి 1998 నుంచి ప్రతి ఏట 13 నవంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా "ప్రపంచ దయ దినోత్సవం(వరల్డ్ కైండ్‌నెస్ డే)" నిర్వహించడం ఆనవాయి తీగా మారింది. మన దైనందిన జీవితాల్లో దయాగుణానికి పెద్ద పీట వేయబడింది. సున్నిత మనస్కుల్లో దయాగుణం ఒక శాశ్వత సుందర ఆభరణంగా నిలుస్తుందని ప్రజలకు తెలియపర్చడం, సహానుభూతిని అలవాటు చేసుకోవడం, అర్థవంతంగా జీవితాన్ని గడపడం, సమన్వయ భావనతో ఇరుగుపొరుగుకు చేయూతనివ్వడం లాంటివి దయామయులకు మాత్రమే సాధ్యమవుతాయి.

దయగల హృదయంతో పౌర సమాజ వెలుగులను చూద్దాం :

ప్రపంచ దయా దినోత్సవం –2026 ఇతివృత్తంగా "చిన్న చిన్న కార్యాలతో గొప్ప ప్రభావం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగు తోంది. దయగల వ్యక్తులు ఉదారంగా, ప్రేమగా, సదుద్దేశ్యంతో ఉంటారు. అసంకల్పితంగా పరులకు సహాయం చేయడం, నిస్వార్థంగా అవసరార్థులకు సేవలు అందించడం, సత్కార్యాలకు పూనుకోవడం లాంటి సద్గుణాలు దయామయుడిలో కనిపిస్తాయి. దయగల వ్యక్తులు ఇతరుల జీవితాల్లో నవ్వుల వెలుగులను చూడడానికి ఉత్సాహపడతారు. దయగల మహానుభావులు సమాజంలో ఆదర్శవంతులుగా లేదా రోల్ మోడల్‌గా నిలబడతారు. దయామ యులు చరిత్రలో చెరగని ముద్రను వేస్తారు. దయగల వ్యక్తుల్లో నైతికత, నీతి, నిజాయితీ, సేవాతత్పరత, నిబద్ధత, ప్రేమాభిమానాలు, విలువలతో కూడిన జీవన విధానాలు విధిగా కనిపిస్తాయి. దయగల వారు చీమకు కూడా హానిని తలపెట్టరు. "సకల జీవుల సేవయే మాధవ సేవ" అని పూర్తిగా నమ్ముతారు.

సహానుభూతి శాశ్వత ఆభరణం కావాలి :

దయగల వ్యక్తులు ఇతరులకు స్వచ్ఛందంగా సహాయం చేయగల మహత్తర శక్తి ఉంటుంది. దాతృత్వం, సహృదయత, విచక్షణ, మానవీయత, సహాను భూతి గుణాలు కలిగిన వ్యక్తులను దయామయుడిగా పరిగణిస్తారు. "మొక్కై వంగనిదే మానై వంగునా" అన్నట్లు చిన్నతనం నుంచే పిల్లల్లో దయాగు ణాన్ని బోధించడం తల్లితండ్రుల బాధ్యతగా గుర్తించాలి. దయలేని ప్రపంచం నరకప్రాయమని అర్థం చేయించాలి. ప్రపంచ దయ దినోత్సవం వేదికగా దయా గుణాన్ని పిల్లల్లో అలవాటు చేయడం, బడి పిల్లల చేత ఇతరులకు సేవ అందించడాన్ని అలవాటు చేయడం, చిన్నారుల చేతుల మీదుగా పేదలకు సహాయం చేయించడం, వారి పుట్టిన రోజులను పేదల పిల్లల మధ్య జరుపుకోవడం, దయ గుణం ప్రాధాన్యాన్ని వివరించడం, దానధర్మాలు చేయడం, నిస్సహాయులకు చేయూత అందించడం, దయగల వ్యక్తులను సన్మానించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించవచ్చు.

దయగల ప్రపంచం స్వర్గతుల్యం. దయలేని మనిషిలో రాక్షసత్వం బయట పడుతుంది. దయాగుణంతో ప్రజల మనసులను గెలవవచ్చు. దయను ప్రదర్శించడానికి ప్రత్యేక సందర్భాలంటూ కొన్ని ఉన్నప్పటికీ, అనుక్షణం దయను చూపడం ఓ మంచి అలవాటుగా కలిగి ఉండాలి. అనాధాశ్రమ వాసులకు సహాయం చేయడం, అవసరార్థులకు తగు చేయూతనివ్వడం మన కనీస కర్తవ్యంగా భావించి దయాగుణాన్ని నరనరాల్లో నింపుకుందాం, దయ అనే వృక్షం నిడన జీవించడం అలవాటు చేసుకుందాం.

– డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

సకల కళానిధి టంగుటూరి

నవంబర్ 13.. సూర్య కుమారి జయంతి

భానుమతి వలెనే టంగుటూరి సూర్యకుమారి కూడా బహుముఖ ప్రజ్ఞావంతురాలు. ఆమె నాట్య కారిణి, నటి, గాయని మాత్రమే కాదు మంచి వక్తగా కూడా గుర్తింపు తెచ్చుకుంది, తెలుగు పాటని, తెలుగు భాషని, భారతీయ నృత్యాలను స్వదేశంలోనే కాకుండా విదేశాల్లోనూ ప్రాచుర్యం పొంద డానికి ఆవిడ చేసిన కృషి అపూర్వం. అనన్య సామాన్యం. ప్రాచ్య, పాశ్చాత్య నృత్య, సంగీతాలకు మధ్య సుహృద్భావ సేతువుగా అంతర్జాతీయ కీర్తినందిన మధురగాయని ఆమె.



టంగుటూరి సూర్యకుమారి (నవంబర్ 13, 1925 – ఏప్రిల్ 25, 2005) అలనాటి తెలుగు సినిమా నటి, ప్రసిద్ధ గాయకురాలు. ఆమె నవంబర్13,1925లో రాజమండ్రి లో జన్మించారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు తమ్ముడు టంగుటూరి శ్రీరాములు కూతురు. మూడో ఏట నుంచే పాటలుపాడేది. 1937లో మద్రాసు చేరుకుని, పన్నెండు, పదమూడేళ్ళ ప్రాయం లోనే సినీరంగ ప్రవేశము చేసి, 'రైతుబిడ్డ' సినిమాలో నటించింది. 1952లో ఆమె తొలి మద్రాసు అందాల సుందరి (మిస్ మద్రాసు)గా ఎంపికైంది. సూర్యకుమారి రూపం, కంఠస్వరం రెండూ బాగా ఉండడం చేత, అప్పటికే పెదనాన్న ప్రకాశం సభల్లో ప్రార్థన గీతాలు పాడుతూం డడం చేత సినిమావారి పిలుపు వచ్చింది. సాంప్రదాయ నియమ, నిష్టలుగల కుటుంబం కావడం చేత కొంత వ్యతిరేకత ఎదురయ్యింది. సూర్యకుమారి కంఠం, రంగూ, రూపం ఆకర్షణీయంగా ఉన్నా, మామూలు అమ్మాయిల కంటే కొంచెం పొడవుగా ఉండటం చేత, సినిమా రంగంలో సమస్య ఎదురైంది. ఆనాటి సగటు హీరోలు ఆమె కంటే పొట్టిగా ఉండటం కారణం. అదీ కాక ఆమె బ్రాహ్మణ, పేరుపొందిన రాజకీయ కుటుంబం నుంచి రావటమే కాదు, ప్రేమ సన్నివేశాలలో హీరోయిన్ మీద హీరో చెయ్యి వెయ్యడం, ఇత్యాదివి ఒప్పుకొనే వారు కాదు. గొప్ప చాతుర్యం ఉండి కూడా ఆమె సినిమాల్లో సుస్థిరత పొందలేక పోయింది. అయినా సూర్యకుమారి సినిమాల్లోకి వచ్చి తెలుగు, తమిళ, కన్నడ, హిందీ నాలుగు భాషల్లోనూ మొత్తం ఇరవై ఆరు సినిమాల్లో నటించింది. విప్రనారాయణ' ఆమె తొలిచిత్రం. అదృష్టం, జయప్రద దేవత, చంద్రహాసన, దీనబంధు. భక్త పోతన, భాగ్యలక్ష్మి, కృష్ణప్రేమ, గీతాంజలి, అదృష్ట దీపుడు, మరదలి పెళ్లి, భక్త రామదాసు తదితర తెలుగు చిత్రాల్లో ఉడన్', 'ఖటోలా' తదితర హిందీ చిత్రాల్లో, 'కటకం', 'నేంసారనౌక మొదలైన తమిళ చిత్రాల్లో నటించింది. అలాగే కన్నడ చిత్రం భారతి'లో, ఆంగ్ల చిత్రం 'బాంటే వయిటి లోనూ నటించింది. సూర్యకుమారి, లండన్లో నాట్య ప్రదర్శనలు నిర్వహిస్తూ, కాళికా దేవిగా నాటకాల్లో నటించేది.

లలిత గీతాలు యాభై, దేశభక్తి గీతాలు యాభై మొత్తం నూరు గ్రామఫోను రికార్డులు ఇచ్చింది. అలాగే ఒక యాభై దాకా తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల సినిమాల్లో తన గొంతుతో పాడిన పాటల రికార్డులు ఉన్నాయి.

నటన కంటే సూర్యకుమారి పాడిన దేశభక్తి గీతాలు, లలిత గీతాలు, అష్టపదులు వంటివాటికి ఎక్కువ ప్రజాదరణ లభించడంచేత ఆమె పాట కచ్చేరీలు తరుచూ చేస్తూండేది. ఆంధ్రలోని చాలా ఊళ్ళలో లలిత సంగీత కచ్చేరీలు చేసింది. పేరు ప్రతిస్టలు, ప్రజాదరణ ఆమెకు తృప్తినివ్వ లేదు. ఏదో ప్రత్యేక కృషి చెయ్యాలన్న తపన, మూడు నాలుగేళ్ళపాటు కరతాళ ధ్వనులకు, ప్రశంసలకు దూరంగా ఉండి, చదువుమీద దృష్టి కేంద్రీక రించి, ప్రైవేటుగా కేంబ్రిడ్జి సీనియర్ పరీక్ష వ్రాసి, ప్రథమశ్రేణిలో పాసైంది.

పలు భాషా చిత్రాలలో నటించిన సూర్యకుమారి మంచి గాయకు రాలు కూడా. స్వాతంత్ర్యోద్యమ సమయములో మా తెలుగు తల్లికి మల్లెపూదండ, దేశమును ప్రేమించుమన్నా మొదలైన అనేక దేశభక్తి గీతాలు పాడింది. ప్రకాశం పంతులు ఆమె కళాభిరుచిని బాగా ప్రోత్సహించి, శాస్త్రీయ సంగీతం నేర్పించాడు. ఆయన ఏ సభకు వెళ్ళినా ఆమెను తీసుకెళ్ళి జాతీయ గీతాలు పాడించేవాడు. 1953 అక్టోబరు 1న ఆంధ్ర రాష్ట్రావతరణ సభలో నెహ్రూ, రాజాజీ, ప్రకాశం ప్రభృతుల సమక్షంలో, వందే మాతరం, మా తెలుగు తల్లికి మల్లె పూదండ పాటలు ఆలపించి అందర్నీ సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తింది. వీటితో పాటు 'స్వప్నజగతిలో ఛాయావీణ' మొదలైన లలిత గీతాలు, అడవి బాపిరాజు 'ప్రభువు గారికీ దణ్ణం పెట్టూ', 'రావోయి చిన్నవాడా' మొదలైన జానపద గీతాలు కూడా పాడుతుండేది. హెచ్.ఎం.వి. తదితర గ్రామఫోన్ కంపెనీలు ఈమె పాటలను రికార్డు చేశాయి. ఆమె పాడిన పాటలు గ్రాంఫోన్ రికార్డులుగా వెలువడి విరివిగా అమ్ముడు పోయేవి. ప్రత్యేకంగా రాయించుకున్న పాటలు ఆమెతో పాడించి మరీ గ్రామఫోన్ రికార్డులుగా తీసుకు రావడానికి అప్పటి గ్రాంఫోన్ కంపెనీ హెచ్.ఎం.వి. విశేష ఆసక్తి ప్రదర్శించేది, అలా ఆమె పాడిన పాటల్లో జాతీయ గీతాలు, భావగీతాలు, అష్టపదులు ఇలా చాలా రకాలు ఉన్నాయి. శంకరం బాడి సుందరాచారి రచించిన 'మా తెలుగుతల్లికి మల్లె పూదండ..' పాటని ఆమె పెదతండ్రి టంగుటూరి ప్రకాశం పంతులుతో వివిధ రాజకీయ సభల్లో పాడి ప్రాచుర్యం తెచ్చింది. ఆ సభల్లో వక్తగానూ ఆమెకు పేరుండేది. వెండి కంచాలలో వేడి బువ్వుందోయ్, పసిడి కంచాలలో పాల బువ్వుం దోయ్, తిందాము రావోయ్ జాబిలి, ఆడుకుందాము రావోయ్ జాబిలీ' అంటూ నటిస్తూ పాడిన 'దేవత' చిత్రంలోని పాట, నారదుడుగా 'శ్రీకృష్ణ ప్రేమ'లో నటిస్తూ 'రేపే వస్తాడంట గోపాలుడు మాపే వస్తాడంట గోపాలుడు...' ఇలా చాలా పాటలు ప్రజాదరణ పొందాయి. 1958లో భారత చలనచిత్ర పరిశ్రమ ప్రతినిధుల బృందంలో ఒక ప్రతినిధిగా అమెరికాను సందర్శించి, తన ఉపన్యాసాలతో ఆకట్టుకుంది. అలా వారితో ఏర్పడిన సంబంధాలు 1959లో కొలంబియా యూని వర్సిటీ ట్యూటర్ గా వెళ్లి, పాశ్చాత్య సంగీతం, పాశ్చాత్య నృత్యాల్లో శిక్షణ పొంది వచ్చింది.

సూర్యకుమారి ఆరోజుల్లోనే హాలీవుడ్ కి వెళ్లి ప్రముఖ దర్శకుడు ఆల్ ఫ్రెడ్ హిచ్ కాక్ వద్ద పని చేసింది. ఇంగ్లండ్లో సిరపడి ప్రముఖ పెయింటర్ హెరాల్డ్ ఎల్విన్ ను వివాహం చేసుకుని ఇండియా పెర్ఫార్మింగ్ ఆర్ట్స్' అనే సంగీత నాట్య పాఠశాలను నిర్వహించింది.

ఇందులో భారతీయ పాశ్చాత్య కళలను, కళాకారుల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, పరస్పర సదవగాహన పెంపొందించం ముఖ్య ఆశయం. 1968లో ఆమె కృషిని బ్రిటిషు రాణి గుర్తించింది. 1969లో గాంధీజీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మహాత్మా గాంధీకి నివాళులర్పిస్తూ సెయింట్ పాల్ కెథెడ్రల్ లో గానం చేసిన ప్రథమ భారతీయ వనిత ఆమె. నార్వే, స్వీడన్, హాలెండ్, స్పెయిన్, కెనడా, అమెరికా మొదలైన పలు దేశాలలో భారతీయ సంగీత శిక్షణాలయాలు నెలకొల్పి, వందలాది కళాకారులను తయారు చేసింది. అమెరికాలో బ్రాడ్వే థియేటరులో విశ్వకవి రవీంద్రుని 'కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంబర్' నాటకంలో రాణి పాత్ర ధరించి, బ్రాడ్వే అవార్డు పొందిన మొదటి భారతీయ నటి. ఆ నాటకాన్ని న్యూయార్కులో ఎనిమిది నెలల పాటు ప్రదర్శించి, అటు తరువాత ఆఫ్రికాలో నాలుగు నెలలు పర్యటించింది. రవీంద్రనాథ్ ఠాగూర్ రాసి 'ది కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంబర్' నాటకంలో నటించింది. ఆ నాటకానికి దేశ విదేశాలలో విశేష ఆదరణ లభించడమే కాకుండా విదేశీయుల అభిమానాన్ని కూడా చూర గొ నే అవకాశం కలిగింది. కొలంబియా యూనివర్సిటీలో, లండను యూనివర్సిటీ విద్యా సంస్థలలో, బ్లాక్ థియేటరులోను భారతీయ నృత్యకళ సంగీతంపై వర్క్ షాపులు నిర్వహించింది.

1975లో హైదరాబాదులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభ ఆమె సేవలను గుర్తించి సత్కరించింది. 1979లో రాజ్యలక్ష్మి అవార్డుతో ఆమెను గౌరవించింది. ఆమె ఏప్రిల్ 25, 2005 న లండనులో మరణించింది.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

singidinews@gmail.com

ప్రభాతనవ సింగిడి
SINGIDI తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం

Follow Singidi

బిర్సా ముండా పోరాటం చిరస్మరణీయం

నవంబర్ 15న జనజాతీయ గౌరవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి
జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి,ప్రతినిధి నవంబర్ 12: (సింగిడి)

గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన భగవాన్ బిర్సా ముండా సేవలు, త్యాగాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. నవంబర్ 15న ఆయన జయంతిని పురస్కరించుకుని నిర్వహించే జనజాతీయ గౌరవ దినోత్సవ వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.గురువారం కామారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జనజాతీయ గౌరవ దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1875 నవంబర్ 15న జార్ఖండ్‌లోని ముండా గిరిజన కుటుంబంలో జన్మించిన బిర్సా ముండా గిరిజనుల భూమి హక్కులు, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం విశేషంగా పోరాడారని కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్



15న జనజాతీయ గౌరవ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నవంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు రూపొందించిన కార్యక్రమాల ప్రణాళికను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. గిరిజనుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, స్వాతంత్ర్య పోరాటంలో గిరిజన నాయకుల పాత్రను ప్రజలకు తెలియజేసేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గిరిజన విద్యార్థులు, యువతలోని ప్రతిభను వెలికితీసేందుకు క్విజ్, క్రీడా పోటీలు, సంప్రదాయ హస్తకళల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు.గిరిజన సంక్షేమ వసతి గృహాలు, విద్యాసంస్థల్లో వేడుకలను ఘనంగా నిర్వహించి, విద్యార్థులకు బిర్సా ముండా జీవిత చరిత్ర, పోరాట స్ఫూర్తిని వివరించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని, నవంబర్ 15న నిర్వహించే ప్రధాన వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని స్పష్టం చేశారు.వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన గిరిజన యువతకు సన్మానంజిల్లాలో వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన గిరిజన యువతను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. గాంధారి మండలానికి చెందిన బాబ్లీ అనే విద్యార్థిని గిరిజన గురుకుల విద్యాసంస్థలో విద్యనభ్యసించి హిమాచల్ ప్రదేశ్‌లో 6 వేల మీటర్ల ఎత్తైన పర్వతాన్ని అధిరోహించడం గొప్ప విజయమని ప్రశంసించారు.అదేవిధంగా దక్షిణాసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించి ప్రస్తుతం భారత సైన్యంలో సేవలందిస్తున్న సుబేదార్ రవీందర్, పారా క్లైంబింగ్‌తో పాటు యోగాలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో స్వర్ణ పతకాలు సాధించిన ఖుషిని అభినందించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా యంత్రాంగం ఘనంగా సత్కరించింది.భారత రాజ్యాంగం గిరిజనుల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక రక్షణలు, రిజర్వేషన్లు కల్పించిందని, రాజకీయ రంగంలోనూ తగిన ప్రాధాన్యత ఇచ్చిందని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని గిరిజన గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ రాణించడం అభినందనీయమన్నారు.గిరిజన విద్యార్థులు, యువత తమలోని ప్రతిభను గుర్తించి అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జిల్లా ఖ్యాతిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిలబెట్టాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి. విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా రెవెన్యూ అధికారి పాండు, గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో నేడు కల్వకుంట్ల కవిత పర్యటన

సిద్దిపేట ప్రతినిధి, నవంబర్ 12, (సింగిడి):



తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత శుక్రవారం సిద్దిపేటలో పర్యటించనున్నారు. రంగధాంపల్లి చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్తూపం సమీపంలో పార్టీ కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ చేయనున్నారు. హైదరాబాద్, నిజామాబాద్ తర్వాత సిద్దిపేటలో పార్టీ కార్యాలయాన్ని నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.కవిత ఉదయం 7 గంటలకు హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ నివాసం నుంచి బయలుదేరి 9 గంటలకు సిద్దిపేటకు చేరుకుంటారు. తొలుత శ్రీ ఉమా పార్థివ కోటిలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఇక్బాల్ మినార్ సమీపంలోని జానుల్లా షా దర్గాలో చాదర్ సమర్పిస్తారు. ఆర్డీవో కార్యాలయం సమీపంలోని సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.అనంతరం ఉదయం 10 గంటలకు రంగధాంపల్లి చౌరస్తాలో పార్టీ కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహిస్తారు. 11 గంటలకు నిర్మాణ స్థలం వద్ద మీడియాతో మాట్లాడనున్నారు. కవిత పర్యటన నేపథ్యంలో పార్టీ శ్రేణులు రంగధాంపల్లి చౌరస్తా వద్ద ఏర్పాట్లు చేస్తున్నాయి.

గాంధారి మండలంలో భారీ అగ్నిప్రమాదం

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 12 (సింగిడి)



కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని చద్మల్ తండాలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో సుమారు రూ.14 లక్షల విలువైన ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం.అగ్నిప్రమాదం కారణంగా అక్కడి సామగ్రి పూర్తిగా దగ్ధమై తీవ్ర నష్టం వాటిల్లింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. మంటలను అదుపులోకి తీసుకురావడానికి స్థానికులు ప్రయత్నించినప్పటికీ అప్పటికే భారీ నష్టం జరిగినట్లు తెలుస్తోంది.ఈ ఘటనతో బాధితులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు, నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సంబంధిత అధికారులు ఘటనపై విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

త్వరలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

కరీంనగర్, నవంబర్12(సింగిడి)



మలయప్ప ఫౌండేషన్ సామాజిక బాధ్యత నిధులు రూ.21 లక్షలతో కొత్తపల్లి, మల్కాపూర్, శాంతినగర్ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మించిన ఆధునిక మరుగుదొడ్లను గురువారం మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆంగ్ల నిఘంటువులు పంపిణీ చేశారు.మేయర్ మాట్లాడుతూ.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. త్వరలో పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాచకొండ కోటను పర్యాటక ప్రాంతంగా మరింత అభివృద్ధి చేసేందుకు కృషి

(ఉమ్మడి నల్గొండ బ్యూరో)నవంబర్ 12 (సింగిడి)

గురువారం సంస్థాన్ నారాయణపూర్ మండలంలోని చారిత్రక రాచకొండ కోటను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోట పైభాగం వరకు వెళ్లి పురాతన కోట గోడలు, చారిత్రక కట్టడాలు, కొలనులను పరిశీలించారు. వాటి చారిత్రక విశేషాలు, ప్రాధాన్యత గురించి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, చారిత్రక నేపథ్యం, ప్రాచీన కట్టడాలు, సహజ సౌందర్యంతో ప్రత్యేక గుర్తింపు కలిగిన రాచకొండ కోటకు పర్యాటకంగా ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఇలాంటి చారిత్రక ప్రదేశాలను పరిరక్షించడంతో పాటు, పర్యాటకులను ఆకర్షించే విధంగా రాచకొండ కోటను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. రాచకొండ ప్రాంతానికి మరింత గుర్తింపు తీసుకువచ్చేలా అవసరమైన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో రెవెన్యూ డివిజన్ అధికారి శేఖర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



లిఖిత పూర్వక హామీ ఇచ్చే వరకు సమ్మె ఆగదు

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ 12 (సింగిడి)



జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ హెచ్ ఎం పరిధి లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరవధిక సమ్మె గురువారం నాటికి 31 వ రోజుకు చేరుకుంది. ఉద్యోగాల క్రమబద్ధీకరణ, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత పై ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు సమ్మె ను విరమించబోమని ఉద్యోగులు స్పష్టం చేశారు.ప్రజారోగ్య వ్యవస్థ లో కీలక సేవలు అందిస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను అందరినీ వెంటనే క్రమబద్ధీకరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు చేసే పనినే తామూ చేస్తున్నా వేతనం, సేవా నిబంధనల్లో వ్యత్యాసం ఉండటం అన్యాయమని వాదిస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు, వంటి డిమాండ్లు ఉద్యమం లో ప్రధానమైనవి.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు తమ డిమాండ్ల నెరవేర్పు కోసం వరుసగా నిరసనలు నిర్వహిస్తున్నారు. నల్ల బెలూన్ల తో ర్యాలీ నిర్వహించి, ప్రజలకు తమ సమస్యలపై అవగాహన కల్పించారు.ఉద్యోగ భద్రత లేకుండా ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తున్నామని, ప్రభుత్వం మౌఖిక హామీలతో సరిపెట్టకూడదని సమ్మె లో పాల్గొంటున్న ఉద్యోగులు కోరుతున్నారు.లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు ఆందోళనను కొనసాగిస్తామని అన్నారు.సమ్మె దీర్ఘకాలం కొనసాగడం తో గ్రామీణ ప్రాంతాల్లో టీకాలు, గర్భిణులకు వైద్య సేవలు, ఇతర ప్రజారోగ్య కార్యక్రమాలకు అంతరాయం ఏర్పడుతోంది. ఎన్.హెచ్.ఎం ఉద్యోగుల సమస్యలపై వెంటనే చర్చలు జరిపి, న్యాయమైన పరిష్కారం అందించాలని ఎన్ హెచ్ ఎం జేఏసీ నాయకులు కోరుతున్నారు.

సైబర్ నేరాల కట్టడికి సాంకేతిక పరిజ్ఞానం అవసరం

పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి
మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి

సిద్దిపేట ప్రతినిధి, డిసెంబరు 12, (సింగిడి):



మారుతున్న నేరాల తీరుకు అనుగుణంగా పోలీసు సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం రాజగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఐజీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు.అనంతరం సిబ్బందితో మాట్లాడి విధి నిర్వహణ, వ్యక్తిగత, వృత్తిపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిస్థితి, నమోదవుతున్న కేసుల వివరాలను సమీక్షించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో వాటి నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు. గ్రామాల్లో సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని ఆదేశించారు.పోలీసులు విధులతో పాటు ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడంతో పాటు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు.అనంతరం పోలీస్‌స్టేషన్ రికార్డులు, క్రైమ్ రిజిస్టర్లు, పెండింగ్ కేసులు, దర్యాప్తు, విచారణ దశలో ఉన్న కేసుల పురోగతిని పరిశీలించారు. కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని, నిర్దేశిత విధివిధానాలను పాటించాలని ఆదేశించారు. అసాంఘిక శక్తులపై నిరంతర నిఘా ఉంచాలని, ప్రజలకు పారదర్శకమైన పోలీసు సేవలు అందించాలని సూచించారు.కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఏసీపీ రవీందర్‌రెడ్డి, సిద్దిపేట రూరల్ సీఐ విద్యాసాగర్, ఇన్‌స్పెక్టర్లు కిరణ్, లతీఫ్, రాజగోపాల్‌పేట ఎస్ఐ వివేక్, చిన్నకోడూరు ఎస్ఐ చంద్రమోహన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు..సైబర్ నేరాల నివారణపై యువతకు అవగాహన

అదనపు ఎస్పీ చెర్రోలు లక్ష్మీనారాయణ
ఉమ్మడి నల్గొండ బ్యూరో నవంబర్ 12 (సింగిడి)



రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ, మంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరులోని దినేష్ గార్డెన్స్ లొ నిర్వహించిన విద్యార్థి యువ సమ్మేళనంలో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు ఎస్పీ శ్రీ చెర్రోలు లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ బెదిరింపుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా యాదాద్రి డివిజన్ డీఎస్పీ శ్రీ శ్రీనివాస్ నాయుడు గారు, గుట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ గారు యువతకు తమ సందేశాన్ని అందించారు. ఆలేరు ఎస్‌హెచ్‌ఓ ఉదయ్ కిరణ్, ఎస్ఐ వినయ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులు, యువతకు సైబర్ నేరాల పద్ధతులు, వాటి నివారణ చర్యలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పులిపలుకుల మహేష్ గౌడ్, మంగా ఫౌండేషన్ చైర్మన్ మంగా నర్సింహులు, బబ్బూరి పోశెట్టి, మంగా అరవింద్‌తో పాటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, ఆలేరు పట్టణ ప్రముఖులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.ఇలాంటి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మహేష్, మంగ నర్సింహులు గారిని అదనపు ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి సురక్షితమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పోలీసు అధికారులు పిలుపునిచ్చారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండి... ఆరోగ్యంగా ఉండండి

జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు, విద్యార్థులకు, యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎస్సై ఆకాంక్ష యాదవ్ మాట్లాడుతూ భాగంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక దుష్పరిణామాలను వివరించారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, తమ భవిష్యత్తును బంగారు బాటలో నిర్మించుకోవాలని సూచించారు.మాదకద్రవ్యాల విక్రయం, అక్రమ రవాణా వంటి కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, మత్తు పదార్థాల నియంత్రణకు కృషి చేస్తోందన్నారు.

ఐ ఆర్ సీ ఎస్ సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేయాలి

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ 12 (సింగిడి)



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఐ ఆర్ సీ ఎస్ మేనేజింగ్ కమిటీ జిల్లాలో సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులతో ఇండియన్ రెడ్ క్రాస్ ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని గురువారం సమావేశం నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.ఐ ఆర్ సీ ఎస్ సభ్యులు జిల్లాలో ఒక ప్రణాళిక ప్రకారం సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఐ ఆర్ సీ ఎస్ కార్యాలయం, సూతన్ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు, సభ్యత్వ నమోదు తదితర కార్యక్రమాలను పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఐ ఆర్ సీ ఎస్ జిల్లా చైర్మన్ గూడూరి రవీందర్, వైస్ చైర్మన్ ప్రయాకరావు వేణు కుమార్, సెక్రటరీ సీ హెచ్ సంతోష్ కుమార్, సలహాదారు ఈవీ శ్రీనివాస్ రావు, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడు పీవీ సంజీవ రెడ్డి, కోశాధికారి చంద్రగిరి శ్రీధర్, మేనేజింగ్ కమిటీ సభ్యులు ఎం. అజయ్ బాబు, ఏ శివప్రసాద్ కే బాబు, సీహెచ్ శ్రీనివాస్, దేవదాస్, అరుణ,రాజు, సురేంద్ర బాబు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

10వ వార్డులో చేయూత పెన్షన్ల పంపిణీ

వేములవాడ, నవంబర్ 12(సింగిడి):



వేములవాడ పట్టణంలోని 10వ వార్డులో అర్హులైన లబ్ధిదారులకు చేయూత పింఛన్లను అందజేయడం జరిగింది.స్వయంగా లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేసిన వార్డు కౌన్సిలర్ సిరిగిరి సంగీత శ్రీకాంత్ ప్రభుత్వవిప్,వేములవాడశాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలనే సంకల్పంతోఈకార్యక్రమంనిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పింఛన్లు పొందిన లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. ప్రజల సంక్షేమం, పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి, ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ప్రజల సంక్షేమమే మా లక్ష్యం అని ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే మా బాధ్యత అని ఈ సందర్భంగా వారు అన్నారు.



వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం

వేములవాడ, నవంబర్ 12(సింగిడి):

వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది కరీంనగర్ లో కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగే మహా పాదయాత్ర జన సమీకరణ గురించి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి చర్చించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోపాడి సురేందర్ రావు జిల్లా కార్యదర్శి హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చంద్రగిరి ప్రశాంత్ గుండె కార్ల లక్ష్మణ్ మండల ఉపాధ్యక్షులు తిప్పరవేణి వేణి రాజు, ఎరుగొక్కుల రమేష్ ,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గోనె భాస్కర్ ,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి చల్ల నరసయ్య, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కంసాని రాము, బిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రేడ్డవేని రాజు , ఉపసర్పంచ్ సిలువేణి ప్రశాంత్, శక్తి కేంద్రం ఇంచార్జ్ పెరంగని మల్లేశం, మండల కార్యదర్శి సంజీవ్ రెడ్డి, బూత్ అధ్యక్షులు గాండ్ల తిరుపతి ,బదుగు అంజి, పడిగేల బాబు, పల్లెబోయిన నాగరాజు, అవుధూత అఖిలేష్ , నాయకులు కొమిరె అంజన్న, జింక శేఖర్, ముడికే శ్రీనివాస్ దామోదర్ రెడ్డి, మరిపెద్ది వికాస్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వే పై రైతులకు సమాచారం ఇవ్వాలి



రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ 12 (సింగిడి)

జిల్లాలో తంగళ్ళపల్లి మండలంభూముల రీసర్వే పై రైతులకు సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.రీ సర్వే ప్రక్రియ చేపడుతున్న బృందం భూముల వివరాలను ఖచ్చితత్వంతో సేకరించాలని, రైతులకు భూముల రీ సర్వేపై అవగాహన కల్పించాలని సూచించారు. రైతుల సమక్షంలో భూముల రీ సర్వే ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో సర్వే పకడ్బందీగా పూర్తి చేయాలని తెలిపారు. సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, ఇంచార్జి తహసీల్దార్ మురళి తదితరులు పాల్గొన్నారు.

కేశవపట్నం మాతన ఎస్ఐకి ఘన సన్మానం

మానకొండూర్, నవంబర్12(సింగిడి)

శంకరపట్నం మండలంలోని కేశవపట్నం పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ నందిరెడ్డి నరేష్ రెడ్డి ని తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.తెలంగాణ రక్షణ సేన పార్టీ మానకొండూర్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ఎండీ అతహార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శంకరపట్నం మండల అధ్యక్షులు సందేల రంజిత్, యువజన విభాగం అధ్యక్షులు మారి వెంకటేష్ కలిసి ఎస్ఐ నందిరెడ్డి నరేష్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ రీ-సర్వేకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
ధర్మారం, జూలపల్లి మండలాల్లో కలెక్టర్ విస్తృత పర్యటన...
చామనపల్లి ముంపు గ్రామ తరలింపును మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశం

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 12 (సింగిడి):
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమానికి రైతులందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు. సర్వే సమయంలో రైతులు తప్పనిసరిగా తమ పొలాల వద్ద అందుబాటులో ఉండి, భూముల హద్దులను క్షుణ్ణంగా సరిచూసుకోవాలని ఆయన సూచించారు.గురువారం జిల్లా కలెక్టర్ ధర్మారం, జూలపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ధర్మారం మండలం శాయంపేటలో జరుగుతున్న భూముల రీ-సర్వే, చామనపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సోషల్ ఎకనామిక్ సర్వే (ఎస్.ఈ.ఎస్) ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో రీ-సర్వే పనులను, జూలపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.జియో కోఆర్డినేట్లతో పాస్ పుస్తకాలుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రీ-సర్వే ప్రారంభించే ముందు రైతులకు ముందస్తు సమాచారం ఇస్తామని, సర్వే పూర్తయ్యాక వివరాలను గ్రామంలో ప్రకటించి అభ్యంతరాల స్వీకరణకు తగిన గడువు కల్పిస్తామని స్పష్టం చేశారు. కాబట్టి రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అయితే, సర్వే సమయంలో రైతులు అందుబాటులో లేకపోతే, భవిష్యత్తులో జియో కోఆర్డినేట్ల ఆధారంగా జారీ చేసే పట్టాదారు పాస్ పుస్తకాల విషయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.
చామనపల్లి తరలింపు పూర్తి కావాలి
చామనపల్లి ముంపు గ్రామ తరలింపు ప్రక్రియను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సోషల్ ఎకనామిక్ సర్వేలో తప్పులు లేకుండా పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం 'ఆర్ అండ్ ఆర్' (పునరావాస) ప్యాకేజీ అందేలా చర్యలు తీసుకోవాలని, సమన్వయంతో పనిచేసి తరలింపు ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.పాఠశాల ఆకస్మిక తనిఖీ:జూలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల తనిఖీలో భాగంగా, ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అల్పాహారం సక్రమంగా అందేలా పర్యవేక్షించాలని సూచించారు.ఈ పర్యటనలో ధర్మారం తహసీల్దార్ శ్రీనివాస్, జూలపల్లి తహసీల్దార్ దత్తు ప్రసాద్, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





కళాకారులను కించపరిస్తే సహించేది లేదు

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ 12 (సింగిడి)
కళాకారులు అనేవారు కేవలం పాటలు పాడేవారు, ఆటలు ఆడేవారు మాత్రమే కాదు. సమాజంలోని సమస్యలను తమ గళం ద్వారా ప్రజల ముందుకు తీసుకెళ్లే సామాజిక చైతన్యవంతులని, తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ప్రధాన కార్యదర్శి ఎండి సత్తార్ అన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.తమ కళను సమాజ మార్పు కోసం అంకితం చేసే వ్యక్తులు. అలాంటి కళాకారుల వ్యక్తిత్వాన్ని, గౌరవాన్ని కించపరిచే విధంగా మాట్లాడటం అత్యంత బాధాకరమైన విషయం అని అన్నారు.ఇటీవల అమెరికాలో నివసిస్తున్న ఎన్నారై రాజు బోడ, సింగర్ మధుప్రియ, యాంకర్ శివజ్యోతి గురించి చేసినట్లు ప్రచారంలో ఉన్న అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ తీవ్రంగా ఖండిస్తోందని, ఎలాంటి ఆధారాలు లేకుండా, వ్యక్తిగత అభిప్రాయాల పేరుతో నోటికి వచ్చినట్లు మాట్లాడటం, అసభ్యకరమైన పదజాలంతో కళాకారులను దూషించడం ఏ విధంగానూ సమర్థనీయం కాదన్నారు.మధుప్రియ ప్రయాణం ఒక పాటతో మొదలైనది కాదనిఒక సామాజిక చైతన్యంతో మొదలైందని.కేవలం ఆరేళ్ల వయసు నుంచే వేదికలపై తన గళాన్ని వినిపిస్తూ, పాటల ద్వారా సమాజాన్ని మేల్కొలిపిన కళాకారిణి సింగర్ మధుప్రియ. తన పాటలతో అనేక సామాజిక అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లిందన్నారు. ఎన్నో వేదికలపై తన ప్రతిభను చాటుకుంది. అలాంటి కళాకారిణి వ్యక్తిత్వాన్ని కించపరిచే హక్కు ఎవరికీ లేదని.అదేవిధంగా, సామాజికంగా ఎన్నో పరిమితులు, సవాళ్లను అధిగమించి యాంకర్‌గా ఎదిగి తెలంగాణ ప్రజల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న శివజ్యోతి పట్ల కూడా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబడుతూ ఖండిస్తున్నామన్నారు.రాజకీయ అభిప్రాయాలు వేరుగా ఉండవచ్చు. సిద్ధాంతాలు వేరుగా ఉండవచ్చు. ఒకరి అభిప్రాయంతో మరొకరు ఏకీభవించకపోవచ్చు. కానీ అందుకు ప్రతిగా వ్యక్తిగత దూషణలకు దిగడం, కళాకారుల గౌరవాన్ని దిగజార్చే ప్రయత్నం చేయడం మాత్రం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు.ఇది ఒక్క మధుప్రియ, శివజ్యోతి సమస్య మాత్రమే కాదు.యావత్ కళాకారుల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం అని ఎండి సత్తార్ అన్నారు ఒక కళాకారుడిని అవమానిస్తే రేపు మరొక కళాకారుడిని అవమానించే పరిస్థితి వస్తుందని. ఇలాంటి ధోరణులను ఇప్పుడే అడ్డుకోవాల్సిన బాధ్యత కళాకారుల సంఘాలపై ఉందన్నారు.రాజు బోడ చేసినట్లు ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ డిమాండ్ చేస్తోంది. సంబంధిత వ్యాఖ్యలపై పూర్తి విచారణ జరిపి, చట్టానికి విరుద్ధంగా ఏమైనా జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ పోలీసు శాఖను కోరుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫోక్ ఇండస్ట్రీ ప్రచార కార్యదర్శి ఆకునూరి దేవయ్య .శ్రీరామ్ రామచంద్రం విశ్వరాజు మహేష్ సాంబారి నవీన్ కాయితోజు ప్రవీణ్ నక్క శ్రీకాంత్ వేముల సతీష్ శ్రీరామ్ మహేందర్ పులి శ్రీనివాస్ సాంబారి రాజు తదితరులు

కోట్ల సంపాదనపై ఉన్న శ్రద్ధ.. ధాన్యం కొనుగోళ్లపై లేదా

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 12 (సింగిడి):
మంథని నియోజకవర్గంలో రైతులు పండించిన ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కోట్ల రూపాయలు సంపాదించుకోవడం, కుటుంబానికి పదవులు ఇప్పించుకోవడంలో చూపే శ్రద్ధ.. రైతుల కష్టాలు తీర్చి కాంటాలు పెట్టించడంలో ఎమ్మెల్యే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చూపించడం లేదని విమర్శించారు. మంథని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించిన ఆయన, అక్కడ ధాన్యం విక్రయానికి తెచ్చి పడిగాపులు కాస్తున్న రైతులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ యార్డు సెక్రటరీతో ఫోన్ ద్వారా మాట్లాడి కొనుగోళ్లు ఎందుకు ప్రారంభం కాలేదని నిలదీశారు. తక్షణమే కాంటాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... రైతులు మార్కెట్ యార్డుకు వచ్చి 20 రోజులు గడుస్తున్నా ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకు చీమ కుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీరుపై విమర్శలు గుప్పిస్తూ... రైతులు ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకుంటున్నారంటూ పెద్దపెద్ద ఉపన్యాసాలు ఇస్తున్నారని, అంటే దళారులకు అమ్ముకోమని ప్రభుత్వమే పరోక్షంగా ప్రోత్సహిస్తోందా అని ప్రశ్నించారు. సన్నబీడీలు, బోనస్‌ల విషయంలో ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని దుయ్యబట్టారు. మార్కెట్‌లో కనీసం రూ. 2500 కూడా పలకని ధాన్యం గురించి సీఎం గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. వర్షాకాలం ముగిసి, మళ్లీ తుఫాన్ ముప్పు పొంచి ఉన్నా అధికారులకు, పాలకులకు రైతుల కష్టాలు పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ సెక్రటరీ మరో రెండు రోజుల్లో కాంటాలు పెడతామని చెబుతున్నారని, కానీ వెంటనే కాంటాలు ప్రారంభించకపోతే రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వం మెడలు వంచుతామని పుట్ట మధూకర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.





గంజాయి విక్రయానికి యత్నించిన ఇద్దరు అరెస్ట్

వేములవాడ, నవంబర్, 12 (సింగిడి)
వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెక్కపల్లి రోడ్, పెద్దమ్మ గుడి సమీపంలో గంజాయి విక్రయించేందుకు వచ్చిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.విశ్వసనీయ సమాచారం మేరకు టౌన్ ఎస్సై ఎస్.ప్రేమానందం తన సిబ్బందితో నిఘా ఏర్పాటు చేసి ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.నిందితులు:1. బానోత్ సురేష్ (33), మహబూబాబాద్ జిల్లా2. రాంపెల్లి మహేందర్ (28), జగిత్యాల జిల్లా.వారి వద్ద నుంచి 160 గ్రాముల గంజాయి, హోండా డియో స్కూటీ, రెండు వివో మొబైల్ ఫోన్లు, రూ.400 నగదు స్వాధీనం చేసుకున్నారు.విచారణలో నిందితులు వేములవాడ, కరీంనగర్, సిద్దిపేట, భువనగిరి, కాజీపేట ప్రాంతాల్లో పలు వైన్ షాపుల్లో దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది. కరీంనగర్‌లోని విఘ్నేశ్వర వైన్స్ దొంగతనానికి సంబంధించిన 72 మద్యం సీసాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.కేసును చాకచక్యంగా ఛేదించిన ఎస్సై ఎస్.ప్రేమానందం, పీసీలు ఇమ్రాన్, నరేందర్ మరియు సహకరించిన సిబ్బందిని వేములవాడ ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్ అభినందించారు. నేరాల నియంత్రణకు నిరంతరం నిఘా కొనసాగిస్తామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్

వేములవాడ , నవంబర్ - 12(సింగిడి)
రైతులు పండించిన పత్తికి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర అందించడంతో పాటు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోళ్లు చేపట్టేందుకు ఏర్పాట్లు చేశామని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తెలిపారు. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని కావేరి జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పత్తి కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లతో పాటు కొనుగోలు కేంద్రంలో కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. రైతులు తమ పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, పత్తిలో తేమ శాతం ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. రైతులకు కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, ఆత్మ కమిటీ చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.భూముల రీ సర్వే ప్రక్రియ పరిశీలనకోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వే ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని, ఖచ్చితత్వంతో వివరాలు సేకరిస్తూ నమోదు చేయాలని ఆదేశించారు. రైతులకు సమాచారం అందించి, వారి సమక్షంలో భూముల రీ సర్వే ప్రక్రియ చేపట్టాలని, రోజూ వారీగా లక్ష్యం నిర్దేశించుకుని దానికి అనుగుణంగా రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులన్నారు. పరిశీలనలో తహసీల్దార్ వరలక్ష్మి , నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్, డీఐ రాజేంద్ర ప్రసాద్, సర్వేయర్, తదితరులు ఉన్నారు.





జిల్లా జైలును తనిఖీ చేసిన న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి

సిద్దిపేట ప్రతినిధి, నవంబరు 12, (సింగిడి):
జిల్లా జైలును జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. సౌజన్య శుక్రవారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలు, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జైలులోని వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లను పరిశీలించారు. ఖైదీలకు అందిస్తున్న భోజనం, ఇతర సౌకర్యాలపై జైలు సూపరింటెండెంట్ జి. రత్నంను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని సౌజన్య సూచించారు. న్యాయవాదులు లేని ఖైదీలకు ఉచితంగా న్యాయసహాయం అందిస్తామని తెలిపారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు ప్రతి వారం జైలును సందర్శించి న్యాయసహాయం అందిస్తారని పేర్కొన్నారు. ప్రతి ఖైదీకి న్యాయసహాయం పొందే హక్కు ఉందని వివరించారు.కార్యక్రమంలో డిప్యూటీ జైలర్ వి. వికాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. రవికుమార్, న్యాయసేవా సిబ్బంది పాల్గొన్నారు.

రైతుకు అండగా ప్రభుత్వం.. ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం

అవగాహనతో ఎల్నినో ని ఎదుర్కొందాం
ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 12 (సింగిడి):
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామాల్లో సిద్ధం చేశామని రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సూచించారు. గురువారం జూలపల్లి మండలంలోని కుమ్మరికుంట, కొనరావుపేట గ్రామాలు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని, మండలానికి చెందిన 21 మంది లబ్ధిదారులకు రూ. 21,02,436 విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రైతులందరూ అవగాహనతో ఎల్నినో నీ ఎదుర్కొందామని రాబోయే రోజుల్లో తీవ్రమైన ఎండలు, భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని, అందువల్ల చెరువులు, కుంటల నీటిని కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వాడాలని స్పష్టం చేశారు. నీటిని వృథా చేసినా, తూములు ఎత్తి పదిలేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యాసంగిలో వరికి బదులుగా మొక్కజొన్న, శనగ వంటి స్వల్పకాలిక ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీఓ, మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.



పోలీసుల చొరవతో పాఠశాలకు కొత్త అందం

'మన పోలీస్–మన ఊరు' కార్యక్రమంలో
పాఠశాల సుందరీకరణ

సిద్దిపేట ప్రతినిధి, నవంబర్ 12, (సింగిడి):
దుబ్బాక: 'మన పోలీస్–మన ఊరు' కార్యక్రమంలో భాగంగా దుబ్బాక పోలీసులు హబ్సిపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దారు. ఇటీవల పాఠశాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ పరిసరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆమె ఆదేశాల మేరకు పాఠశాల ప్రవేశ ద్వారం, నామఫలకం, ప్రహరీ గోడలకు కొత్త రంగులు వేయించి ఆకర్షణీయంగా మార్చారు.ఈ సందర్భంగా గురువారం పాఠశాలను సందర్శించిన సీపీ విద్యార్థులకు భోజన ప్లేట్లు, ప్లాస్టిక్ వ్యర్థాల పునర్వినియోగంతో తయారుచేసిన పెన్సిళ్లను పంపిణీ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అత్యవసర సమయాల్లో పోలీసుల సహాయం పొందేందుకు డయల్ 112 సేవలను వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.పోలీసులు చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలపై పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక సీఐ రాజేష్, ఎస్సై కీర్తిరాజు, మిరుదొడ్డి ఎస్సై సతీష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



ఆర్థిక సమ్మిళిత పథకాల ప్రత్యేక శిబిరం



ఉమ్మడి నల్గొండ బ్యూరో, నవంబర్ 12 (సింగిడి)
యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, కట్రేపు గ్రామంలో గురువారం నాడు భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం ఆదేశాల మేరకు, ఎస్‌బీఐ చౌటుప్పల్ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సమ్మిళిత పథకాల సంపూర్ణ అమలు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హైదరాబాద్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ సంచాలకులు చిన్మయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ మోసాల నివారణ, రీ-కేవైసీ, ఖాతాల్లో నామినీ నమోదు ప్రాముఖ్యతను వివరించారు. బుర్రకథ ప్రదర్శన ద్వారా కూడా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎం.జి. సుప్రభాత్, జనరల్ మేనేజర్, ప్రియబ్రత మిశ్రా, డీజీఎం రాజేష్ ప్రసాద్, డీజీఎం సునీల్ కుమార్ గోయల్, డీజీఎం ప్రదీప్ చంద్ర వి, ఏజీఎం, జంగారెడ్డి, అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్; శ్రీమతి బోయ మహేంద్ర మణి శరత్ కుమార్, కట్రేపు గ్రామ సర్పంచ్; వి. గోపాల్ కృష్ణమూర్తి, ఏజీఎం, ఎస్ ఎల్ బి సి, డి. వీరన్న, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్, బి. అనిల్ కుమార్, ఆర్ బి ఓ సూర్యాపేట రీజినల్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.ఈ శిబిరంలో 500 మందికి పైగా ఖాతాదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. వివిధ బ్యాంకుల ప్రత్యేక కౌంటర్ల ద్వారా పథకాల నమోదు, రీ-కేవైసీ, నామినీ నమోదు తదితర బ్యాంకింగ్ సేవలను అందించారు.

కబ్జా కోరల్లో 5 ఎకరాల మాన్యం

సిద్దిపేట ప్రతినిధి, నవంబర్ 12, (సింగిడి):
సిద్దిపేటలోని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి కేటాయించిన ఉద్యాన వనం స్థలం కొందరి కబ్జా కోరలలో చిక్కుకుంది. ఇట్టి స్థలాన్ని పరిరక్షించి దేవాలయ పరిరక్షణకు కేటాయించాలని ఆలయాల పరిరక్షణ కమిటీ నాయకులు జిల్లా శ్రీనివాస్ ఉడుత మల్లేశం పాసికంటి సత్యం అన్నారు. ఈ విషయంపై మంత్రి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందించారు. జిల్లా శ్రీనివాస్, ఉడత మల్లేశం మాట్లాడుతూ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయానికి 1340 సర్వే నంబర్లో కేటాయించిన ఐదు ఎకరాల భూమి అన్యక్రాంతం అవుతుందని, కొందరు భూ బకాసురులు ఆలయ భూమిని బలి తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కాపాడవలసిన బాధ్యత ఉందన్నారు. 1340 సర్వేలోని ఐదు ఎకరాల భూమి రికార్డులను పరిశీలించాలని కలెక్టర్ కు మంత్రి ఆదేశించినట్లు పేర్కొన్నారని తెలిపారు. ఈ విషయంపై మూడు రోజుల లోగా నివేదిక సమర్పించాలని జిల్లా అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో రెవెన్యూ, దేవాదాయ, రిజిస్ట్రేషన్, శాఖల అధికారులు ఎవరైనా సహకరించి ఉంటే వారిపై శాఖాపరమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మూడు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సిద్దిపేట ప్రతినిధి, నవంబర్ 12, (సింగిడి):
తొగుట: రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ ప్రాధాన్యమని మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ (అమర్‌రెడ్డి) అన్నారు. తొగుట మండలంలోని రాంపూర్, కాన్గల్, లింగంపేట గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణరెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా గ్రామాల్లోనే కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యంలో నిబంధనల మేరకు తేమశాతం ఉండేలా చూసుకుని కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పిట్ల సత్తయ్య, సర్పంచులు రవీందర్, గొడుగు జయమ్మ నర్సింలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది రాజు, ఉపాధ్యక్షుడు మజ్జిగ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ మహిపాల్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ అన్సర్, గ్రామ పార్టీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, కృష్ణ, నాయకులు వెంకటేశం, కొండల్‌రెడ్డి, బషీర్, పీఏసీఎస్ సీఈవో గంగారెడ్డి, సిబ్బంది శేఖర్, రైతులు పాల్గొన్నారు.

లేపాక్షి విజ్ఞానయాత్రలో సిద్దిపేట విద్యార్థులు

సిద్దిపేట ప్రతినిధి, నవంబర్ 12, (సింగిడి):
సత్యసాయి శతజయంతి శ్రమదాన సేవకు వెళ్లిన సిద్దిపేట స్వయంప్రతిపత్తి ప్రభుత్వ డిగ్రీకళాశాల తెలుగు శాఖ మరియు జాతీయ సేవాపథకం మూడవ యూనిట్ విద్యార్థులు పుట్టపర్తి పరిసరాల సందర్శనలో భాగంగా విజయనగర కాలపు చారిత్రక లేపాక్షి గ్రామాన్ని సందర్శించారు. కళాశాల తెలుగుశాఖ, భాషాసంస్కృతిక విభాగం అధ్యక్షులు ప్రొఫెసర్ మట్టా సంపత్కుమార రెడ్డి మార్గదర్శనంలో లేపాక్షిలోని వీరభద్రాలయం,నంది, జటాయువు పురాసంచయన వనం సందర్శించి చారిత్రక, శిల్పకళారీతులను గురించి క్షేత్రపరిశీలన జరిపి శిల్పకళను అధ్యయనం చేసారు. నిర్వహణ అధికారి ఆచార్య మట్టా సంపత్కుమార రెడ్డిని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి. సునీత అభినందించారు.



చక్కెర బెల్లం మంచిదా?

బెల్లం సహజంగా తయారయ్యే పదార్థం కావడంతో చాలామంది దానిని ఆరోగ్యకరమైన తీపి పదార్థంగా భావిస్తారు. అయితే బరువు తగ్గాలనుకునేవారు తెలుసుకోవాల్సిన ముఖ్యమైన విషయం ఒకటుంది.

పంచదార అయినా, బెల్లం అయినా రెండింటిలోనూ చక్కెర ఉంటుంది. వీటిని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో క్యాలరీలు పెరిగి బరువు తగ్గే ప్రయత్నాలకు ఆటంకం కలగవచ్చు. అసలు ఈ రెండింటిలో ఏది మంచిది? బరువు తగ్గాలనుకునేవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

బెల్లం, పంచదార మధ్య తేడా ఏమిటి?

చెరకు రసం నుంచి బెల్లం, పంచదార రెండింటినీ తయారు చేస్తారు. అయితే తయారీ విధానంలో తేడా ఉంటుంది. పంచదార తయారీలో శుద్ధి ప్రక్రియ ద్వారా ఇతర పదార్థాలను తొలగించి సుక్రోజ్‌ను ఎక్కువగా పొందుతారు. బెల్లం మాత్రం తక్కువ శుద్ధి ప్రక్రియతో తయారవుతుంది. అందువల్ల అందులో కొద్దిమొత్తంలో ఐరన్, పొటాషియం, కాల్షియం వంటి ఖనిజాలు మిగిలి ఉంటాయి.

అయితే బెల్లంలో ఈ పోషకాలు ఉన్నప్పటికీ వాటి పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. శరీరానికి అవసరమైన ఖనిజాలను పొందడానికి బెల్లంపై ఆధారపడటం సరైన పద్ధతి కాదు.

బరువు తగ్గడానికి బెల్లం మంచిదా? పంచదార మంచిదా?

బరువు తగ్గాలనుకునేవారికి బెల్లం, పంచదార రెండింటిలో ఏదీ ప్రత్యేకమైన పరిష్కారం కాదు. రెండింటిలోనూ క్యాలరీలు, చక్కెర ఉంటాయి. బెల్లం తింటే కొవ్వు కరిగిపోతుందని లేదా పంచదార కంటే వేగంగా బరువు తగ్గుతారని చెప్పడానికి తగిన ఆధారాలు లేవు.



బరువు తగ్గడానికి రోజువారీగా తీసుకునే మొత్తం క్యాలరీలను నియంత్రించడం ముఖ్యం. అందులో భాగంగా బెల్లం, పంచదార వంటి తీపి పదార్థాల వినియోగాన్ని కూడా తగ్గించాలి.

బెల్లం తింటే రక్తంలో చక్కెర పెరగదా?

బెల్లం సహజమైన పదార్థం అయినప్పటికీ అందులో చక్కెర అధికంగా ఉంటుంది. దీనిని తీసుకున్నప్పుడు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరగవచ్చు. అందుకే మధుమేహం ఉన్నవారు బెల్లం పంచదారకు సురక్షితమైన ప్రత్యామ్నాయమని భావించకూడదు. రెండింటినీ పరిమితంగా తీసుకోవాలి.

మరి చివరికి ఏది ఎంచుకోవాలి?

బెల్లంలో పంచదార కంటే కొద్దిగా ఎక్కువ ఖనిజాలు ఉండవచ్చు. కానీ బరువు తగ్గించే విషయంలో మాత్రం రెండింటికీ పెద్దగా తేడా లేదు. బెల్లం సహజమైనదని ఎక్కువగా తినడం కూడా మంచిది కాదు. బరువు తగ్గాలనుకునేవారు తీపి పదార్థాల పరిమాణాన్ని తగ్గించి సమతుల్యమైన ఆహారం, వ్యాయామం, సరైన నిద్రకు ప్రాధాన్యం ఇవ్వాలి.

గమనిక: ఈ సమాచారం సాధారణ ఆరోగ్య అవగాహన కోసం మాత్రమే. మధుమేహం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఆహారంలో మార్పులు చేసుకునే ముందు వైద్యులు లేదా పోషకాహార నిపుణుల సలహా తీసుకోవాలి.

బెల్లంలో ఉండే పోషకాలు

బెల్లంలో కొద్దిమొత్తంలో కొన్ని ఖనిజాలు ఉంటాయి.
ఐరన్: శరీరంలో హిమోగ్లోబిన్ తయారీకి అవసరం.
పొటాషియం: కండరాలు, నరాల పనితీరుకు సహాయపడుతుంది.
కాల్షియం: ఎముకలు, దంతాల ఆరోగ్యానికి అవసరం.
మెగ్నీషియం: కండరాలు, నరాల పనితీరులో కీలక పాత్ర పోషిస్తుంది.
అయితే ఈ పోషకాల కోసం బెల్లాన్ని ఎక్కువగా తినడం మంచిది కాదు. ఆకుకూరలు, పప్పులు, పండ్లు, నట్స్ వంటి పోషకాహార పదార్థాల ద్వారా వీటిని పొందడం ఉత్తమం.

బరువు తగ్గాలంటే ఈ చిట్కాలు పాటించండి

1. టీ, కాఫీల్లో చక్కెర తగ్గించండి
రోజుకు చాలాసార్లు టీ, కాఫీలు తాగే అలవాటు ఉంటే వాటిలో వేసే చక్కెర పరిమాణాన్ని క్రమంగా తగ్గించండి. బెల్లం వేసుకుంటున్నా పరిమాణం విషయంలో జాగ్రత్త అవసరం.

2. తీపి పానీయాలకు దూరంగా ఉండండి
కూల్‌డ్రింక్స్, ప్యాక్ చేసిన పండ్ల రసాలు, తీపి పానీయాల్లో చక్కెర ఎక్కువగా ఉండవచ్చు. వీటికి బదులుగా సాధారణ నీటిని తాగడం మంచిది.

3. ప్రోటీన్, ఫైబర్ ఎక్కువగా తీసుకోండి
పప్పులు, శనగలు, పెసలు, కూరగాయలు, పండ్లు, సంపూర్ణ ధాన్యాలను ఆహారంలో చేర్చుకోండి. ఇవి కడుపు నిండిన భావన ఎక్కువ సేపు ఉండటానికి సహాయపడతాయి.

4. రోజూ వ్యాయామం చేయండి
వాకింగ్, సైక్లింగ్, యోగా వంటి శారీరక కార్యకలాపాలను రోజువారీ అలవాటుగా మార్చుకోండి. శక్తికి తగ్గ వ్యాయామం చేయడం బరువు నియంత్రణకు ఉపయోగపడుతుంది.

5. నిద్రకు ప్రాధాన్యం ఇవ్వండి
తగినంత నిద్ర లేకపోవడం ఆకలిని ప్రభావితం చేయవచ్చు. కాబట్టి ప్రతిరోజూ సరిపడా నిద్రపోవాలి.



అతివ Athiva Singidi

ఇలా చేస్తే ఆపిల్ ముక్కలు నల్లబడవు



ఆపిల్ కట్ చేసిన కొద్దిసేపటికే గాలిలోని ఆక్సిజన్‌తో రియాక్ట్ అయి నల్లగా మారుతుంటాయి. అలా జరగకుండా తాజాగా, తెల్లగా ఉండేలా చూసుకోవడానికి కొన్ని సులభమైన వంటింటి చిట్కాలు సహాయపడతాయి.

కట్ చేసిన ఆపిల్ ముక్కలపై కొద్దిగా నిమ్మరసం పిండడం లేదా ఉప్పునీటిలో కొన్ని నిమిషాలు ఉంచడం వల్ల రంగు మారకుండా ఉంటాయి. అలాగే తేనె కలిపిన నీటిలో లేదా సాధారణ చల్లని నీటిలో ముంచడం ద్వారా ఆపిల్ సహజమైన తాజాదనం కోల్పోకుండా ఉంటుంది. పిల్లల బాక్సుల్లో పెట్టేందుకు లేదా స్నాక్స్ కోసం కోసిన ఆపిల్ ముక్కలు తాజాగా ఉండేలా ఈ సులభమైన పద్ధతులు ఎంతగానో ఉపయోగపడతాయి.

నిమ్మరసం

ఆపిల్ ముక్కలు నల్లబడకుండా నిరోధించడానికి నిమ్మరసం అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తుంది. కట్ చేసిన ఆపిల్ ముక్కలపై కొన్ని చుక్కల నిమ్మరసం పిండాలి. నిమ్మలోని సిట్రిక్ ఆమ్లం ఆక్సిడేషన్ ప్రక్రియను నివారించి ఆపిల్ రంగు మారకుండా కాపాడుతుంది.

ఉప్పు నీరు

ఒక గ్లాసు నీటిలో అర టీస్పూన్ ఉప్పు కలిపి, అందులో కట్ చేసిన ఆపిల్ ముక్కలను 3 నుండి 5 నిమిషాల పాటు ఉంచాలి. ఆ తర్వాత వాటిని సాధారణ నీటితో కడిగి పక్కన పెట్టుకోవాలి. ఉప్పు నీరు ఆపిల్ ముక్కలపై ఒక రక్షణ పొరలా ఏర్పడి నల్లబడకుండా చేస్తుంది.

తేనె నీరు

ఒక కప్పు నీటిలో ఒక స్పూన్ తేనె కలిపి, ఆ మిశ్రమంలో ఆపిల్ ముక్కలను కొన్ని నిమిషాల పాటు నానబెట్టాలి. తేనెలో ఉండే యాంటి ఆక్సిడెంట్లు ఎంజైమ్ చర్యను అడ్డుకుంటాయి. దీనివల్ల ఆపిల్ ముక్కల రుచి మారకుండా తాజాగా ఉంటాయి.

చల్లని నీటిలో ముంచడం

ఆపిల్ ముక్కలను కోసిన వెంటనే చల్లటి నీటిలో లేదా ఐస్ క్యూబ్స్ వేసిన నీటిలో కొన్ని నిమిషాలు ఉంచాలి. ఇది గాలి తగలకుండా అడ్డుకుని ఆపిల్ ముక్కల రంగు పాడవకుండా తాజాదనాన్ని కాపాడుతుంది.

రబ్బర్ బ్యాండ్ లేదా గాలి చొరబడని డబ్బా

ఆపిల్‌ను ముక్కలుగా కోసిన తర్వాత మళ్లీ దాని ఆకారంలో ఉంచి ఒక రబ్బర్ బ్యాండ్ చుట్టాలి. దీనివల్ల గాలి తగిలే ఉపరితలం తగ్గి త్వరగా నల్లబడవు. అలాగే గాలి చొరబడని బాక్సుల్లో నిల్వ చేయడం వల్ల కూడా ఇవి తాజాగా ఉంటాయి.

బోర్డు వేటు వేస్తే నేను రెడీ

ఎన్విడియా సీఈవోకు ఎలాన్ మస్క్ బంపర్ ఆఫర్

ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ రెండు వివాహేతర సంబంధాల ఆరోపణలతో బోర్డు విచారణ ఎదుర్కొంటున్నారు. ఆలిస్ హువాంగ్ తర్వాత కంపెనీ హెల్త్‌కేర్ వీపీ కింబర్లీ పావెల్ పేరు బయటకు రావడంతో ఆయన పదవిపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఒకవేళ బోర్డు ఆయన్ను తొలగిస్తే, తన కంపెనీల్లో చేర్చుకోవడానికి సిద్ధమని టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సంచలన ప్రకటన చేశారు.

elon musk offers to hire nvidia ceo jensen huang

ఎన్విడియా సీఈవోకు ఎలాన్ మస్క్ బంపర్ ఆఫర్.. బోర్డు వేటు వేస్తే నేను రెడీ అంటూ సంచలన ట్వీట్!

ప్రపంచ టెక్ రంగాన్ని శాసిస్తున్న చిప్ దిగ్గజం ఎన్విడియా ఇప్పుడు అతిపెద్ద నాయకత్వ సంక్షోభంలో చిక్కుకుంది. సంస్థ సహ వ్యవస్థాపకుడు, సీఈవో జెన్సన్ హువాంగ్ వ్యక్తిగత జీవితంలో బయటపడ్డ వివాదాలు ఆయన పదవికే ఎసరు తెచ్చేలా ఉన్నాయి. ఒకవేళ ఎన్విడియా బోర్డు ఆయన్ను తప్పించాలని నిర్ణయిస్తే, తాను సగౌరవంగా ఉద్యోగం ఇచ్చేందుకు సిద్ధమని టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రకటించడం సిలికాన్ వ్యాలీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. కృత్రిమ మేధ (AI) చిప్స్ సరఫరాలో అమెరికాకు వెన్నెముకగా ఉన్న ఎన్విడియా భవిష్యత్తు ఏమవుతుందో అన్న ఆందోళన ఇన్వెస్టర్లలో మొదలైంది.

రెండో వివాదంతో పెరిగిన ఒత్తిడి

ఇప్పటికే చైనా గూఢచారిగా అనుమానిస్తున్న ఆలిస్ హువాంగ్‌తో సంబంధం ఉందన్న ఆరోపణలతో జెన్సన్ హువాంగ్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ వేడి చల్లారకముందే, ఎన్విడియా హెల్త్‌కేర్ విభాగ వైస్ ప్రెసిడెంట్ కింబర్లీ పావెల్‌తో కూడా ఆయనకు వివాహేతర సంబంధం ఉన్నట్లు న్యూయార్క్ టైమ్స్ కథనం బయటపెట్టింది. మార్చిలో జరిగిన సదస్సులో వీరిద్దరూ సన్నిహితంగా కనిపించారని సంస్థ ఉద్యోగులే ధ్రువీకరించారు. తన తప్పును అంగీకరిస్తూ హువాంగ్ ఇటీవలే సిబ్బందికి సందేశం పంపినా, కంపెనీ అంతర్గత నియమాల ఉల్లంఘన, జాతీయ భద్రతా అంశాలు బోర్డును కఠిన నిర్ణయాల వైపు నెడుతున్నాయి.కార్పొరేట్ గవర్నెన్స్ విశ్లేషకులు ఈ పరిణామాలను వివరిస్తూ.. "1993 నుంచి ఎన్విడియాను అంచెలంచెలుగా నిర్మించిన హువాంగ్ ఆ కంపెనీకి ఆత్మ లాంటివారు. కానీ విదేశీ గూఢచర్యం, సంస్థ అంతర్గత ఉన్నతాధికారితో సంబంధాల వంటి అంశాలు అమెరికా నియంత్రణ సంస్థల దృష్టికి వెళ్లినప్పుడు, బోర్డు వ్యక్తిగత ప్రతిష్ట కంటే కంపెనీ భద్రతకే ప్రాధాన్యం ఇస్తుంది" అని స్పష్టం చేశారు.

మస్క్ ఎంట్రీ వెనుక అసలు వ్యూహం

సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ఒక యూజర్ చేసిన అభ్యర్థనకు మస్క్ స్పందిస్తూ, హువాంగ్‌ను నియమించుకోవడం తనకు దక్కే గౌరవమని పేర్కొన్నారు. ఇది కేవలం సానుభూతితో అన్న మాట కాదు, దీని వెనుక బలమైన వ్యాపార లెక్కలు ఉన్నాయి. మస్క్ సొంత ఏఐ సంస్థ 'xAI', టెస్లా సూపర్ కంప్యూటర్ ప్రాజెక్టులకు అత్యాధునిక చిప్ డిజైన్, ఆర్కిటెక్చర్ నైపుణ్యం అత్యవసరం. సెమీకండక్టర్ పరిశ్రమలో హువాంగ్‌కు ఉన్న అనుభవం మస్క్ కంపెనీలకు అద్భుతమైన బలాన్ని ఇస్తుంది.

స్టాక్ మార్కెట్ Stock Market

స్వల్ప లాభాలతో ముగింపు

గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకుల మధ్య సాగి, చివరకు స్వల్ప లాభాలతో (ఫ్లాట్‌గా) ముగిశాయి. ఉదయం బలహీనంగా ప్రారంభమైన సూచీలు, ఆ తర్వాత కోలుకుని గరిష్ఠ స్థాయిలను తాకినప్పటికీ, మధ్యాహ్నం వేళ లాభాల స్వీకరణ ఎదురుకావడంతో స్వల్ప వృద్ధితో సరిపెట్టుకున్నాయి.

బీఎస్ఈ సెన్సెక్స్: ముగింపు: 81,911.01 (కేవలం +31.61 పాయింట్లు, లేదా 0.039శాతం స్వల్ప లాభం). ఉదయం 81,762.27 వద్ద ప్రారంభమైన సెన్సెక్స్, ఇంట్రాడేలో 82,325.61 గరిష్ఠాన్ని, 81,576.15 దగ్గర కనిష్ఠాన్ని తాకింది. (మునుపటి ముగింపు: 81,879.40).

ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 (Nifty 50): 25,299.35 (+44.30 పాయింట్లు లేదా 0.18శాతం లాభం). 25,213.50 వద్ద మొదలైన నిఫ్టీ, సెషన్‌లో 25,384.80 గరిష్ఠాన్ని, 25,142.95 కనిష్ఠాన్ని నమోదు చేసి, కీలకమైన 25,300 మార్కుకు అతి సమీపంలో ముగిసింది. (మునుపటి ముగింపు: 25,255.05).

బ్రాడర్ మార్కెట్లు (Mid & Small Cap): ప్రధాన సూచీలు ఫ్లాట్‌గా ఉన్నప్పటికీ, విస్తృత మార్కెట్లలో కొనుగోళ్లు కొనసాగాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.85శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 1.12శాతం మేర లాభపడ్డాయి.

రంగాల వారీ పనితీరు, ప్రధాన షేర్లు

రియల్ ఎస్టేట్ (Nifty Realty) రంగం ఏకంగా 4శాతం దూసుకెళ్లి మార్కెట్‌కు ప్రధాన అండగా నిలిచింది. ప్రభుత్వ రంగ బ్యాంకులు (PSU Banks), మీడియా, ప్రైవేట్ బ్యాంకింగ్, ఫైనాన్షియల్ షేర్లలో కొనుగోళ్లు కనిపించాయి.

మరోవైపు, ఆటోమొబైల్ (Nifty Auto) రంగం అత్యధికంగా నష్టపోగా, ఐటీ (IT), ఫార్మా షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ (HDFC Life) 4శాతం, శ్రీరామ్ ఫైనాన్స్ (Shriram Fin) 3శాతం మేర లాభపడగా, మహీంద్రా & మహీంద్రా (M&M), నెస్లే ఇండియా (Nestle India), పవర్ గ్రిడ్ (Power Grid) షేర్లు ప్రధానంగా నష్టపోయాయి.

HDFC బ్యాంకు వడ్డీ రేట్లు పెంపు

5 నుంచి 15 పాయింట్లు పెంచిన బ్యాంకు పెరగనున్న లోన్ EMIలు



దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు అయిన HDFC బ్యాంకు, తమ కస్టమర్స్ కి బ్యాడ్ న్యూస్ ప్రకటించింది. అన్నీ కాలపరిమితులపై బెంచ్ మార్క్ లెండింగ్ రేట్లని 5 బేసిస్ పాయింట్ల నుంచి 15 బేసిస్ పాయింట్ల మేర పెంచుతున్నట్లు బ్యాంకు ప్రకటించింది. బ్యాంకు తీసుకున్న ఈ నిర్ణయంతో లోన్స్ తీసుకున్న వారి EMI లు పెరగనున్నాయి. ఇక ఈ కొత్త లెండింగ్ రేట్లు నవంబర్ 07 నుంచి అమలులోకి వచ్చాయని బ్యాంకు తెలిపింది.

MCLR ని 5 నుంచి 15 బేసిస్ పాయింట్ల మేర పెంచిన HDFC బ్యాంకు

దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు అయిన HDFC బ్యాంకు తమ కస్టమర్స్ కి షాక్ ఇచ్చింది. దీనిలో భాగంగా దాదాపు అన్ని కాలపరిమితులపై మార్జినల్ కాస్ట్ అఫ్ లెండింగ్ రేట్స్ (ఎంసీఎల్ఆర్) ని 5 బేసిస్ పాయింట్ల నుంచి 15 బేసిస్ పాయింట్ల మేర పెంచుతున్నట్లు HDFC బ్యాంకు ప్రకటించింది. ఇక ఈ పెంచిన ఎంసీఎల్ఆర్ నవంబర్ 07 నుంచి అనగా శనివారం నుంచి అమలులోకి వచ్చాయని HDFC బ్యాంకు తెలిపింది. ఇక బ్యాంకు తాజా ప్రకటనతో ఎవరైతే HDFC బ్యాంకులో లోన్స్ తీసుకున్నారో వారి EMI లు పెరగనున్నాయి.

గత నెల రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని మోనిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశమై రెపో రేటు ని 25 బేసిస్ పాయింట్లు పెంచినట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో రెపో రేటు 5.25 శాతం నుంచి 5.50 శాతానికి పెరిగింది.ఈ ఏడాదిలో ఆర్బీఐ మోనిటరీ పాలసీ కమిటీ కేవలం ఒక్కసారి మాత్రమే రెపో రేటుని పెంచడం జరిగింది. కస్టమర్స్ కి లోన్స్ ఇవ్వడానికి బ్యాంకులు అనుమతించే కనీస రుణ రేటునే ఎంసీఎల్ఆర్ అని అంటారు. ఇక ఈ రెపో రేటుని రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా నిర్ణయిస్తుంది. కస్టమర్స్ ఎంచుకునే లోన్ కాలవ్యవధి ఆధారంగా ఎంసీఎల్ఆర్ ని బ్యాంకులు నిర్ణయిస్తూ ఉంటాయి.

ప్రస్తుతం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మార్జినల్ కాస్ట్ అఫ్ లెండింగ్ రేట్ (ఎంసీఎల్ఆర్) వడ్డీ రేట్లు 7.85 శాతం నుంచి 8.70 శాతం మధ్య ఉన్నాయి. తాజాగా HDFC బ్యాంకు 6 నెలలు, ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలు, మూడు సంవత్సరాల కాలపరిమితులపై బెంచ్ మార్క్ లెండింగ్ రేట్లని 15 బేసిస్ పాయింట్ల మేర పెంచడం జరిగింది.

బంగారం కొనాలా, ఆగాలా?

డిసెంబర్ నాటికి తులం మళ్లీ రూ. 1.50 లక్షలు దాటుతుందా?

ప్రస్తుతం ఎంసీఎక్స్ మార్కెట్లో 10 గ్రాముల బంగారం ధర రూ. 1,38,500 వద్ద ఒత్తిడి ఎదుర్కొంటోంది. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల పెంపు అంచనాలు, బలపడుతున్న డాలర్ పసిడికి అడ్డుకట్ట వేస్తున్నాయి. అయితే అమెరికా ద్రవ్యోల్బణం తగ్గి మార్కెట్ సానుకూలంగా మారితే, 2026 డిసెంబర్ నాటికి బంగారం మళ్లీ రూ. 1.50 లక్షల మార్కును తాకే అవకాశం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. పసిడి ప్రియులు, ఇన్వెస్టర్ల మదిలో ఇప్పుడు మెదులుతున్న ఒకే ఒక ప్రశ్న.. బంగారం ధర మళ్లీ రూ. 1.50 లక్షల మార్కును తాకుతుందా? ఇటీవలి గరిష్ఠ స్థాయిల నుంచి వెనక్కి తగ్గిన పుత్తడి, ప్రస్తుతం ఎంసీఎక్స్ (MCX) మార్కెట్లో 10 గ్రాములు రూ. 1,38,500 సమీపంలో కదలాడుతోంది. అంతర్జాతీయ స్పాట్ మార్కెట్లో ఔన్స్ 3,955 డాలర్ల వద్ద ఒత్తిడిని ఎదుర్కొంటోంది. పెళ్లిళ్ల సీజన్ నడుస్తున్న వేళ, 2026 డిసెంబర్ నాటికి బంగారం మళ్లీ ఆకాశాన్ని తాకుతుందా లేక మరింత దిగివస్తుందా అన్న దానిపై కమోడిటీ నిపుణులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

ధరల పతనానికి అసలు కారణాలివే

సాధారణంగా ముడి చమురు ధరలు తగ్గితే ద్రవ్యోల్బణ భయాలు వీడి బంగారానికి మద్దతు లభిస్తుంది. అమెరికా-ఇరాన్ దౌత్య చర్చల ఫలితంగా బ్రెంట్ క్రూడ్ 118 డాలర్ల నుంచి 92 డాలర్లకు పడిపోయినా, బంగారం మాత్రం ఆ సానుకూలతను అందిపుచ్చుకోలేకపోయింది. దీనికి ప్రధాన కారణం అమెరికా ఫెడరల్ రిజర్వ్ కఠిన వైఖరి. అక్కడ ద్రవ్యోల్బణం అంచనాలకు మించి నమోదు కావడం, ఫెడ్ మళ్లీ 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లు పెంచవచ్చన్న అంచనాలు బులియన్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. దీనికి తోడు అమెరికా డాలర్ బలపడటం కూడా పసిడి మెరుపును తగ్గించింది. సెబీ రిజిస్టర్డ్ రీసెర్చ్ అనలిస్ట్ అనూజ్ గుప్తా ఈ పరిస్థితిని వివరిస్తూ.. "ప్రస్తుతం ఫెడ్ కఠిన వైఖరి చమురు ధరల తగ్గుదల సానుకూల ప్రభావాన్ని పూర్తిగా కప్పివేస్తోంది, అందుకే బంగారంపై అమ్మకాల ఒత్తిడి కొనసాగుతోంది" అని స్పష్టం చేశారు.

రూ. 1.50 లక్షలకు చేరుతుందా?

ప్రస్తుత స్థాయిల నుంచి బంగారం మళ్లీ రూ. 1.50 లక్షల మైలురాయిని అందుకోవాలంటే దాదాపు 8 శాతం మేర పుంజుకోవాల్సి ఉంటుంది. ఇది అసాధ్యమేమీ కాదని కోటక్ నియో కమోడిటీ రీసెర్చ్ ఏవీపీ కైనాత్ చైన్‌వాలా అభిప్రాయపడుతున్నారు. అయితే అమెరికా ద్రవ్యోల్బణం శాంతించి, డాలర్ బలహీనపడితేనే ఇది సాధ్యమవుతుందని ఆమె విశ్లేషించారు. ఎంసీఎక్స్ మార్కెట్లో రూ.1.46 లక్షల స్థాయిని దాటి నిలకడగా కొనసాగితేనే బంగారంలో మళ్లీ బలమైన ర్యాలీ మొదలవుతుందని, అంతర్జాతీయంగా 4,220 డాలర్ల మార్కును అధిగమిస్తే దేశీయంగా రేటు రూ. 1.49 లక్షల నుంచి రూ. 1.52 లక్షల శ్రేణికి వెళ్లే అవకాశం ఉందని కైనాత్ అంచనా వేశారు.

ఇన్వెస్టర్లు ఏం చేయాలి? నిపుణుల హెచ్చరిక

మరోవైపు, అనూజ్ గుప్తా మాత్రం ఇన్వెస్టర్లను అప్రమత్తం చేస్తున్నారు. ఫెడ్ నిజంగానే 50 బేసిస్ పాయింట్లు వడ్డీ రేట్లు పెంచితే బంగారం, వెండిలో మరింత పతనం తప్పదని, అంతర్జాతీయంగా 3,800 డాలర్ల కీలక మద్దతు స్థాయిని కోల్పోతే 3,400 డాలర్ల వరకు పడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ఛాయిస్ బ్రోకింగ్ కమోడిటీ టెక్నికల్ అనలిస్ట్ కావేరి మోరే ఈ అంశంపై స్పందిస్తూ.. "సాంకేతికంగా రూ. 1,42,800 నుంచి రూ. 1,46,100 బ్రేక్‌అవుట్ స్థాయి పైన నిలదొక్కుకుంటేనే రూ. 1.50 లక్షల వైపు పయనం సులభమవుతుంది. ఒకవేళ కింది స్థాయిలో రూ. 1,37,300 మద్దతును కోల్పోతే బంగారం మరింత దిద్దుబాటుకు లోనవుతుంది. ఏదాది చివరి నాటికి రూ. 1.50 లక్షల లక్ష్యం చేరుకునే అవకాశం ఉన్నప్పటికీ, ఇన్వెస్టర్లు తొందరపడకుండా మార్కెట్ స్థిరత్వాన్ని గమనించాకే భారీ పొజిషన్లు తీసుకోవాలి" అని సూచించారు.



అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలి ఎస్పీ నరసింహ



సూర్యాపేట జిల్లా ప్రతినిధి (సింగిడి):
ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, నిందితులకు శిక్షలు పడేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో సూర్యాపేట డివిజన్ పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, మిస్సింగ్ కేసుల ఛేదన, నాన్‌బెయిలబుల్ వారెంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తీవ్రమైన కేసుల్లో శాస్త్రీయ ఆధారాలు సేకరించి, ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో సూచిక బోర్డులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వాహనదారులు హెల్మెట్, సీటు బెల్టు ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాద బాధితులకు ఉచిత అత్యవసర వైద్య సేవలు అందించే పీఎం రహత్ పథకంపై విస్తృత ప్రచారం చేయాలని, జిల్లాలో గుర్తించిన 38 ఆసుపత్రుల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలు, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలతో పాటు ప్రార్థనా స్థలాలు, పరిశ్రమలు, ధాబాలు, పెట్రోల్ బంకుల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. పోలీసు వాహనాలకు క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేయించి, అత్యవసర సమయాల్లో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, సత్యయ్య ప్రసన్నకుమార్, డీఎస్పీ రవి, పలువురు ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

టీఎన్జీవో సభ్యత్వ నమోదు ప్రారంభం



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 12 (సింగిడి) :
టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్,టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ లో ప్రారంభించారు. నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో గల జిల్లా విద్యాశాఖ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ 2026-27 సంవత్సరానికి టీఎన్జీవో సభ్యత్వాన్ని సదరు శాఖ ఉద్యోగులకు అందజేసి, టీఎన్జీవో సభ్యత్వం ప్రాముఖ్యతను వివరించి, ఇతర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఉద్యోగుల సమస్యలే పరమావధి గా భావిస్తున్న టీఎన్జీవో సంఘం ప్రతి ఉద్యోగికి యెల్లవేళల్లో అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఆయా శాఖల ఉద్యోగులు, మహిళా ఉద్యోగ సోదరీమణులు హాజరై టీఎన్జీవో సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సభ్యత్వ నమోదులో టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి నిరంజన్ గౌడ్, ఉపాధ్యక్షులు శివకుమార్, టీఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, విద్యాశాఖ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు అశ్విన్ కుమార్, శోభన్,టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్, వ్యవసాయ శాఖ ఫోరం జిల్లా కార్యదర్శి గోవర్ధన్ లు పాల్గొన్నారు.

వడ్డేపల్లి సింగిల్ విండో చైర్మన్ గా ఎనుముల నాగరాజు



గద్వాల ప్రతినిధి నవంబర్ 12 (సింగిడి):
జోగులంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సింగిల్ విండో) చైర్మన్‌గా ఎనుముల నాగరాజు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గట్టు మండలానికి చెందిన వాల్మీకి నాయకులు హాజరై నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏనుముల నాగరాజును నాయకులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. సహకార రంగం ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. రైతుల సమస్యల పరిష్కారానికి చైర్మన్ ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. వాల్మీకి సామాజిక వర్గ అభ్యున్నతికి నాయకులు ఐక్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఏనుముల నాగరాజు తన పదవికి న్యాయం చేస్తూ రైతుల సంక్షేమానికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గట్టు మండలానికి చెందిన పలువురు వాల్మీకి నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదాయం స్వాహా

వార్డు అధికారిపై సస్పెన్షన్ వేటు



(వరంగల్ - సింగిడి):
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వసూలు చేసిన ఆస్తి పన్ను మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 43వ డివిజన్, కాశిబుగ్గ సర్కిల్-1 వార్డు అధికారి ఎం.ఏ. గఫార్ ఖాన్‌ను సస్పెండ్ చేస్తూ ప్రత్యేక అధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఉత్తర్వులు జారీ చేశారు.సదరు వార్డ్ ఆఫీసర్ వసూలు చేసిన రూ.1,13,452 ఆస్తి పన్ను మొత్తాన్ని మున్సిపల్ ఖజానాలో జమ చేయకపోవడాన్ని తీవ్ర ఆర్థిక క్రమశిక్షణా ఉల్లంఘనగా పరిగణిస్తూ, సమగ్ర విచారణ నిమిత్తం ఈ చర్యలు తీసుకున్నారు.సస్పెన్షన్ తక్షణమే అమల్లోకి వస్తుందని, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కొనసాగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సస్పెన్షన్ కాలంలో సంబంధిత అధికారి హనుమకొండలోనే ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉండాలని, అనుమతి లేకుండా కేంద్రాన్ని విడిచి వెళ్లరాదని ఆదేశించారు. అలాగే తన వద్ద ఉన్న మున్సిపల్ రికార్డులు, పన్ను వసూలు రిజిస్టర్లు, రశీదు పుస్తకాలు, నగదు తదితరాలను సంబంధిత అధికారులకు అప్పగించాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆదాయం విషయంలో ఎలాంటి అవకతవకలు, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, ప్రజాధనం పరిరక్షణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిందేనని ఈ చర్య ద్వారా ప్రత్యేక అధికారి స్పష్టం చేసారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

బోధన్ ప్రతినిధి, నవంబర్ 12:(సింగిడి)
నిజామాబాద్ డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఆదేశాల మేరకు బోధన్ లయన్స్ క్లబ్ ప్రాంగణంలో రవాణా శాఖ బోధన్ యూనిట్ కార్యాలయం ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఆటో, క్యాబ్, ఇతర వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీ రమేష్ రాథోడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమని, సురక్షితమైన డ్రైవింగ్‌కు మంచి కంటి చూపు అత్యవసరమని తెలిపారు.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి మరియు ప్రయాణికులు, ఇతర రహదారి వినియోగదారుల భద్రతను కాపాడటానికి డ్రైవర్లు ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వాహన డ్రైవర్ల ఆరోగ్య పరిరక్షణ, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం,రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎం వి ఐ జి. అశ్వంత్ కుమార్, ఏఎంవిఐ ఎన్. శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సిజేరియన్ ప్రసవాల వివరాలు నమోదు చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హన్మకొండ, నవంబర్ 12, (సింగిడి):
జిల్లాలోని ఆరోగ్యశ్రీ సేవలందిస్తున్న అన్నీ ప్రైవేట్ ఆసుపత్రులు రోడ్డు ప్రమాద బాధితులకు వైద్య చికిత్సలను పీఎం రాహత్ పథకం ద్వారా సమర్థవంతంగా అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో పీఎం రాహత్ పథకం అమలు, సహజ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. హెచ్ ఎం ఐ ఎస్ పోర్టల్‌లో ఆసుపత్రుల వివరాలు, వైద్య సేవల సమాచారాన్ని నమోదు చేయడంపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని సూచించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించడంలో పీఎం రాహత్ పథకం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని, బాధితులకు ఈ పథకం ద్వారా నగదు రహిత వైద్య చికిత్స అందేలా ప్రైవేట్ ఆసుపత్రులు సహకరించాలని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ సాధారణ ప్రసవాలు జరిగే విధంగా చూడాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులలో సిజేరియన్ ప్రసవాలపై ఆడిట్ ప్రతి నెల నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. వైద్యపరమైన అవసరం ఉన్నప్పుడే సిజేరియన్ ప్రసవాలు చేయాలన్నారు. అనవసరంగా సిజేరియన్ ప్రసవాలు చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ పోర్టల్‌లో ఆసుపత్రుల పూర్తి వివరాలు, ఇన్‌పేషెంట్, బెట్ పేషెంట్ సేవలు, ప్రసవాలు, ఇతర వైద్య సేవలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వానికి అందించే ఆరోగ్య గణాంకాలు కచ్చితంగా ఉండేలా ఆసుపత్రుల యాజమాన్యాలు బాధ్యత వహించాలని తెలిపారు.జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించేందుకు అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు పూర్తి సహకారం అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ. అప్పయ్య రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్య చికిత్స అందించేందుకు పథకం మార్గదర్శకాలు, బాధితులకు గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు, ఏడు రోజుల పాటు నగదు రహిత చికిత్స అందించే విధానంపై అవగాహన కల్పించారు. పథకానికి సంబంధించిన వివరాలను టీ ఎం ఎస్ పోర్టల్‌లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఐడీఎస్పీ మార్గదర్శకాల ప్రకారం నివేదికలు సమర్పించడం, హెచ్ఐవీ , టీబీ , క్యాన్సర్ వంటి నోటిఫై చేయాల్సిన వ్యాధుల వివరాలను సంబంధిత పోర్టళ్లలో నమోదు చేయడం, ప్రసవ సమయంలో నవజాత శిశువులకు అవసరమైన టీకాలు అందించడం వంటి అంశాలపై కూడా సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ రజిత, డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ ప్రదీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

కల్వకుర్తి నవంబర్ 12 (సింగిడి):
ఈ నెల 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నల్లగొండ పట్టణంలో నిర్వహించనున్న అఖిల భారత జాతీయ రైతు సంఘం మహాసభలను విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు చిలుక బాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో జాతీయ మహాసభలకు సంబంధించిన గోడపత్రికను నాయకులతో కలిసి విడుదల చేశారు.అనంతరం చిలుక బాల్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ రసాయన ఎరువులు, పురుగుమందుల ధరలను భారీగా పెంచి రైతులపై ఆర్థిక భారాన్ని మోపుతోందని విమర్శించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించి చేతులు దులుపుకుంటోందని విమర్శించారు. కరువు పరిస్థితుల కారణంగా ఎండిపోయిన వాణిజ్య పంటలకు ఎకరాకు 50 వేల చొప్పున, ఆహార పంటలకు ఎకరాకు 30 వేల చొప్పున నష్టపరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు, వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, రైతాంగ హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న అఖిల భారత జాతీయ రైతు సంఘం మహాసభలకు రైతులు, కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, సీఐటీయూ నాయకులు యాదయ్య, రాజుగౌడ్, మాజీ కౌన్సిలర్ చిన్న, నాయకులు భిక్షమయ్య, చిన్న శ్రీనివాసులు, సాయిబాబు, నాగేష్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయొద్దు

ఖమ్మం, నవంబర్ 12 (సింగిడి):
తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరుతో ప్రభుత్వం తీసుకువస్తున్న పాఠశాలల సమీకరణ విధానం పేద విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళన కలిగిస్తోందని, విద్యా ప్రమాణాలను పెంచాలనే లక్ష్యాన్ని ఎవరూ వ్యతిరేకించకపోయినా, ఆ పేరుతో గ్రామాల్లోని పాఠశాలలను మూసివేసి, చిన్నారులను దూర ప్రాంతాలకు పంపించే విధానాన్ని విరమించుకోవాలని స్వేరోస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోండ్రు రామచంద్రు, సోంపొంగు శ్యాం సుందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో స్వేరోస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోండ్రు రామచంద్రు, సోంపొంగు శ్యాం సుందర్ లు మాట్లాడుతూ... చిన్నచిన్న ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేసి ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే సమీకృత ప్రాంగణంలో విద్యాబోధన అందించాలనే ప్రతిపాదన అమలైతే గ్రామీణ ప్రాంతాల్లోని ఎంపీపీ ఎస్, జడ్పీహెచ్ఎస్, మోడల్ స్కూల్స్, కేజీబీవీ తదితర పాఠశాలల ఉనికికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో గురుకుల విద్యా వ్యవస్థలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వంటి అధికారులు తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ, పర్యవేక్షణ, నాణ్యమైన బోధన కారణంగా వందలాది మంది విద్యార్థులు డాక్టర్లు, ఇంజినీర్లుగా ఎదిగారని గుర్తుచేస్తున్నారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని, విద్యాశాఖలో అధికారుల మధ్య సమన్వయం పెంచి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఈ డిమాండ్లపై సానుకూలంగా స్పందించకపోతే ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి పేద విద్యార్థుల విద్యాహక్కులను కాపాడుకుంటామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో వీరబాబు స్వేరో పాల్గొన్నారు.

మహేష్ కుమార్ గౌడ్‌కు మున్నూరుకాపు సంఘం ప్రతినిధుల కృతజ్ఞతలు



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 12 (సింగిడి) :
మున్నూరు కాపు సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయడంపై సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు సామాజిక వర్గ ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ భవనం సామాజిక వర్గ అభ్యున్నతికి,సంఘటిత శక్తికి కేంద్రంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, రాంభూపాల్,నిజామాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ధర్మపురి సంజయ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, రత్నాకర్, కార్పొరేటర్ ఎర్రం గంగాధర్, గోపికృష్ణ, ప్రీతం తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం జాతీయ అధ్యక్షులు హేమంగ్ జోషిని సన్మానించిన ఆమంద్ విజయ్ కృష్ణ



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 12 (సింగిడి) :
బీజేవైఎం జాతీయ అధ్యక్షులు హేమంగ్ జోషి తెలంగాణ పర్యటనలో భాగంగా బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్ నేతృత్వంలో జాతీయ అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర కో-కోశాధికారి ఆమంద్ విజయ్ కృష్ణ హేమంగ్ జోషిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో యువమోర్చా చేపడుతున్న కార్యక్రమాలు, యువతను సంఘటితం చేయడం, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం,సంస్థాగత బలోపేతం తదితర అంశాలపై చర్చించారు.జాతీయ అధ్యక్షుల మార్గదర్శకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో యువమోర్చాను మరింత బలోపేతం చేస్తూ యువత సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని ఆమంద్ విజయ్ కృష్ణ తెలిపారు.

ఏరియా ఆసుపత్రి పనులను పూర్తిచేయాలి

* పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
* పరకాల ఏరియా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ తో సమీక్ష



(పరకాల -సింగిడి):
పరకాలలోని వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా పరకాల లోని నూతన వంద పడకల ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పాల్గొని ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై వైద్యాధికారులతో సమీక్ష చేశారు. సమీక్ష కు ముందు..ఆసుపత్రిలోని పలు విభాగాలను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ... పాత భవనం నుండి నూతన భవనానికి బ్లడ్ బ్యాంకును తరలించి, అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. సీటీజీ యంత్రం, ఇతర అత్యవసర వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఆసుపత్రి పరిసరాలు, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యుల సేవలు 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గైనకాలజీ వార్డు, లేబర్ రూమ్ లో అవసరమైన సదుపాయాలు కల్పించి, సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ- ఔషధి, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ సేవలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఆసుపత్రిలో ఓపి/ఐపీ సేవల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్వో వాటర్ ప్లాంట్ ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఆసుపత్రిలోని ప్రతి విభాగం అవసరాలను గుర్తించి, పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించే విధంగా చర్యలు చేపట్టాలని వైద్యులు, అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. పీఎం రాహత్ పథకం గురించి వైద్యాధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డీవో డిఎస్ వెంకన్న, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వంశీకృష్ణ, పరకాల మున్సిపల్ కమిషనర్ పవన్, ఆర్ఎంవోలు డాక్టర్ నారాయణ రెడ్డి, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ ప్రవీణ్, ఇతర వైద్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి నిధులు మంజూరు చేయాలి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 12 (సింగిడి):
చందూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు పూర్తి చేయడానికి అవసరమైన రూ.40 లక్షల నిధులు మంజూరు చేయాలని హైదరాబాద్‌లోని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు చందూర్ మండల ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్ కర్లం సాయిరెడ్డి, కారేగాం తాండా సర్పంచ్ దా. లాల్ సింగ్, లక్ష్మాపూర్ సర్పంచ్ ఉమా సంజీవ్, మేడిపల్లి సర్పంచ్ శ్రావణి రవి, ఇతర గ్రామ పెద్దలు మంత్రి వర్యులను కలిసి ఆసుపత్రి పనుల ప్రాధాన్యతను వివరించి నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రత్యేక చొరవ చూపిన ఎం.పి సురేష్ షెట్కార్, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి మండల ప్రజల తరఫున హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నిబంధనలను పట్టని వ్యాపారులు

బియ్యం బస్తాపై 26 కిలోల ముద్ర
తూకంలో 23.8 కిలోలు
కోట్లాది రూపాయల జీఎస్టీ పన్ను ఎగవేత
తూ తూ మంత్రంగా అధికారుల తనిఖీలు



హన్మకొండ, నవంబర్ 12, (సింగిడి):
జిల్లాలో బియ్యం వ్యాపారులు జీఎస్టీ పన్నును ఎగవేత వేయడమే కాకుండా వినియోగదారులను మోసం చేస్తున్నారు. తూకంలో మోసం చేస్తూ అక్ర మాలకు పాల్పడుతున్నారు. 25 కిలోల కంటే తక్కువ బరువున్న ప్యాక్ చేసిన బియ్యం బస్తాలకు జీఎస్టీ వర్తిస్తుండటంతో, వ్యాపారులు బస్తాలపై 26 కిలోలు అని తప్పుడు లేబుల్ ముద్రించి పన్ను తప్పిం చుకుంటూనే, తక్కువ బియ్యాన్ని నింపుతున్నారు.జీ ఎస్టీ నిబంధనల ప్రకారం 25 కిలోలు లేదా అంతకంటే తక్కువ పరిమాణంలో ప్రీ-ప్యాక్ చేసి, లేబుల్ వేసిన బియ్యం బస్తాలపై 5% జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. అయితే 25 కిలోల కంటే ఎక్కువ బరువున్న బస్తాలకు జీఎస్టీ మినహాయింపు ఉండటంతో, వ్యాపారులు బస్తాలపై 26 కిలోల బరువు ఉన్నట్లు ముద్రిస్తున్నారు. కానీ బస్తాల్లో కేవలం 23.8 కిలోల నుండి 24.9 కిలోల బియ్యం మాత్రమే ఉంటున్నట్లు వినియోగదారులు స్పష్టం చేస్తున్నారు. ఈ వ్యాపారుల మోసం వల్ల ఒకవైపు ప్రభుత్వానికి చెల్లించాల్సిన జీఎస్టీని ఎగవేస్తూ, మరోవైపు వినియోగదారుల వద్ద 26 కిలోల డబ్బులు వసూలు చేసి సుమారు 1 నుండి 2 కిలోల బియ్యాన్ని తక్కువగా ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా పౌరసరఫరాల శాఖ, లీగల్ మెట్రాలజీ (తూనికలు కొలతల శాఖ),వాణిజ్య పన్నుల శాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా సుమారు 70 ప్రదేశాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. తూకంలో మోసాలు, సర్టిఫై చేయని తూనిక యంత్రాల వాడకం,అధిక ధరలకు విక్రయించినం దుకు గాను ఇప్పటివరకు కేవలం 2 కేసులు మాత్రమే నమోదు చేశారు.ధరల నియంత్రణ. తెలంగాణ సోనా ఆర్ ఎన్ ఆర్ రకం బియ్యాన్ని కిలోకి రూ. 74, బీబీటీ కే ఎన్ ఎం రకాలు రూ66, జైశ్రీరామ్ హెచ్ఎంటీ రూ 79లకు మించి విక్రయిం చకూడదని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రతీ బస్తాపై ఖచ్చితంగా ఎంఆర్పీ ముద్రించి ఉండాలని స్పష్టం చేశారు. బియ్యం బస్తా కొనుగోలు చేసేటప్పుడు వినియోగదారులు బస్తాపై ముద్రించిన బరువును కాకుండా, దుకాణంలోని డిజిటల్ కాంటాపై పెట్టి అసలు బరువును తనిఖీ చేసుకోవా లని అధికారులు సూచిస్తున్నారు. తూకంలో తేడా ఉన్నా లేదా అధిక ధరలు వసూలు చేసినా తూనికలు కొలతల శాఖ లేదా పౌరసరఫరాల శాఖ టోల్-ఫ్రీ నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చునని అధికారులు పేర్కొంటున్నారు.

మహిళపై దాడి కేసులో మూడేళ్ల జైలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి (సింగిడి):
మహిళపై దాడి చేసి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశిం చిన కేసులో నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ కోదాడ మొదటి అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ మొహమ్మద్ ఉమర్ గురువారం తీర్పు వెలువరించారు. కోదాడ మండలం భీక్యాతం డాకు చెందిన బానోతు వెంకన్నపై 2017లో రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. విచారణలో నేరం రుజువు కావడంతో ఐపీసీ 354 సెక్షన్ కింద మూడేళ్ల జైలు, రూ.2 వేల జరిమానా, 448 సెక్షన్ కింద ఆరు నెలల జైలు, రూ.500 జరిమానా విధించారు. రెండు శిక్షలు ఏకకాలంలో అమలు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ న్యాయవాది కె.కళ్యాణి వాదించగా, ఎస్సై ఎస్.కె.యాకూబ్, కోర్టు కానిస్టేబుల్ పి.నరేష్ సహకరించారు. వీరిని పోలీసు అధికారులు అభినందించారు.



మత్స్యశాఖ బోర్డులు నిరుపయోగం



సూర్యాపేట జిల్లా ప్రతినిధి (సింగిడి):
ప్రభుత్వ పథకాలు, మత్స్యకారుల సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేయాల్సిన మత్స్యశాఖ ప్రచార బోర్డులు నిరుపయోగంగా మారాయి. సూర్యాపేట మండల పరిధిలోని కేసారం గ్రామ రైతు వేదిక వద్ద నెలల తరబడి మూలన పడి ఉండటం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ప్రజలకు ఉపయోగపడాల్సిన ప్రచార సామగ్రి ఇలా నిరుపయోగంగా మారడంపై స్థానికులు, రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిధులతో తయారు చేయించిన ఈ బోర్డులను ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటల వద్ద లేదా ప్రజలకు కనిపించే ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయాల్సి ఉంది. తద్వారా మత్స్యకారులకు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, చేపల పెంపకంపై అవసరమైన సమాచారం అందే అవకాశం ఉంటుంది. అయితే సంబంధిత అధికారులు వాటిని ఏర్పాటు చేయకుండా రైతు వేదిక ఆవరణలో ఒక మూలన పడేయడంతో ఎండకు ఎండి, వానకు తడిసి పాడయ్యే పరిస్థితి నెలకొంది.ప్రజాధనాన్ని వెచ్చించి తయారు చేయించిన సామగ్రిని వినియోగంలోకి తీసుకురాకుండా వదిలే యడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మత్స్యశాఖ ఉన్నతాధికారులు స్పందించి, బోర్డులు ఎప్పటి నుంచి అక్కడ ఉన్నాయో పరిశీలించి, వాటిని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ప్రజాధనం వృథా కాకుండా ప్రచార బోర్డులను సద్వినియోగం చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

దీప్తి జీవంజిని సన్మానించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హన్మకొండ, నవంబర్ 12, (సింగిడి):
జపాన్‌లో ఇటీవల నిర్వహించిన ఆసియా పారా గేమ్స్-2026లో అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం సాధించిన వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన పారా అథ్లెట్ దీప్తి జీవంజిని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు గురువారం ఘనంగా సన్మానించి అభినందించారు. హన్మకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దీప్తి జీవంజిని శాలువాలతో సత్కరించి, ఆమె సాధించిన అద్భుత విజయానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జపాన్‌లో జరిగిన ఆసియా పారా గేమ్స్-2026లో మహిళల 400 మీటర్ల టీ20 విభాగంలో దీప్తి జీవంజి కేవలం 56.36 సెకన్లలోనే లక్ష్యాన్ని చేరుకుని స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకోవడంతో పాటు తన ప్రతిభతో రికార్డు సృష్టించడం ఎంతో గర్వకార ణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతర్జాతీయ క్రీడా వేదికపై తెలంగాణ రాష్ట్రం పేరును మారుమోగించి, భార తదేశానికి గర్వకారణంగా నిలిచిన దీప్తి జీవంజి విజయం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఆయన కొనియా డారు. క్రీడల్లో విజయం సాధించాలంటే పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధన ఎంతో అవసరమని, ఈ లక్ష ణాలకు దీప్తి జీవంజి నిలువెత్తు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ తన అసాధా రణ ప్రతిభతో అంతర్జాతీయ స్థాయికి ఎదిగి స్వర్ణ పతకం సాధించడం అభినందనీయమని తెలిపారు.ఆత్మవి శ్వాసంతో ముందుకు సాగితే అసాధ్యమనుకున్న లక్ష్యాలను సైతం సాధించవచ్చని దీప్తి తన విజయంతో నిరూపించారని పేర్కొన్నారు. దీప్తి సాధించిన ఈ విజయం కేవలం ఒక పతకానికే పరిమితం కాదని, ఎందరో యువతీ యువకులకు, ముఖ్యంగా పారా క్రీడాకారులకు కొత్త ఆశలు, ఆత్మవిశ్వాసాన్ని అందించే గొప్ప విజయమని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారుల్లోనూ అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని, వారికి సరైన ప్రోత్సాహం, శిక్షణ, అవకాశాలు కల్పిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అద్భుత విజయాలు సాధించగలరని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన దీప్తి జీవంజి అంతర్జా తీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించడం నియోజకవర్గ ప్రజలందరికీ గర్వకారణమని, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాం క్షించారు. క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతిభా వంతులైన క్రీడాకారులకు ఎల్లప్పుడూ తన ప్రోత్సాహం, సహకారం ఉంటుందని తెలిపారు. అనంతరం దీప్తి జీవంజిని మరోసారి అభినందిస్తూ, రాబోయే అంతర్జాతీయ పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో రాణించి మరిన్ని పతకాలు సాధించాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి క్రీడా కారిణికి రావాల్సిన బెనిఫిట్స్ అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దీప్తి జీవంజీని తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

అండర్-14 రాష్ట్ర వాలీబాల్ జట్టుకు ఎంపిక

సూర్యాపేట జిల్లా ప్రతినిధి (సింగిడి):
సూర్యాపేట జిల్లా విద్యార్థి వాలీబాల్‌లో సత్తా చాటాడు. నేరేడుచర్ల మండలం చిల్లేపల్లికి చెందిన కొడిద వశీకర్ 70వ ఎస్‌జీఎఫ్ఐ అండర్-14 బాలుర రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక య్యాడు. గురువారం భువనగిరిలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టులో చోటు సంపాదించాడు. ఈ నెల 13, 14, 15 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో నల్గొండ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నాడు. వశీకర్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ భరత్‌రెడ్డి, యాజమాన్యం అభి నందించారు. అతడి తల్లిదండ్రులు మనోజ్‌కుమార్, అపర్ణ చిల్లేపల్లి సర్పంచ్‌గా కొనసాగుతున్నారు.



కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి (సింగిడి):
రాష్ట్ర ప్రభుత్వం దళారులతో కుమ్మక్కై ధాన్యం ధరలను రాత్రికి రాత్రే తగ్గిస్తూ రైతులను దగా చేస్తోందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. గురువారం కోదాడ లోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆరోపిం చారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని విమర్శించారు.ఎల్‌నినో ప్రభావంతో ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు లేక పంటలు నష్టపోయిన మండ లాలను కరువు మండలాలుగా ప్రకటించిన ప్రభుత్వం, బాధిత రైతులకు ఇప్పటివరకు ఎలాంటి పరిహారం అందించలేదన్నారు. నష్టపోయిన రైతులను గుర్తించి ఆర్థిక సాయం అందించడంలో నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఒకవైపు కరువు పరిస్థితులతో పంట దిగుబడులు తగ్గి రైతులు ఇబ్బందులు పడుతుంటే.. మరోవైపు ధాన్యం విక్రయించే సమయంలో దళారులతో కుమ్మక్కై ధరలు తగ్గించడం దారుణమన్నారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు రోజుల తరబడి రోడ్లపై ధాన్యం కుప్పలతో ఎదురుచూస్తున్నా కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చకపోవడం శోచనీయమన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పించడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ధాన్యానికి బోనస్‌ను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను యుద్ధప్రాతిపదికన ప్రారంభించి రైతుల నుంచి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కరువు పరిహారాన్ని వెంటనే విడుదల చేసి నష్టపో యిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యలను పట్టించుకోవాల్సిన జిల్లా మంత్రి హెలికాప్టర్లలో తిరుగుతూ జల్సాలు చేస్తున్నారని విమర్శించారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోళ్లు ప్రారంభించాలని, బోనస్‌తో పాటు కరువు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడకపోతే రైతాంగాన్ని సమీకరించి పెద్దఎత్తున ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని బొల్లం మల్లయ్య యాదవ్ హెచ్చరించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు నర్సిరెడ్డి సురేష్, బట్టు శివాజీ, కందిబండ సత్యనారాయణ, నయీమ్, ఉపేందర్, రమేష్, కిరణ్ కుమార్, వెంకటేశ్వరరావు, ఆంజనే యులు, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారావు, కరీముల్లా, బాబా, ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అక్రమ నిర్మాణాల కూల్చివేత

అమీన్‌పూర్, నవంబర్ 12(సింగిడి) :
అమీన్‌పూర్ మండల పరిధిలోని ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ అధికారులు నడుం బిగించారు. నిబంధనలకు విరుద్ధంగా, ప్రభుత్వ భూములను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణా లను అధికారులు గురువారం నేలమట్టం చేశారు.అమీన్‌పూర్ గ్రామం మరియు మండల పరిధిలోని సర్వే నంబర్లు 991, 630, 1042లలో కొందరు అక్రమంగా కట్టడాలు నిర్మిస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. దీంతో అమీన్‌పూర్ మండల తహశీల్దార్ వెంకటేష్ ఆదేశాల మేరకు రెవెన్యూ యంత్రాంగం రంగంలోకి దిగింది. ఈ కూల్చివేత కార్యక్రమంలో మండల ఆర్ఐ లు మల్లికార్జున్, సంగీతలతో పాటు జీపీఓ మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది ప్రత్యక్షంగా పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వ స్థలాల్లో అను మతులు లేకుండా నిర్మించిన కట్టడాలను గుర్తించి జేసీబీలతో పూర్తిగా కూల్చివేశారు.ఈ సందర్భంగా తహశీ ల్దార్ వెంకటేష్ మాట్లాడుతూ.. "ప్రభుత్వ భూములను కాపాడాల్సిన పూర్తి బాధ్యత రెవెన్యూ శాఖపై ఉంది. గతంలో పలుమార్లు హెచ్చరించినా కొందరు పెడచెవిన పెట్టి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఇకపై ప్రభుత్వ స్థలాల్లో కట్టడాలు నిర్మించే వారిపై కేవలం కూల్చివేతలతోనే ఆగకుండా, కఠినంగా క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తాం" అని స్పష్టం చేశారు.అమీన్‌పూర్ మండల ప్రజలు ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎమ్మార్వో కోరారు. మండల పరిధిలో ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నా, అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నట్లు తెలిసినా వెంటనే అమీన్‌పూర్ మండల కార్యాలయానికి వచ్చి నేరుగా ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతా మని తెలిపారు.



లింగంపల్లి నాలా బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎంపీ

అమీన్‌పూర్, నవంబర్ 12(సింగిడి) :
లింగంపల్లి నాలాపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను ఎంపీ రఘునందన్ రావు పరిశీలించారు. జాతీయ రహదారి నుంచి నాలాపై నిర్మిస్తున్న బ్రిడ్జి మీదుగా అమీన్పూర్‌కు నేరుగా రహదారి సౌకర్యం అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈ మార్గం అందుబాటులోకి వస్తే అమీన్పూర్ ప్రజలకు ప్రయాణ సమయం తగ్గడంతో పాటు, ఈ ప్రాంతంలో నిత్యం ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు.అమీన్పూర్ ప్రాంత ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రహదారి సౌకర్యం సాకారం దిశగా అడుగులు పడుతున్నాయని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అన్నారు.అదేవిధంగా బంధంకొమ్ము వద్ద రహదారి నిర్మాణానికి సంబంధించి ఎదురవుతున్న సమస్యలను కూడా పరిష్కరించామని, అక్కడ సైతం త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, అమీన్పూర్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని ఎంపీ స్పష్టం చేశారు.దశా బ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఈ రహదారి సౌకర్యం అందుబాటులోకి రావడం ద్వారా అమీన్పూర్ పరిసర ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, సంగారెడ్డి జిల్లా బిజెపి నాయకులు రాజశేఖర్ రెడ్డి రామచంద్రపురం డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్ గౌడ్, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



దుకాణ సముదాయాలు ప్రారంభం



హన్మకొండ, నవంబర్ 12, (సింగిడి):
హనుమకొండ అశోక జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నేపాల్, టిబెట్‌కు చెందిన స్వెటర్ విక్రయ కేంద్రాల సము దాయాలను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గురువారం ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవనోపాధి కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన నేపాల్, టిబెట్ ప్రాంతాల వ్యాపారులకు అండగా నిలవాలని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం వారు ఇక్కడికి వచ్చి స్వెటర్ విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు.వారు మన సమాజంలో భాగమై, మనతో కలిసిమెలిసి జీవిస్తున్నారని, వారి జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలనీ స్థానికులుగా వారికి మన వంతుప్రోత్సాహం అందించడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్థానిక డివిజన్ అధ్యక్షులు శ్యామ్ నాయకులు తాడిచెట్టి విద్యాసాగర్ నలుబోల సతీష్, కట్ల శ్రీను, తోట రాజకుమార్, బియబాని, కల్లూరి పవన్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ముంబై చీఫ్ జడ్జి



హనుమకొండ, నవంబర్ 12,(సింగిడి):
ఓరుగల్లులో ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి అమ్మవారిని ముంబై చీఫ్ జస్టిస్ శ్రీకాంత్ ఎల్ అనేకర్, గురువారం కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పూజానంతరం ఆలయ ప్రధాన పూజారులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహుకరించి ప్రసాదములు అందజేశారు.

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి
సూర్యాపేట జిల్లా ప్రతినిధి (సింగిడి):
రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర చడం, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.గురువారం కోదాడ పట్టణంలోని 24వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని సూచించారు. నిరుపేదలకు సొంత ఇల్లు కల్పించా లనే సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇళ్లు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సొంతింటి కల నెరవేరడం పేద కుటుం బాలకు భరోసా కల్పిస్తుందని అన్నారు.అనంతరం కోదాడ మండలం కూచిపూడిలో రూ.2.59 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టే షన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. నూతన సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడంతో పరిసర గ్రామాల ప్రజలకు, రైతులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు వీలవుతుందని తెలిపారు. విద్యుత్ సమస్యలను అధిగమించడంతో పాటు వ్యవసాయ, గృహ అవసరాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఇటువంటి మౌలిక సదు పాయాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని వివరిం చారు.అనంతరం కూచిపూడి తండాలో ఉపాధి హామీ పథకం నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన స్త్రీశక్తి భవనాన్ని ప్రారంభించారు. మహిళా సంఘాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంద న్నారు. మహిళలు సంఘాలుగా ఏర్పడి పొదుపు, స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా ఆర్థిక స్వావ లంబన సాధించాలని సూచించారు. స్త్రీశక్తి భవనాలు మహిళా సంఘాల సమావేశాలకు, శిక్షణా కార్యక మాలకు, ఇతర సామూహిక అవసరాలకు ఉపయో గపడతాయని తెలిపారు. మహిళలు తమ సమస్య లను చర్చించుకోవడంతో పాటు అభివృద్ధి కార్యక మాల్లో చురుకుగా పాల్గొనేందుకు ఈ భవనాలు వేదికగా నిలుస్తాయని అన్నారు.నియోజకవర్గంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



రేషన్ బియ్యం పక్కదారి.. డీలర్‌పై కేసు!

ఉయ్యాలవాడ రేషన్ షాపులో 5.39 క్వింటాళ్ల సన్నబియ్యం గోల్‌మాల్..
బియ్యం, ఈ-పాస్ యంత్రం సీజ్ చేసిన అధికారులు



నాగర్‌కర్నూల్ (సింగిడి): పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టించిన ఘటన నాగర్‌కర్నూల్ మండలం ఉయ్యాలవాడలో వెలుగు చూసింది. గ్రామంలోని చౌకధరల దుకాణం (ఎఫ్‌పీ షాప్ నంబర్ 3410024)లో అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో 5.39 క్వింటాళ్ల సన్నబియ్యం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో సంబంధిత డీలర్‌పై కేసు నమోదు చేసి, దుకాణంలోని బియ్యంతోపాటు ఈ-పాస్ యంత్రాన్ని అధికారులు సీజ్ చేశారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశాల మేరకు ఈ నెల 9న జిల్లా పౌర సరఫరాల అధికారి హైదర్ అలీ ఖాన్ పఠాన్ తన సిబ్బందితో కలిసి ఉయ్యాలవాడ రేషన్ దుకాణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. డీలర్ బాదం వెంకటస్వామి సమక్షంలో ఈ-పాస్ యంత్రంలోని నిల్వ వివరాలను, దుకాణంలో ఉన్న భౌతిక నిల్వలను పరిశీలించి సరిపోల్చారు. ఈ-పాస్ యంత్రం ప్రకారం దుకాణంలో 15.39 క్వింటాళ్ల సన్నబియ్యం నిల్వ ఉండాల్సి ఉండగా, భౌతికంగా కేవలం 10 క్వింటాళ్లు మాత్ర మే ఉన్న ట్లు గుర్తించారు. దీంతో 5.39 క్వింటాళ్ల బియ్యం తక్కువగా ఉన్నట్లు నిర్ధారించారు. ఈవ్యత్యాసానికి సంబంధించి డీలర్ సరైన లెక్కలు, రికార్డులు సమర్పిం చలేకపో యారు. లబ్ధిదారుల కు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టిం చినట్లు అధికా రులు గుర్తించారు. దీంతో తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వు లు-2016లోని క్లాజ్ 17(వ) ఉల్లంఘన కింద, నిత్యావసర సరుకుల చట్టం--1955లోని సెక్షన్ 6-ూ ప్రకారం డీలర్‌పై కేసు నమోదు చేశారు. దుకాణంలో మిగిలి ఉన్న 10 క్వింటాళ్ల పీడీఎస్ సన్నబియ్యంతో పాటు ఈ-పాస్ యంత్రా న్ని స్వాధీనం చేసు కుని సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు భద్రపరిచేందుకు నాగర్‌కర్నూల్ పట్టణం లోని రేషన్ దుకాణం నంబర్ 3410012 డీలర్ ఇంది రమ్మకు అప్పగించారు. అక్రమాలకు పాల్ప డితే కఠిన చర్యలు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించినా, అక్రమంగా నిల్వ చేసినా సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. రేషన్ డీలర్లు నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించిన సరుకులను పారదర్శకంగా పంపిణీ చేయాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

విద్యా రంగ అభివృద్ధి,మైనారిటీల సంక్షేమానికి ఆయన చేసిన కృషి ఆదర్శనీయం
అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు

గద్వాల బ్యూరో, (సింగిడి): మౌలా నా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలు, ఆదర్శాలను భావిత రాలు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అద నపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు అన్నా రు. బుధవారం భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకొని జాతీ య విద్యా దినోత్సవం గా నిర్వహించుకు టున్న నేపథ్యంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గద్వాల ఐడిఓస వద్ద ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. వారు మాట్లాడుతూ భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప విద్యావేత్తగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్య ద్వారానే వ్యక్తి వికాసం, సమాజ పురోగతి, దేశాభివృద్ధి సాధ్యమవుతాయని బలం గా విశ్వసించిన మహనీయుడు ఆజాద్ అని కొని యాడారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయం తి అయిన నవంబర్ 11ను ఆయన విద్యా రంగా నికి అందించిన విశిష్ట సేవలకు



గుర్తింపుగా జాతీ య విద్యా దినోత్సవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్ల పాటు పనిచేసిన మౌలానాకు మం ణాంతరం 1992లో భారతరత్న పురస్కారం లభించిం దన్నా రు. మౌలానా అరబిక్,ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ తదితర అనేక భాషల్లో ప్రావీ ణ్యత పొందారన్నారు. హిందూ,ముస్లిం ఐక్యత ఆధారంగా ఆల్ బలగ్ అనే పత్రికను ప్రారం భించి భారత జాతీయ వాదిగా పేరుగాంచార న్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని, దేశ స్వాతం త్ర్యం కోసం విశేషపోరాటం సాగించారని పేర్కొన్నారు. ఆజాద్ ఆశ యాలను ఆదర్శంగా తీసుకుని విద్యా అభివృద్ధి, ఐక్యత, సమానత్వం, సామాజిక అభ్యు న్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సిం గరావు, మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సయ్యద్ అక్బర్ పాషా,జిల్లా అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, ముస్లిం మైనారిటీ సంఘాల నేతలు,తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఏ సేవలు ఇక ఇంటి వద్దకే..
వాహన్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లోనే పలు సేవలు
ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి..
నాగర్ కర్నూల్ జిల్లా రవాణా శాఖ అధికారి ఇమ్రాన్ అహ్మద్.



నాగర్‌కర్నూల్ (సింగిడి): వాహనదారులు ఆర్టీఏ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఇంటి నుంచే పలు రవాణా శాఖ సేవలను పొందేలా ప్రభుత్వం డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందని నాగర్‌కర్నూల్ జిల్లా రవాణా శాఖ అధికారి (ఇూ) ఇమ్రాన్ అహ్మద్ తెలిపారు. వాహన్ పోర్టల్ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనాలకు సంబంధించిన అనేక సేవలకు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌కు సంబంధిం చిన పలు సేవలను ఇంటి నుంచే పొందవచ్చని, ఈ-కేవైసీ విధానం ద్వారా దరఖాస్తు ప్రక్రియ మరింత సులభతరమైందని వివరించారు. వాహనాల అద్దెకు సంబంధించిన సేవలు, యాజమాన్య బదిలీ, వాహన రిజిస్ట్రేషన్‌లో చిరునామా మార్పు వంటి సేవలను కూడా ఆన్‌లైన్‌లో పొందవచ్చు న్నారు. ఆధార్ ఓటీపీ, ఫేస్ రికగ్నిషన్ సదుపాయాల ద్వారా దరఖాస్తుదారులు తమ వివరాలను ధ్రువీకరించుకుని ఇంటి నుంచే సేవలు పొందవచ్చని తెలిపారు. అయితే కొన్ని ప్రత్యేక సేవలు, భౌతిక ధ్రువీకరణ అవసరమైన సందర్భాల్లో మాత్రమే ఆర్టీఏ కార్యాలయానికి రావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.డిజిటల్ సేవల వినియోగంతో వాహనదారులకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా కావడంతో పాటు కార్యాలయాల వద్ద అనవసర నిరీక్షణ తగ్గుతుందని ఇూ పేర్కొన్నారు. జిల్లాలోని వాహనదారులందరూ వాహన్ పోర్టల్ ద్వారా అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఇూ ఇమ్రాన్ అహ్మద్ సూచించారు.

ఉర్దూ జర్నలిజంలో నాగర్‌కర్నూల్‌కు రాష్ట్రస్థాయి గుర్తింపు!
సీనియర్ జర్నలిస్ట్ షేక్ ఫరీద్ అహ్మద్‌కు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు..
మూడు దశాబ్దాల జర్నలిజం సేవలకు దక్కిన గౌరవం..



నాగర్‌కర్నూల్,(సింగిడి): జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ షేక్ ఫరీద్ అహ్మద్‌కు రాష్ట్రస్థాయిలో ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు లభించింది. మూడు దశాబ్ద లుగా ఉర్దూ పత్రికా రంగంలో విశేష సేవలందిస్తూ, వృత్తిపట్ల నిబద్ధతతో పనిచేస్తున్న ఆయనకు తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఈ అవార్డును ప్రకటించిం ది. బుధవారం హైదరాబాద్‌లోని వేట్స్ గార్డెన్‌లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ చేతుల మీదుగా షేక్ ఫరీద్ అహ్మద్ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, టీఆర్ఎస్ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఉర్దూ పత్రికా రంగాన్ని అభివృద్ధి చేస్తూ, ప్రతిభావంతులైన జర్నలిస్టులను గుర్తించి ప్రోత్సహిస్తున్న తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నిర్వాహకులను వారు అభినందించారు. షేక్ ఫరీద్ అహ్మద్ గత మూడు దశాబ్దాలుగా రాష్ట్రీయ సహారా, అహం ఇతల్లా తదితర ఉర్దూ దినపత్రికల్లో జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో తనదైన పాత్ర పోషిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర కమిటీ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డుకు ఎంపిక చేసింది. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన ఉర్దూ జర్నలిస్టుకు రాష్ట్రస్థాయి పురస్కారం లభించడంతో జిల్లా జర్నలిస్టు వర్గాల్లో హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా అవార్డు అందించిన యూనియన్ రాష్ట్ర కమిటీకి ఫరీద్ అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సాజిద్ మెహరాజ్, డాక్టర్ సుజావుద్దీన్, మున్సిఫ్ ఉర్దూ దినపత్రిక ఎడిటర్ అత్తర్ మొయినుద్దీన్, ఎంఐఎం యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ముకర్రం అలీతో పాటు నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డా విలేకరి
శేఖర్‌నీ పరామర్శించిన
సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి నవంబర్ 12 (నినాదం): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న రిపోర్టర్ ఏదుల శేఖర్‌ను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పరామర్శిం చారు. కల్వకుర్తి పట్టణంలో పర్యటించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, పట్టణంలోని శేఖర్ నివాసానికి వెళ్లి ఆయనను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా శేఖర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి తన విధుల్లో చేరాలని ఆకాం క్షించారు.ప్రమాదం అనంతరం చికిత్స తీసుకుంటూ విశ్రాంతి పొందుతున్న శేఖర్‌కు మనోధై ర్యాన్ని కల్పిస్తూ, ఆయన ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపారు. అనారోగ్యం లేదా ప్రమాదం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి తోటి వారు అండగా నిలవడం ఎంతో ముఖ్యమని ఈ పరా మర్శ ద్వారా చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో, రిపోర్టర్లు రాజు, యూసుఫ్ బాబా, గణేష్‌తో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన సుమన్



గద్వాల ప్రతినిధి (సింగిడి): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి కురువ సుమన్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ విషయాన్ని మండల విద్యాధికారి రాముడు దయాల్ తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత పది రోజులుగా నిర్వహించిన కబడ్డీ శిక్షణ శిబిరంలో సుమన్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ నెల 12, 13, 14 తేదీల్లో వికారాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో సుమన్ పాల్గొననున్నాడు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి సుమన్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు, పీడీ రాఘవేందర్, ఉపాధ్యాయుడు డి. భాస్కర్ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

అలంపూర్ ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించిన ఆశ కార్యకర్తలు

గద్వాల ప్రతినిధి (సింగిడి): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్ చౌరస్తా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు ని ఆశా వర్కర్స్ యూనియన్ (జఒఖ) జిల్లా కమిటీ ప్రతినిధులు కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ మేరకు సమ్మె నోటీసుతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకి అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆశా వర్కర్లకు నెలకు రూ. 18 వేల ఫిక్స్‌డ్ వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, రూ. 50 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, రూ. 5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్, సెలవుల సౌకర్యాలు కల్పించాలని కోరారు. రెండో పీఆర్సీ ప్రకారం రూ. 30 వేల కనీస వేతనం, డీఏలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు.తమ న్యాయమైన డిమాండ్లను డిసెంబర్ 15లోగా పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేపడతామని యూనియన్ నాయకులు హెచ్చరించారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా యూనియన్ బ్యాంక్ వార్షికోత్సవ వేడుకలు

గద్వాల ప్రతినిధి, (సింగిడి): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్యి నియోజక వర్గం అయిజ పట్టణంలో స్థానిక యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో బ్యాంక్ 108వ వార్షికోత్సవ వేడుకలను మేనేజర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బ్యాంకు సిబ్బందితో కలసి కేక్ కట్ చేసి ఒకరికొకరు వార్షి కోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనం తరం మేనేజర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఖాతాదా రులకు మరింత మెరుగైన డిజిటల్ సేవలు, వివిధ రకాల రుణ సౌకర్యాలను వేగవంతంగా అందుబా



టులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు శ్రీనాథ్ రెడ్డి డిప్యూటీ మేనేజర్, సురేందర్ అసిస్టెంట్ మేనేజర్, చంద్ర,



ప్రవీణ్ కుమార్, చందన, రాజశేఖర్, నరసింహా చారి సిబ్బంది మరియు స్థానిక ఖాతాదారులు పాల్గొన్నారు.

ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా సేవలు అందించాలి





జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్

నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి): ప్రజలకు రవాణా శాఖ సేవలను వేగవంతంగా, పారద ర్శకంగా అందించడంతో పాటు పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం,ఆదాయ వసూళ్ల మెరుగు దల, రహదారి భద్రత , సమర్థ వంతమైన ఎన్‌ఫోర్స్ మెంట్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ రెండు జిల్లాల అధికారులకు దిశానిర్దేశం చేశారు. బుధవారం నిజామాబాద్ ఉప రవాణా కమిషనర్ కార్యా లయాన్ని సందర్శించి కార్యాలయంలోని వివిధ విభాగాల పని తీరును తనిఖీ చేశారు. అనంతరం నిజా మాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల రవాణా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆయా కార్యాలయాల పనితీరు,ప్రజలకు అందిస్తు న్న సేవలు, ఆదాయ వసూళ్లు,ఎన్‌ఫోర్స్ మెంట్ కార్యకలా పాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కౌం టర్ వారీగా, క్లర్క్ వారీగా నిర్వ హిస్తున్న లావాదేవీలను పరి శీలించారు. లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల ఫిట్‌నెస్, రిజిస్ట్రేషన్ రెన్యువల్ విభాగాల పనితీరును సమీ క్షించి, ప్రజలకు సేవలం దించడంలో ఎలాం టి జాప్యం జరగకుండా చూడాలని సూచించారు. వాహన్, సారథి, సీఎఫ్ఎస్ టీ పోర్టళ్లలో పెండిం గ్‌లో ఉన్న దరఖాస్తులను సమీక్షించి, వాటిని నిర్దే శిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. స్మార్ట్ కార్డుల ప్రింటింగ్, డిస్పాచ్ ప్రక్రియను పరిశీలించి, ప్రజలకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇన్‌స్పెక్టర్ వారీగా రెవెన్యూ వసూళ్లను సమీక్షించి, ప్రభుత్వ ఆదాయ లక్ష్యాల సాధనకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశిం చారు. పన్నులు చెల్లించని వాహనాలపై ప్రత్యే క ఎన్‌ఫోర్స్ మెంట్ డ్రైవ్‌లు నిర్వహించాలని, అధిక లోడుతో నడిచే వాహనాల పై తనిఖీలు ముమ్మరం చేసి, నిబం ధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచిం చారు. అదేవిధంగా కార్యాలయ ప్రాంగణంలో అనధికార వ్యక్తులు, మధ్యవర్తుల ప్రవే శాన్ని పూర్తిగా నిరోధించాలని, కార్యాలయ కార్యకలాపాల్లో పారదర్శకత, క్రమ శిక్షణ, జవాబుదారీత నాన్ని పాటించాలని స్పష్టం చేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ లో భాగంగా జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్, ఇతర అధికారులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

పచ్చదనం పెంపొందించ డం, పర్యావరణ పరిర క్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సం దర్భంగా సూచించారు. ఈ కార్య క్రమంలో ఉప రవాణా కమిషనర్ దుర్గ ప్రమీల, డీటీవో రమేష్ రాథోడ్, ఆర్టీవో సంతోష్ కుమార్, కామారెడ్డి ఆర్టీవో అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ ప్రహ్లాద్, ఎంవిఐలు అశ్వంత్ కుమార్, రాహుల్, ప్రదీప్, ఏఎంవిఐ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి.... . .
ఎం.పీ.డీ.వో. తిరుమల వెల్లడి...

ఆర్మూర్ , (సింగిడి): బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల అభివృద్ధి కార్యాలయంలో గురువారం రోజున మోర్తాడ్ మండల ఎంపీ డీవో.తిరుమల ఆధ్వర్యంలో మండల కార్యదర్శులతో, మండల ఫీల్డ్ అసిస్టెంట్లతో, మెట్లతో ప్రత్యేక సమీక్ష సమావేశం అభివృద్ధి పనులపై నిర్వహించారు. ఈ సందర్భంగా మోర్తాడ్ మండల అభివృద్ధి అధికారి తిరుమల మాట్లాడుతూ, గ్రామాలలో జరుగుతున్నసిసి డ్రైనేజీ పనులు, గ్రామపంచాయతీ భవన నిర్మాణం పనులు, ఇంకుడు గుంతలు, సోఫిట్స్, పామ పౌండ్స్, పలు గ్రామాలలో జరిగే ఇతర పనులను చిత్తశుద్ధితో సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు. అభివృద్ధి పనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ. శకుంతల, కంప్యూటర్ ఆపరేటర్లు, మండల కార్యదర్శులు, మండల ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు, పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం స్ఫూర్తిదాయకం

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

ఖమ్మం, (సింగిడి): స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం స్ఫూర్తిదా యకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ మాట్లాడూతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరిం చుకుని దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవం గా జరుపుకుంటు న్నామని తెలిపారు. ఆజాద్ విద్యా రంగానికి చేసిన సేవలు, ఆయన ఆలోచనలు, పోరాట పటిమ ప్రతీ ఒక్కరికీ ఆదర్శనీయమని కొనియాడారు.భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆజాద్, స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మం త్రిగా దేశ విద్యా వ్యవస్థకు బలమైన పునాదులు వేశారన్నారు. ఐఐటీ, ఐఐఎస్సీ,



యూజీసీ, సాహి త్య అకాడమీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల ఏర్పా టులో అబుల్ కలాం ఆజాద్ పాత్ర మరవరానిదని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు, సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆజాద్ అన్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. రామ్మూర్తి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. పురందర్, జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని అబుల్ కలాం ఆజాద్‌కి నివాళులర్పించారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్యా నేరం
పిసిపిఎన్‌డిటి చట్ట నిబంధనలు పక్కాగా అమలు చేయాలి: డీఎంహెచ్ఓ డా. రామారావు

ఖమ్మం, (సింగిడి): ఖమ్మం జిల్లాలో భ్రూణ లింగ నిర్ధారణ పరీక్షలను కచ్చితంగా అరికట్టాలని, ఇందుకోసం చట్ట నిబంధనలను జిల్లావ్యా ప్తంగా పకడ్బందీగా అమలు చేయాలని పి సి పి ఎన్ డి టి యాక్ట్ జిల్లా అడ్వైజరీ కమిటీ చైర్మన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. రామారావు ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ ప్రగతి మీటింగ్ హాల్‌లో ఆయన అధ్యక్షతన పి సి పి ఎన్ డి టి యాక్ట్ జిల్లా సలహా కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ డయాగ్నోస్టిక్ సెంటర్లు స్కానింగ్ సెంటర్లు తప్పనిసరిగా పి సి పి ఎన్ డి టి యాక్ట్ , నిబంధనలను పాటించాలని స్పష్టం చేశారు. పకడ్బందీ రికార్డులు: ప్రతీ స్కానింగ్ సెంటర్‌లో రిజిస్ట్రేషన్లతో పాటు గర్భిణుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో ఖచ్చితంగా నమోదు చేయాలని, ఈ సమావేశ శీలో కొత్త అప్లికేషన్లు ఆరు రాగా వాటిలో రెండు ఇన్స్పెక్షన్ పూర్తి చేయడం జరిగిందని మిగతా నాలుగు రెండు నోటీసులు ఇచ్చిన వాళ్ళు రెస్పాండ్ కాలేదని ఒక సెంటర్ కి పెనాల్టీ వేయడం జరిగిందని ఒకటి ఆన్లైన్ అప్లికేషన్ సబ్మిట్



చేయటం జరగలే దని ఇంకా రెన్యు వల్స్ కి ఆరు దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా రిజిస్టర్ అయిన స్కానింగ్ కేంద్రాలను కమిటీ సభ్యులు, వైద్యాధికారులు నిరంతరం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించాలని, – కఠిన చర్యలు: లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడే కేంద్రాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, వాటి రిజిస్ట్రేషన్లను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. "బేటీ బచావో – బేటీ పడావో" స్ఫూర్తితో ఆడపిల్లల పరిరక్షణ మరియు బాలికా లింగ నిష్పత్తి మెరుగుపరిచేందుకు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని,ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వేణు మాధవరావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణాదేవి , అసోసియేట్ ప్రొఫెసర్ జిజి హెచ్ డాక్టర్ రాధిక ,ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ హరిప్రసాద్, జాగృతి ఎన్జీవో ప్రెసిడెంట్ కుము దిని ,జిల్లా సలహా కమిటీ సభ్యులు, ప్రోగ్రామ్ అధికారులు, సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కరీంనగర్ మహా పాదయాత్రను

విజయవంతం చేయాలి

బీజేపీ శ్రేణులకు మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి పిలుపు



జమ్మికుంట, (సింగిడి): కరీంనగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిం చనున్న మహా పాదయాత్రను పార్టీ శ్రేణులు సమష్టి కృషితో విజయవంతం చేయాలని ఇల్లందకుంట మండల బీజేపీ అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో బైరెడ్డి రమణారెడ్డి అధ్యక్షతన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా కార్యదర్శి సంపెల్లి సంపత్‌రావు మాట్లాడుతూ.. ఓటరు సమగ్ర సవరణ జాబితా (ఎస్ఐఆర్) విషయంలో కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారాన్ని బీజేపీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి తిప్పికొట్టాలని అన్నారు. బీజేపీని రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. ప్రజల్లో కాంగ్రెస్ విశ్వాసం కోల్పోయిందని, రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు బీజేపీపై ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రజలు, యువత భాగస్వామ్యంతో కరీంనగర్‌లో మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ముఖ్య అతిథిగా హాజరవుతారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజల దృష్టిని మరల్చేందుకు రాజకీయ డ్రామాలకు పాల్పడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శులు గుత్తికొండ రాంబాబు, ఉప్పుల రమేష్‌తో పాటు కంకణాల రవీందర్‌రెడ్డి, ఇంగ్లే ప్రభాకర్, నల్ల లింగారెడ్డి, తాళ్ల లావణ్య, చింతల ఐలయ్య, మడ్డి శ్రీనివాస్, కొక్కుల దేవేందర్, ఆసల సుధాకర్, ఉప్పు దుర్గయ్య, తుపాకుల సతీష్, జిల్లెల్ల శ్రీపాల్‌రెడ్డి, మట్ట పవన్‌రెడ్డి, దేవునూరి లచ్చన్న, పలకల కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల హాజరుపై అనుమానాలు.. ఆహార పంపిణీపై ఆరోపణలు!

కేంద్రంలో ముగ్గురు చిన్నారులు.. రికార్డుల్లో పది మంది!
పౌష్టికాహారం పంపిణీపై అనుమానాలు
పర్యవేక్షణలో అధికారుల వైఫల్యంపై విమర్శలు
కనీస వసతులు లేని వేంపల్లి రెండో కేంద్రం





మల్లాపూర్, (సింగిడి): చిన్నారులకు పౌష్టికాహారం అందించి, వారి ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అంగన్‌వాడీ కేంద్రం నిర్లక్ష్యానికి నిలయంగా మారిందన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మల్లాపూర్ మండలం వేంపల్లిలోని రెండో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణపై గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కేంద్రానికి ముగ్గురు చిన్నారులు మాత్రమే హాజరవుతు న్నట్లు కనిపిస్తుండగా, హాజరు రికార్డుల్లో మాత్రం పది మంది పేర్లు నమోదైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్నారులకు పంపిణీ చేయాల్సిన పౌష్టికాహారం సక్ర మంగా అందడం లేదని, టీచర్ ఇంటికి తరలిస్తున్నా రన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అంగన్‌వాడీ కేంద్రం లోనే వంట చేయాల్సి ఉండగా, పాఠశాల టీచర్ ఇంటి వద్ద భోజనం వండి అక్కడి నుంచి అంగన్‌వాడీ కేంద్రా నికి తీసుకొస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నా యి. మరోవైపు కేంద్రం పరిసరాల్లో అపరిశుభ్రత నెలకొన డంతో పాటు భవనానికి కిటికీలు సైతం లేకపోవడం కనీస వసతుల లేమిని తెలియజేస్తోంది.

ఇటీవల జిల్లా ఉన్నతాధికారులు మండలంలో పర్యటించి పర్యవేక్షణ చేపట్టినప్పటికీ, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో ఆశించిన మార్పు కనిపించడం లేదన్న విమర్శలు విని పిస్తున్నాయి. దీంతో సూపర్‌వైజర్ల క్షేత్రస్థాయి పర్యవేక్షణపై పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. కేంద్రాల పనితీరును నిరంతరం పరిశీలించాల్సిన అధికారులు తనిఖీలను ఫొటోలకే పరిమితం చేస్తున్నారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఐసీడీఎస్ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రూపు నారాయణపేట హై లెవల్ బ్రిడ్జి పనులు పునఃప్రారంభం

రూ.80 కోట్లతో నిర్మాణం.. ఓదెల-జమ్మికుంట మధ్య తగ్గనున్న ప్రయాణ దూరం



జమ్మికుంట, (సింగిడి): ఓదెల మండలం రూపునారాయణ పేట వద్ద మానేరు వాగుపై జమ్మికుంట మం డలం విలాసాగర్ గ్రామం వరకు నిర్మిం చనున్న హై లెవల్ బ్రిడ్జి పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. రూ. 80 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు బుధవా రం పునఃప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ వంతెన నిర్మా ణానికి రూ. 80 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. గతంలో పనులు ప్రారంభమైన ప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయా యని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మరో కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించి తిరిగి



ప్రారంభించినట్లు వివరించారు. ఈ వం తెన నిర్మాణం పూర్తయితే ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలాల ప్రజలకు జమ్మికుంట, హుజు రాబాద్, వరంగల్ ప్రాంతాలకు రాకపోకలు సుల భతరం కానున్నాయని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గం నుంచి జమ్మికుంటకు, జమ్మికుంట--హుజురాబాద్ ప్రాంతాల నుంచి పెద్దపల్లికి వెళ్లే ప్రజలకు ప్రయాణ దూరంతో పాటు సమయం కూడా తగ్గు తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గ సహకారంతో పెద్ద పల్లి నియోజకవర్గ అభివృద్ధికి పలు నిధులు మంజూరయ్యాయని గుర్తుచేశారు. వంతెన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురా వాలని సంబం ధిత అధికారులను ఆదేశిం చారు. కార్యక్ర మంలో యూత్ కాంగ్రెస్ జమ్మి కుంట మండల ఉపాధ్యక్షుడు రాచపల్లి సాగర్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాసపల్లి శ్రీనివాస్, విలాసాగర్ సర్పంచ్ గరిగంటి శ్రీకాంత్, ఉపసర్పంచ్ ఆరెల్లి దివ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఉండాడి కుమార్, వెల్పుల ఓదెలు, కాంగ్రెస్ నాయకులు నాకతి రాజు, ముంజాల తిరుపతి, ముంజాల రాజేష్, బిట్ల అశోక్, రాచపల్లి రాజశేఖర్, గరిగంటి నరేష్, మండల ప్రశాంత్, సిరిసేటి కుమార్, సిరిసేటి సాగర్, చిలుక శివ, ఎండీ ఇమ్రాన్, ఎండీ రఫీ, కుడుతల నరేందర్, కొదారి గణేష్, రాసపల్లి వంశీ, రాచపల్లి అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

ఆజాద్ ఆశయాలు యువతకు ఆదర్శం

ఆల్ఫోర్స్ పాఠశాల, ప్రభుత్వ బాలికల పాఠశాలలో జయంతి వేడుకలు
ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి



కరీంనగర్ ప్రతినిధి, (సింగిడి): భారత ప్రథమ విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను నగరంలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలతో పాటు షేసాహెబ్ కాలనీలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ బాలికల పాఠశాల వేడుకల్లో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ విద్యారంగానికి పటిష్టమైన పునాదులు వేసిన ఆజాద్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఉన్నత, సాంకేతిక విద్య అభివృద్ధికి, ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల ఏర్పాటుకు ఆయన చేసిన కృషి దేశానికి ఎంతో మేలు చేసిందన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచిం చారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహించిన ప్రతిభా పోటీల విజేతలకు రాతపుస్తకాలు, కలాలు బహూకరించారు. కార్యక్రమాల్లో పాఠశాలల ఉపాధ్యా యులు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆజాద్ కృషి చిరస్మరణీయం

కలెక్టరేట్‌లో ఘనంగా జయంతి వేడుకలు
కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిరాజ్ హుస్సేన్



కరీంనగర్ ప్రతినిధి, (సింగిడి): భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను బుధవారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆధ్వర్యంలో, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎండీ జలాలుద్దీన్ అక్బర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిరాజ్ హుస్సేన్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆజాద్, విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యారంగ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని కొనియాడారు. ఉన్నత విద్యాసంస్థల స్థాపనకు, హిందూ, ముస్లిం ఐక్యతకు, జాతీయ సమైక్యతకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్య, సామాజిక సేవ, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, మత పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మైనారిటీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

దేశ విద్యాభివృద్ధికి ఆజాద్ కృషి చిరస్మరణీయం

నగరపాలక సంస్థలో ఘనంగా జయంతి వేడుకలు
నివాళులర్పించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్ ప్రతినిధి, (సింగిడి): భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కార్పొరేటర్లు ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ, స్వతంత్ర భారత విద్యావ్యవస్థ అభివృద్ధికి, దేశ సమైక్యత, లౌకిక విలువల పరిరక్షణకు ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశ విభజనను వ్యతిరేకించి జాతీయ సమైక్యత కోసం కృషి చేసిన ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, భావితరాలకు ఆయన సేవలను తెలియజేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

15న ఉచిత మెగా వైద్య శిబిరం

పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్



జమ్మికుంట, (సింగిడి): మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహణజమ్మికుంట: పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఈ నెల 15న జమ్మికుంటలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ తెలిపారు. పట్టణ పరిధిలోని బాలికల పాఠశాలలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు హనుమకొండ బాలసముద్రంలోని అంజలి కిడ్నీ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో డాక్టర్ గీతాంజలి నరేష్ (యూరాలజిస్ట్, యూరో గైనకాలజిస్ట్, కిడ్నీ సర్జన్), డాక్టర్ నరేష్ సముద్రాల (ఫ్యామిలీ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్) ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించనున్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య శిబిరానికి హాజరై ఉచిత వైద్య సేవలు పొందాలని చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ కోరారు.

చర్లపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

చల్గల్ మార్కెట్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల ప్రతినిధి, (సింగిడి): జగిత్యాల రూరల్ మండలం చర్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పలు అభివృద్ధి కార్యక్ర మాలను ప్రారంభించారు. గ్రామంలో రూ. 25 లక్షలతో నిర్మించిన నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభించి ఆవరణలో మొక్క నాటారు. అనం తరం జిల్లాలోనే మొట్టమొదటి సారిగా రూ. 3.50 లక్షలతో చేపట్టిన మ్యూజిక్ డ్రెయిన్ పనులతో పాటు రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు, రూ. 5 లక్షల చొప్పున నిర్మించనున్న మున్నూరుకాపు, రెడ్డి కుల సంఘ భవనాలకు భూమిపూజ చేశారు. అలాగే గ్రామానికి చెందిన దీటి లావణ్య--రాజయ్య, గడ్డం అంజయ్య--ఈశ్వరి దంపతుల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలలో పాల్గొని నూతన వస్త్రాలు అంద జేశారు. అనంతరం చల్గల్ వ్యవసాయ మార్కెట్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగో లు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక్క గుంట కూడా ఎండిపోకుండా రైతులకు నిరంతర కరెంట్, సాగునీరు అందించామని తెలిపారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిం చి మద్దతు ధర పొందాలని, ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించా లని సూచించారు. బియ్యం బ్లాక్ మార్కె ట్‌ను అధికారులు కఠినంగా అరికట్టాలని, కృత్రిమ ధరల పెంపుపై ప్రభుత్వం ఆంక్షలు విధించిందని పేర్కొన్నారు. మార్కెట్‌లో రూ. 8 కోట్లతో షెడ్ల నిర్మాణం, రూ. 1.80 కోట్లతో సీసీ రోడ్డు పనులు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాలలో అడిషనల్ కలెక్టర్ ప్రసూనాంబ, పీఏసీఎస్ చైర్మన్ కొలుగూరి దామోదర్ రావు, డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, సర్పంచ్ మేడిపల్లి వనిత ఆనందరెడ్డి, అధికారులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భారత విద్యా ప్రగతికి పునాదులు వేసిన విద్యా దార్శనికుడు ఆజాద్

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



కరీంనగర్ ప్రతినిధి, (సింగిడి): ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతి పత్తి)లో సాంఘిక శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరిం చుకుని ఆయన చిత్రపటానికి నివాళులర్పించా రు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ, ఆధునిక భారత విద్యావ్యవస్థ రూపకల్పనలో ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియా డారు. ఉన్నత విద్యాసంస్థల స్థాపనకు, దేశ విద్యా భివృద్ధికి ఆయన అందించిన కృషిని స్మరించుకు న్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పి. స్వరూప, డాక్టర్ నాజియా రెహమాన్, డాక్టర్ జి. రాధ, జబీన్ సుల్తానా, అర్షియా సుల్తానా, జె. పరమేశ్వర్‌తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

విద్యారంగానికి పునాదులు వేసిన మహనీయుడు ఆజాద్

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు
నివాళులర్పించిన నాయకులు
జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు మహమ్మద్ తాజుద్దీన్



కరీంనగర్ ప్రతినిధి, (సింగిడి): భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు మహమ్మద్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాల యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అర్బన్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ విద్య అందించాలనే లక్ష్యంతో ఆజాద్ దేశ విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన గొప్ప మేధావి, సంఘ సంస్కర్త అని కొనియాడారు. తాజుద్దీన్ మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల అభివృద్ధికి పునాదులు వేసిన ఆజాద్, మతసామరస్యం, జాతీయ సమైక్యత కోసం జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

కె.వి. నారాయణరెడ్డి సేవలు చిరస్మరణీయం

ప్రొఫెసర్ నన్న రామస్వామి



జమ్మికుంట, (సింగిడి): గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందిం చాలనే సంకల్పంతో కళాశాలను స్థాపించిన కీ.శే. కె.వి. నారాయణరెడ్డి సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ నన్న రామస్వామి అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యవస్థాపకులు కె.వి. నారాయణరెడ్డి విగ్రహాన్ని బుధవారం కళాశాల ప్రాంగణంలో ప్రొఫెసర్ నన్న రామస్వామి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 1965లో ఆదర్శ కళాశాల పేరుతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేసిందన్నారు. నాటి నుంచి నేటి వరకు వేలాది మంది విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసించి వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. ఈ ప్రాంత విద్యాభివృద్ధికి నారాయణరెడ్డి చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుంద న్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. రమేష్, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు మీర్ అహ్మద్ హుస్సేన్, మొలుగూరి సదయ్య, మైస మహేందర్, అన్వర్ బాబు, డాక్టర్ కె. రాజేంద్రం, బచ్చు భాస్కర్, శివకుమార్, ఆకుల రాజేందర్, టి. రాజ్‌కుమార్, జగదీశ్వర్, సయ్యద్ సజ్జు, ప్రసాద్, సుధాకర్, సాయికుమార్, అరుణ్ రాజ్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అరేబియన్ మండి రెస్టారెంట్‌లో

రుచుల మాటున విషం?

కలుషిత ఆహార కలకలం మండి తిని 20 మందికి అస్వస్థత
చోద్యం చూస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు
కరీంనగర్‌లో కలకలం రెస్టారెంట్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్



కరీంనగర్ ప్రతినిధి, (సింగిడి): నగరంలోని కోర్టు చౌరస్తా సమీపంలోని అరేబియన్ మండి రెస్టారెంట్‌లో ఆహారం తీసుకున్న సుమారు 20 మంది వాం తులు, విరేచనాలతో అస్వస్థతకు గురైనట్లు సమాచారం. బాధితులు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొం దుతున్నారు. వంశీ అనే యువకుడు కోలు కుంటున్నట్లు తెలిసింది. ఇటీవల కేఎఫ్‌సీ ఘటన మరువకముందే మరో రెస్టారెంట్‌పై ఇలాంటి ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోంది. ఆహార భద్రత అధికా రులు వెంటనే విచారణ చేపట్టి, ఆహార నమూనాలను పరీక్షించి, తప్పిదాలు నిర్ధారణైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నాణ్యతతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలి

పనులను పరిశీలించి అధికారులకు సూచించిన డిప్యూటీ మేయర్



కరీంనగర్ ప్రతినిధి, (సింగిడి): నగర అభివృద్ధి పనుల్లో భాగంగా బుధవారం డివిజన్‌లో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు పరిశీలించారు. రోడ్ల నాణ్యతతో, దీర్ఘకాలం మన్నేలా నిర్మించాలని కాంట్రాక్టర్లు, అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

అందరికీ విద్య అందించడమే

ఆజాద్‌కు నిజమైన నివాళి

జయంతి వేడుకల్లో కాంగ్రెస్ నేతల నివాళులు
విద్యార్థులకు పుస్తకాలు, కలాల పంపిణీ



కరీంనగర్ ప్రతినిధి,(సింగిడి): భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని కాంగ్రెస్ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో నగరంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. డీసీసీ కార్యాలయం లో, పెద్దపల్లి రోడ్డు సమీపంలోని ఆజాద్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు వైద్యుల అంజన్ కుమార్, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ఎండీ తాజుద్దీన్, సిరాజ్ హుస్సేన్ తదితరు లు నివాళు లర్పించారు. అహ్మద్‌పురాలోని షాషాబ్ ఉర్దూ పాఠశాల, ఖాన్‌పూర్‌లోని గల్ఫ్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కలాలు, రాతపుస్తకాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ విద్యాభివృద్ధికి ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని, అందరికీ విద్య అందించాలనే ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయని ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

మరింత కష్టపడి పని చేస్తా...

యంగ్ బ్యూటీ నివేదా పేతురాజ్ సెకండ్ ఇన్నింగ్స్‌ను ఎంతో జోరుగా సాగిస్తూ వరుస ఆఫర్లతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చేశారు. పర్సనల్ లీజన్స్ వల్ల కొద్దిరోజులు సినిమాలకు దూరంగా ఉన్న ఈ అమ్మడు.. 'సింగ్ గీతం'తో అదిరిపోయే ఓపెనింగ్ ఇచ్చి హిట్ దక్కించుకుంది. ఇటీవల 'ఆదర్శ కుటుంబం' చిత్రంలోనూ స్పెషల్ రోల్‌లో మెరిచి అలరించిన నివేదా.. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి, డైరెక్టర్ బాబీ కొల్లి కాంబోలో తెరకెక్కుతున్న క్రేజీ మూవీ 'కాకా'లో కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా, ఒక ఇంటర్వ్యూలో భాగంగా మెగాస్టార్‌తో పనిచేసిన అనుభవాలను పంచుకుంటూ ఆయన గొప్పతనంపై ప్రశంసలు కురిపించారు. షూటింగ్ సమయంలో 'కాకా' సెట్‌కి వెళ్లగానే తాను ముందుగా చిరంజీవి గారి ఆశీర్వాదం తీసుకుంటానని నివేదా తెలిపారు. తాను ఇండస్ట్రీకి వచ్చి పదేళ్లు పూర్తయిందని ఒకరోజు ఆయనతో క్యాజువల్‌గా చెప్పానని, ఆ మాట విన్న చిరంజీవి గారే స్వయంగా ఆ వేడుకకు అన్ని ఏర్పాట్లు చేయించి తనను ఆశ్చర్యపరిచారని ఆనందంగా చెప్పారు. అంతేకాకుండా తనను ఎంతగానో అప్రిషియేట్ చేశారని గుర్తుచేసుకున్నారు. అంత పెద్ద స్టార్, లెజెండ్రీ హీరో తనకోసం స్వయంగా అదంతా చేయడం చూసి తాను నమ్మలేకపోయానని పేర్కొన్నారు. తన కోసం ఆ సెలబ్రేషన్స్ చేశాక ఆయనపై తనకు ఉన్న గౌరవం మరింత పెరిగిపోయిందని నివేదా చెప్పారు. తానేమీ స్టార్ హీరోయిన్ స్థాయిలో లేనని, అలాంటప్పుడు ఒక సాధారణ నటి కోసం ఆయన అంతగా చేయాల్సిన అవసరం లేకపోయినా ఆప్యాయత చూపడం నిజంగా గొప్ప విషయమని అన్నారు. అప్పుడే ఆయన ఉదారత ఏమిటో తనకు అర్థమైందని, ఆ సంఘటనే తనను ఆయనకు వీరాభిమానిని చేసిందని వివరించారు. భవిష్యత్తులో సరైన మార్గంలో మరింత కష్టపడి పనిచేసేందుకు మెగాస్టారే తనకు అసలైన స్ఫూర్తి అని ఆమె చెప్పుకొచ్చారు.



'ఇడుపు కాయితం'
టీజర్ వచ్చేసింది..
డిసెంబర్ 11న గ్రాండ్‌గా రిలీజ్!

టాలీవుడ్ వర్గాల్లో ప్రస్తుతం ఆసక్తికరంగా చర్చనీయాంశంగా మారిన చిత్రం 'ఇడుపు కాయితం'. వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించే టాలెంటెడ్ హీరో ప్రియదర్శి పులికొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమా నుంచి తాజాగా విడుదలైన టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది. తెలంగాణ మట్టి వాసన ఉట్టిపడేలా, పల్లెటూరి సంప్రదాయాలు మరియు కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో ప్రియదర్శి సరసన నాగదుర్గ కథానాయికగా నటిస్తూ ఈ చిత్రంతో వెండితెరకు పరిచయమవుతున్నారు. వంశీరెడ్డి దొండపాటి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు



సుకుమార్ రైటింగ్స్ మరియు బన్నీ వాస్ వర్క్స్

సంయుక్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సుకుమార్, బన్నీ వాస్, తబితా సుకుమార్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.
ఇక ఈ చిత్రానికి సురేష్ బొబ్బిలి అందిస్తున్న సంగీతం అదనపు ఆకర్షణగా నిలుస్తోంది. ఇప్పటికే విడుదలైన 'శ్రీలత', 'గడప', 'బరాత్ బీట్' పాటలు శ్రోతలను విపరీతంగా అలరించగా, తాజాగా విడుదలైన టీజర్ సినిమాపై మరింత హైప్‌ను క్రియేట్ చేసింది. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబరు 11న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రస్తుతం యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతున్న ఈ చిత్ర టీజర్ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది.

వారం రోజుల్లోనే రూ.934 కోట్ల వసూళ్లు!

భారతీయ చలనచిత్ర చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన పౌరాణిక చిత్రం 'రామాయణం' బాక్సాఫీస్ వద్ద సరికొత్త సంచలనాలు సృష్టిస్తోంది. నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతాదేవిగా, యశ్ రావణాసురుడిగా నటిస్తూ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నారు. భారీ అంచనాల నడుమ దీపావళి కానుకగా విడుదలైన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద ఏమాత్రం జోరు తగ్గించకుండా కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. ట్రేడ్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం, ఈ సినిమా విడుదలైన కేవలం 7 రోజుల్లోనే (వారం రోజుల్లో) ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ. 934.55 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టి అరుదైన మైలురా యిని చేరుకుంది. ఇందులో ఇండియా గ్రాస్ రూ. 611.05 కోట్లు (నెట్ రూ. 511.10 కోట్లు) ఉండగా, ఓవర్సీస్ మార్కెట్‌లో రూ. 323.50 కోట్లకు పైగా వసూలు చేయడం విశేషం. వర్కింగ్ డేస్‌లోనూ థియేటర్ల వద్ద ప్రేక్షకుల తాకిడి తగ్గకపోవడంతో, ఈ చిత్రం అతి త్వరలోనే ప్రతిష్టాత్మకమైన రూ. 1000 కోట్ల క్లబ్లోకి అడుగు పెట్టడానికి సిద్ధమవుతోంది.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737